తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-8-2017 సోమవారం సంపుటి :23 సంచిక : 201 పేజీలు :12 వెల : 5.00





శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

భారత ఉపరాష్ట్రపతి

శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు

తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు
నేడు విచ్చేస్తున్న సందర్భంగా

హార్దిక స్వాగతం

తేది. 21 ఆగస్టు, ఉదయం గం॥ 11.30 ని॥ లకు రాజ్‌భవన్‌లో

పౌర సన్మానం

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

ఆర్యవైశ్య కార్పొరేషన్

ఏర్పాటు చేస్తాం

- ఏపి సీఎం చంద్రబాబు

కర్నూలు, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. రెండురోజుల పాటు కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో ఉప ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన ముఖ్యమంత్రి ఆదివారం మంత్రి సిద్ద రాఘవరావు, ఎంపి టిజి వెంకటేష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టిజి భరత్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎప్పటి నుంచో మీరు కార్పోరేషన్ అడుగుతున్నారు, ఇందుకు సుముఖతను సంవత్సరం క్రితమే వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కార్పోరేషన్ ఆవశ్యకత అవసరం గురించి టిజి వెంకటేష్, సిద్ధరాఘవ రావులు తనతో చెప్పారని, నంద్యాల ఉప ఎన్నిక కాగానే అందరిని కూర్చోబెట్టి విధివిధానాలను రూపకల్పన చేసి కార్పోరేషన్ ప్రకటిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఎక్కువగా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తారని, నంద్యాల అభివృద్ధి చెందితే వారి వ్యాపారాలు కూడ వృద్ధి చెందుతాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ పార్టీ ఇవ్వని ప్రాధాన్యత ఆర్యవైశ్యులకు టిడిపి ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాజ్యసభ, శాసనమండలి సభ్యులతో పాటు పలు కార్పోరేషన్, మున్సిపల్ చైర్మన్ పదవులు వైశ్యులకు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. ఆర్యవైశ్యులలోని పేదలను ఆదుకునేందుకు, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఉప ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ టిడిపి అండగా ఉండి, పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.



యుపిలో ఉత్కళ్ రైలు ప్రమాద ఘటన ప్రాంతంలో రైల్వే ట్రాక్‌ను సరిచేస్తున్న సిబ్బంది

ఉత్కళ్ రైలు ప్రమాదఘటనలో ముగ్గురు

అధికారుల సస్పెన్షన్

చీఫ్ ట్రాఫిక్ ఇంజనీర్‌పై బదిలీ వేటు

ప్రాథమిక విచారణలో బాధ్యుల్ని గుర్తించిన రైల్వే బోర్డు

ఉగ్ర కోణంలోనూ విచారణ: రైల్వే మంత్రి సురేష్ ప్రభు

ముజఫర్‌నగర్, ఆగస్టు, 20: కళింగ ఉత్కల్ రైలు ప్రమాదానికి కారకులుగా ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ ఆర్కే కులశ్రేష్ఠతో సహా ముగ్గురు రైల్వే అధికారులను సస్పెండ్ చేసినట్లు రైల్వే బోర్డు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ముజఫర్నగర్ నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖటౌలీ వద్ద రైలు పట్టాలు తప్పటంపై విచారణ ప్రారంభించిన బోర్డుకు అందిన ప్రాథమిక సమాచారంతో ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ ఆర్కే కులశ్రేష్ఠ, బోర్డులో ఇంజనీరింగ్ వ్యవహారాలు చూసే సభ్యుడు ఆదిత్య మిట్టల్, ఢిల్లీ డివిజనల్ మేనేజర్ ఆర్ఎన్ సింగ్‌లను విధుల నుంచి తొలగించామని, అలాగే ఉత్తర రైల్వే చీఫ్ ట్రాక్ ఇంజనీర్‌ని బదిలీ చేసినట్లు ప్రకటించారు. అందుకు ముందు ఈ ఘటనపై విచారణ బృందం మోహద్ జంషెడ్‌లోని ట్రాఫిక్ సిగ్నలింగ్ నిర్వహణ, అనుమతులు లేకుండా ట్రాక్ పనుల నిర్వహణ, తదితర అంశాలపైనా పరిశీలన జరిపారు. ప్రాథమిక సమాచారం మేరకు ట్రాక్ పనుల విషయంపై క్రింది స్థాయిలో ఏం జరుగుతోందో, సాయంత్రానికి పరిస్థితి ఏమిటన్న నివేదిక అందకొని, స్టేషన్ అధికారులను అప్రమత్తత చేయాల్సిన డివిజనల్ ఇంజనీర్ అధికారి ప్రధాన బాధ్యుడిగా గుర్తించినట్లు బృంద సభ్యులు మీడియాకు చెప్పారు. ఈ క్రమంలోనే ప్రధాన సమాచారం, అనుమతులు లేకుండా ట్రాక్ పనుల నిర్వహణలపై తగురీతిగా స్పందించని అధికారులను పూర్తి బాధ్యులు చేస్తున్నట్లు వివరించారు.

అన్ని కోణాలు పరిశీలన...

మరోవైపు ఆదివారం ముజఫర్‌నగర్ వచ్చిన కేంద్రరైల్వే మంత్రి సురేష్ ప్రభు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు విచారణను ప్రారంభించారని, ఉగ్రవాద దళాలు విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. రైలు ప్రమాదానికి కారణాలను ప్రతి కోణంలోనూ పరిశీలిస్తున్నామని, ప్రమాదానికి అధికారిక లోపం జరిగినట్లు గుర్తిస్తే వారిపైనా చర్యలకు ఉపక్రమిస్తామని చెప్పారు. ఉత్కల్ ఎక్స్‌ప్రెస్‌లో 7 భోగీలు పట్టాలు తప్పటంపై ఉదాసీనతతో వ్యవహరించిన అధికారులపై చర్యలకు ఉపక్రమించామని రైల్వే బోర్డును ఆదేశించినట్లు చెప్పారు. క్షతగాత్రులందరికీ ఉత్తమ వైద్యసేవలను అందించే ఏర్పాటు చేసామని, పరిస్థితి ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని అన్నారు. ట్రాక్ పనులను శరవేగంతో పూర్తి చేస్తున్నామని, ఈ మార్గంలో రైళ్లరాకపోకల పునరుద్ధరణ రేపటి నుంచి ప్రారంభిస్తామని చెప్పారు ప్రభు.

అవును! ప్రమాదానికి కారణమదే...

మరోవైపు కళింగ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటనపై ఇద్దరు అధికారులు మాట్లాడుకున్న ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. వెల్డింగ్ పనులు చేసిన వారు పట్టాను సరిగా బిగించకపోవటమే కారణమంటూ ఓ అధికారి చెప్పగా, అవును ఘటనా స్థలంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ట్రాక్‌పై కనీసం ఎర్రజెండాలు కూడా ఉంచినట్లు లేదని, దీనికి జూనియర్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని మరో అధికారి పేర్కొనటం గమనించదగ్గది.

బుజ్జగింపుల మేళా!

పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని కాంగ్రెస్ భావిస్తుంది. ఆ అసంతృప్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకుని అధికారంలోకి వచ్చే స్థాయిలో స్టెప్పులు వేయలేకపోతుంది. కానీ ఇదే పని చేసేందుకు బిజెపి అన్నింటినీ సిద్దం చేసుకుంటుంది. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమకూర్చేందుకు బిజెపి సిద్దంగా ఉంది. కాంగ్రెస్ ఆ పరిస్థితిలో లేకపోయినా, టిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రం రూపం దాలిస్తేనే కాంగ్రెస్‌కు లాభం అన్న ధోరణిలో ఉంది. నిజానికి సమైక్యాంధ్ర సమయంలో తెలంగాణలో జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలకు,కమ్యూనిస్టు పార్టీలకు, అప్పుడే పుట్టిన ప్రజా సంఘాలకు కూడా ఏవో కొన్ని సీట్లు వచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి. గతంలో ఒక్క తెలంగాణలోనే కలగూరగంప తరహాలో కాంగ్రెస్,టిడిపి,టిఆర్ఎస్ పార్టీలకే కాకుండా, బిజెపి,కమ్యూనిస్టు, ఎంఎల్ పార్టీలు, బిఎస్‌పి పార్టీలకు కూడా సీట్లు వచ్చేవి. మేనకాగాంధీ నడిపించిన సంజయ్ విచార్ మంచ్ పార్టీకి కూడా తెలంగాణలో ఎమ్మెల్యే సీటు గెలిచిన ఉదాహరణ కూడా ఉంది. అటువంటి ప్రయోగశాల తెలంగాణలో 2014లో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి,టిడిపి,వైఎస్సార్ కాంగ్రెస్, ఎంఐఎం, సిపిఐ,సిపిఎం,బిఎస్‌పి సీట్లు గెలిచాయి. టిఆర్ఎస్‌లోకి బిఎస్‌పి విలీనం కాగా, ఇంద్రకరణ్‌రెడ్డికి మంత్రి పదవి లభించింది. టిడిపి నుంచి 12 మందితో కూడిన ఎర్రబెల్లి దయాకర్‌రరావు గ్రూప్ టిఆర్ఎస్‌లో చేరింది.వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్‌లోని పలువురు ఎమ్మెల్యేలు నేరుగా టిఆర్ఎస్‌లోకి చేరిపోయాయిరు. మొన్న జరిగిన రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ తరఫున 80 మంది ఎమ్మెల్యేలు ఓటింగ్‌లో పాల్గొన్నారు.అదే ఏపిలో టిడిపి,వైఎస్సార్ కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ ఉండబోతుంది. తెలంగాణలో టిఆర్ఎస్‌కు ప్రధాన పోటీ కాంగ్రెస్,బిజెపి ఇచ్చే పరిస్థితి ఉండగా, కమ్యూనిస్టు పార్టీలు. కోదండరామ్ మద్దతు దారులు కలిసి ప్రధాన పోటీకి సిద్ధమవుతున్నాయి. అయితే ఈసారి తెలంగాణలో ఎన్నికలో పాత పద్ధతుల్లోనే కలగూర గంప తరహాలో చిన్నచిన్న పార్టీలకు ఎన్నో సీట్లు వస్తాయా లేదా తేలనుంది. మొత్తంగా అన్నీ పార్టీలు గెలుపు గుర్రాల అన్వేషణలో పడ్డాయి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కారాలు,మిరియాలు నూరుకునే పనిలో పడ్డాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన నేత ఎం.వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి అయిన నేపథ్యంలో ఆయనకు ప్రత్యామ్నాయంగా ఇదే తెలుగు రాష్ట్రాల్లో రామ్‌మాదవ్ లాంటి నేతలను బరిలోకి దింపి బిజెపి విస్తరణకు పావులు కదులుతున్నాయి. ఇవన్నీ గమనిస్తున్న సిఎం కెసిఆర్ తగిన ఎదురు వ్యూహంతోనే సిద్దమవుతున్నారు.

నంద్యాలలో నేడు ముగియనున్న ప్రచార ఘట్టం

అమరావతి, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి: నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం తుది దశకు చేరింది. నేటితో ప్రచార ఘట్టం పరిసమాప్తం కానుంది. మరో ఏడాదిన్నర కాలంలో రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి కీలక రాజకీయ మలుపునిచ్చే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం అధికార పార్టీ తెలుగుదేశం, ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. భూమా నాగిరెడ్డి మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరఫున భూమా బ్రహ్మానందరెడ్డి పోటీకి దిగినప్పటికీ తాజాగా ఆ పోరు టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మధ్య జరుగుతుందా అనిపించేట్లు ప్రచార యుద్ధం కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి పార్టీలో నూతనోత్సాహం నింపి, అత్యంత ఉత్సాహంగా రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలన్న సంకల్పంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ బలగాలన్నింటినీ నంద్యాలలో మోహరించి చావో రేవో అన్నట్లుగా పోరాడుతున్నారు. మరోవైపు పరోక్షంగా తమ మూడేళ్ల పాలనకు రెఫరెండం కానున్న నంద్యాల ఉప ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ సయితంగతంలో ఎన్నడూ లేనివిధంగా భారీవ్యూహాలతో, ఊహించని రాజకీయ నిర్ణయాలతో పోరాడుతోంది. ఈ ఎన్నికల్లో ఒకవేళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే, రాజకీయంగా అన్ని వైపుల నుంచి తెలుగుదేశం పార్టీకి తీవ్ర ఇబ్బందుల తప్పవన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర సిఎం , తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నలుగురు మంత్రులు మినహా మంత్రులందరినీ నంద్యాల ప్రచారంలో భాగస్వామ్యం చేశారు.

బ్యాంకులు రేపు బంద్

ఈ యూనియన్లు తెరముందుకు తెచ్చాయి. ఒకవేళ సమ్మె జరిగితే ఆరోజు సేవలు ఉండబోవని ఇప్పటికే బ్యాంకులు తమ ఖాతాదారులకు సమాచారమిచ్చాయి. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, కొటక్ మహేంద్రాలాంటి ప్రైవేటు బ్యాంకులు మాత్రం ఆరోజు పనిచేయనున్నాయి.

యూఎఫ్‌బీయూ కింద మొత్తం 9యూనియన్లు ఉన్నాయి. చీఫ్ లేబర్ కమిషనర్‌తో ఇప్పటికే జరిపిన చర్చలు విఫలంకావడంతో తమకు సమ్మె తప్ప మరో మార్గం లేదని ఏఐబీఓసీ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

వారం - వర్జ్యం

21-8-2017 సోమవారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
అమావాస్య రా. 12.10
ఆశ్లేష సా. 5.04
రా. ఉ. 7.30-9.00
వ. ఉ, 6.22-7.52
వ. తె. 4.41 లగాయతు

మిషన్ భగీరథ పాక్షికమేనా?

ఈ వాటర్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్ల పనులు నిర్ణీత గడువులోపల పూర్తయ్యేందుకు పర్యవేక్షించాలని కోరారు. కొన్ని జిల్లాలోని ప్రైవేటు వ్యవసాయ భూముల నుంచి వెళ్లున్న 240 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులను త్వరిగా పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవలే సిఎస్ సూచించారు. గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ ఏర్పాటుకుగానూ 18,590 పనులకు గానూ 12,248 పనులను కాంట్రాక్టర్లకు అప్పటించగా వాటిలో10,343 పనులు ప్రారంభించగా, వాటిలో1237పనులు పూర్తయినట్లు తెలిపారు. భగీరథలో భాగంగా మొదటి విడతగా 12జిల్లాలలో, రెండవ విడదత 18 జిల్లాలో తాగునీటిని సరఫరా చేయాలన్నది టార్గెట్ విధించుకున్నారు. కానీ ఈ పనుల్లో ఎంత మేర వేగం పుంజుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొంది.

గురుకులాలకు సర్వేల్ ఆదర్శం

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అధికారులతో కలిసి వచ్చి తనిఖీ చేశామన్నారు. ఇందుకు సంబంధించిన అంచనాలు రూపొందించి నేడు నూతన భవన నిర్మాణ సముదాయానికి జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఈ పాఠశాల పూర్వ విద్యార్థి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, మరో పూర్వ విద్యార్థి సూర్యాపేట కలెక్టర్ కె.సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, స్థానిక నేతలు అధికారులతో కలిసి ఆదివారం శంఖుస్థాపన చేసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో కేజి టూ పీజీ విద్యను ఎన్నికల మేనిఫెస్టోలోనే పెట్టారన్నారు. అందుకనుగుణంగా గురుకుల విద్యా వ్యవస్థను పటిష్ట పర్చుతున్నామన్నామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణ వచ్చే వరకు ఈ రాష్ట్రంలో 315 గురుకులాలుంటే తెలంగాణ వచ్చిన ఈ మూడేళ్లల్లో సిఎం కేసిఆర్ 525 గురుకులాలను మంజూరు చేశారన్నారు. తెలంగాణలో చదివే ప్రతి విద్యార్థి దేశంలోని పోటీ పరీక్షల్లో ఎవరికీ తీసిపోకుండా మన విద్య ఉండాలన్న లక్ష్యంతో విద్యాబివృద్ధి చేస్తున్నారని కడియం అన్నారు. సర్వేల్ గురుకులంల దేశంలోనే మొదటి గురుకుల విద్యాలయం కావడం.. ఇక్కడ వసతులను అభివృద్ధి చేసేందుకు సిఎం కేసిఆర్ రూ.18.61 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో ఏడాదిలోపు ఇక్కడ మంజూరు చేసిన భవనాలన్నీ నిర్మించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అనితా రామచంద్రన్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలను కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరింత కష్టపడి ఈ సర్వేల్ పేరును నిలబెట్టాలని, తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురాని ఉప ముఖ్యమంత్రి శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కచ్చితంగా ఏర్పడుతుందని గట్టిగ నమ్మిన మన ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ వస్తే విద్యా వ్యవస్థ ఎలా ఉండాలో ఊహించి కేజి టూ పీజీ విద్యా విధానాన్ని తీసుకొచ్చిన దార్శనికుడని విద్యుత్ శాఖా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. విద్యావాఖా మంత్రిగా మొదట తాను ఉన్నా గతంలో విద్యా శాఖా మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కడియం శ్రీహరి ఆ శాఖను నిర్వహిస్తే విద్యా విధానం తాను అనుకున్నట్లు గొప్పగా అభివృద్ధి చెందుతుందని భావించిన కడియం శ్రీహరి గారి నేతృత్వంలో విద్యాశాఖలో అనేక మార్పులు వస్తూ అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మొదటి గురుకులంగా ఉన్న సర్వేల్‌ను దేశంలో మోడల్ గురుకుల విద్యా సంస్థల సముదాయంగా తీర్చిదిద్దాలని ఎంపీ బూర నర్సయ్యగౌడ్ కోరారు. ఈ విద్యాలయం నుంచి అనేక మంది విద్యార్ధులు నేడు గొప్ప స్థాయికి వచ్చారన్నారు. ఇక్కడ పూర్వ విద్యార్దుల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని, దానికి తన నిధుల నుంచి డబ్బులు మంజూరు చేస్తానని ఎంపీ బూర హామీ ఇచ్చారు. కేజి టూ పీజి అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పంలో భాగంగా అలాంటి విద్యాలయం సర్వేల్ నుంచే ప్రారంభం కావాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలను కోరారు. దేశంలో మొదటి గురుకులంగా ఉన్న సర్వేల్ లోనే మొదటి కేజీ టూ పీజీ విద్యాలయం ఉండాలన్నారు. అందుకనుగుణంగా ఇక్కడ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజిని మంజూరు చేయాలని కోరారు. సర్వేల్ పూర్వ విద్యార్థి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ విద్య విలువ తెలిసిన ముఖ్యమంత్రిగా, విద్యార్థుల సమస్యలను తెలిసిన సిఎంగా కేసిఆర్ తెలంగాణలో విద్యా వ్యవస్థను పటిష్టపరుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి ఈ దారిలో వెళ్తుండగా సర్వేల్ పేరు చాలా గొప్పది.. దానిని ఒకసారి చూద్దామని చెప్పారు. అదే విధంగా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అసెంబ్లీలో కలిసినప్పుడు ఎమ్మెల్యే కిషోర్ చదువుకున్న సర్వేల్ పేరు గొప్పదని, కానీ వసతులు అంతగా లేవట ఎందుకని ప్రశ్నించి, స్వయంగా ఇక్కడకొచ్చి పరిశీలించారన్నారు. సిఎంకేసిఆర్, ఉపముఖ్యమంత్రి కడియం ఈ సర్వేల్ గురుకులం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల నేడు ఇక్కడ రూ.18.61 కోట్లను మంజూరు చేసి కొత్త భవనాలు రాబోతున్నాయన్నారు. అదే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు విద్యార్థుల మెస్ చార్జీలను, స్కాలర్‌షిప్‌లను మంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనన్నారు. సర్వేల్ గురుకులానికి రూ.18.61 కోట్లుతో నూతన భవనాల కోసం శంఖుస్థాపన చేసినందుకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, సూర్యాపేట కలెక్టర్ కె.సురేంద్ర మోహన్ ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి కడియం శ్రీహరిని సన్మానించారు. అదే విధంగా తాను చదువుకున్న విద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృసి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని, మరో పూర్వ విద్యార్థి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ సన్మానించారు.



ఆదివారం సర్వేల్ గురుకులంలో ఆధునిక భవన నిర్మాణ పనులను ప్రారంభించిన డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి. చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపి బూర నర్సయ్య గౌడ్ తదితరులు

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:114 DrawDate on:20/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 646270
2nd Prize Rs.7.000/- 13609
3rd Prize Rs.3.500/-
05599 12643 22892 28585 29552 38164 61585 79254 82584 86070
4th Prize Rs.200/-
1304 1553 2075 4368 4376 5122 5780 7495 8913 8934
5th Prize Rs.100/-
1576 2013 2902 3389 3440 4101 4181 6834 6966 8563
6th Prize Rs.50/-
0100 1878 3390 4961 5944 7773 8776 0308 1895 3443 5001 6204 7811 8973 0507 2255 3544 5075 6334 7855 8978 0781 2370 3717 5091 6418 7862 9051 0791 2517 3731 5324 6442 7883 9156 0891 2543 3847 5352 6608 8296 9193 0994 2595 3936 5402 6630 8332 9369 1208 2729 4036 5478 6684 8454 9662 1425 2761 4210 5485 6878 8501 9935 1661 2778 4227 5499 7060 8596 9940 1683 2821 4325 5589 7219 8714 1720 2985 4594 5751 7306 8732 1761 3215 4745 5774 7309 8734 1774 3284 4808 5792 7574 8746 1847 3319 4830 5875 7621 8769

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 307501
2nd Prize Rs.7.000/- 74206
3rd Prize Rs.3.500/-
05320 06159 07400 13582 25008 34280 44323 82102 87649 93898
4th Prize Rs.200/-
1047 1440 1539 3752 3830 6840 7568 8235 8605 8870
5th Prize Rs.100/-
0469 0750 0899 2381 3380 3675 5084 7210 7464 7830
6th Prize Rs.50/-
0048 1725 2879 4159 5725 7710 9389 0230 1755 2943 4254 5918 8048 9436 0362 1920 2965 4310 5939 8196 9516 0471 1992 3053 4634 5958 8214 9616 0510 2066 3094 4695 5999 8218 9624 0621 2124 3152 4777 6093 8308 9772 0639 2245 3296 4823 6321 8363 9797 0854 2259 3437 5003 6776 8604 9801 0879 2295 3622 5065 6867 8742 9893 1056 2314 3668 5303 6947 8881 9936 1119 2328 3721 5487 6962 8946 1444 2382 3787 5508 7311 8967 1459 2444 4059 5518 7525 9032 1567 2777 4074 5536 7588 9217 1691 2808 4106 5603 7604 9307

ROSA DEER SILVER SUNDAY
Draw No:114 DrawDate on:20/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 704865
2nd Prize Rs.7.000/- 37352
3rd Prize Rs.3.500/-
04128 11072 14127 24143 26906 30214 34605 35122 97722 99451
4th Prize Rs.200/-
0859 2622 3138 4041 4548 4621 6363 8853 8865 9086
5th Prize Rs.100/-
0690 1855 4433 4701 6145 7274 8531 8919 8982 9498
6th Prize Rs.50/-
0060 1650 3195 4935 6297 7920 8857 0111 1665 3273 4956 6337 7993 8924 0134 1918 3378 4964 6506 8170 9036 0185 1923 3422 5002 6933 8326 9420 0260 1946 3457 5068 6982 8427 9427 0383 1968 3480 5170 7066 8493 9511 0390 2003 3682 5291 7304 8506 9535 0549 2057 4055 5360 7330 8557 9621 0876 2177 4141 5412 7360 8577 9739 0966 2196 4161 5419 7372 8582 9744 1087 2375 4421 6112 7538 8587 1122 2463 4497 6114 7561 8607 1186 2530 4508 6125 7706 8651 1363 3038 4585 6129 7886 8699 1452 3166 4904 6229 7919 8707

DEER SERIES
1st Prize Rs.10.000/- D 237989
2nd Prize Rs.7.000/- 46838
3rd Prize Rs.3.500/-
04349 15162 20598 29666 53853 57731 69940 78464 85632 94657
4th Prize Rs.200/-
0638 2236 2528 3576 5270 5488 6585 7633 8894 9344
5th Prize Rs.100/-
0399 0799 3172 3724 3764 3811 4803 5959 7226 9349
6th Prize Rs.50/-
0007 0882 2402 4130 5859 7129 8579 0093 0949 2441 4320 5885 7378 8697 0154 1184 2468 4324 5898 7455 8830 0197 1383 2535 4361 5948 7485 9186 0203 1588 2750 4553 5955 7490 9213 0241 1690 2986 4740 6088 7534 9542 0265 1729 3126 4914 6304 7542 9563 0341 1889 3207 4975 6333 7777 9635 0393 2078 3331 5088 6355 7965 9675 0462 2093 3503 5102 6375 8062 9793 0478 2099 3528 5328 6431 8117 0680 2145 3792 5384 6693 8331 0736 2244 3855 5673 6948 8429 0769 2356 3872 5756 6951 8431 0872 2371 3954 5772 7034 8496

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:114 DrawDate on:20/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 730876
2nd Prize Rs.7.000/- 32290
3rd Prize Rs.3.500/-
04840 09770 10482 17924 23410 37417 43951 49438 76232 85634
4th Prize Rs.200/-
0785 0958 1123 2113 3567 4015 5606 7127 7499 7877
5th Prize Rs.100/-
0382 0819 1719 3007 5016 5834 5860 6055 6849 7861
6th Prize Rs.50/-
0125 2393 4276 5389 6382 8044 9391 0243 2434 4291 5397 6430 8078 9411 0686 2532 4407 5421 6664 8183 9431 0918 2602 4502 5605 6763 8186 9507 1173 2852 4520 5663 6952 8417 9533 1443 3002 4581 5803 7204 8421 9629 1468 3222 4673 5861 7243 8469 9682 1529 3291 4893 5877 7411 8479 9763 1561 3417 4897 5966 7456 8556 9890 1583 3773 4932 6040 7477 8614 9953 1712 3880 5057 6041 7771 8656 1839 3887 5207 6154 7860 8722 1913 3970 5261 6175 7896 8854 2014 3985 5287 6200 8015 9063 2165 4045 5323 6251 8041 9064

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 208022
2nd Prize Rs.7.000/- 58675
3rd Prize Rs.3.500/-
00987 16893 33615 37413 47907 53910 55130 73129 78832 87472
4th Prize Rs.200/-
1046 1890 2034 2202 3006 3840 6081 6809 7812 8234
5th Prize Rs.100/-
0345 1392 1406 1571 3012 4372 5074 7326 7512 9837
6th Prize Rs.50/-
0013 1417 3418 4571 6452 7308 9612 0026 1422 3447 4632 6488 7557 9671 0050 1441 3476 4642 6539 7793 9701 0288 1605 3517 4828 6653 7816 9705 0497 1657 3691 5100 6754 7986 9716 0795 1659 3736 5290 6760 8046 9759 0850 1814 3829 5425 6773 8171 9785 0935 2038 3972 5554 6817 8256 9931 1020 2211 3996 5793 6907 8293 9948 1066 2340 4021 5868 6990 8486 9969 1067 2504 4149 5883 7031 8633 1096 2653 4184 5998 7094 8759 1147 3087 4474 6102 7125 8779 1252 3203 4481 6341 7177 9223 1354 3322 4557 6358 7282 9577

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:114 DrawDate on:20/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 176030
2nd Prize Rs.7.000/- 14136
3rd Prize Rs.3.500/-
16198 28596 29559 66001 71363 81292 84582 85402 96856 99101
4th Prize Rs.200/-
0305 0489 1334 2168 2334 2482 4035 6604 9083 9962
5th Prize Rs.100/-
1325 4171 4266 4587 5405 5446 5921 7837 8068 9176
6th Prize Rs.50/-
0198 1898 3532 4604 6327 7972 9284 0307 1998 3745 4831 6480 8016 9381 0358 2095 3772 4849 6503 8129 9443 0369 2158 3841 4920 6681 8147 9493 0653 2449 3870 5159 6781 8162 9518 0725 2519 3932 5184 7082 8302 9546 0778 2728 3963 5304 7095 8410 9677 0817 2900 4242 5368 7155 8593 9731 1048 3000 4258 5403 7297 8606 9857 1064 3048 4259 5577 7390 8834 9982 1217 3061 4328 5586 7447 8859 1251 3149 4419 5618 7449 8994 1313 3156 4440 5870 7516 9030 1397 3332 4558 6052 7836 9043 1885 3523 4575 6195 7934 9238

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 547500
2nd Prize Rs.7.000/- 98002
3rd Prize Rs.3.500/-
08333 09226 20403 25804 28040 37602 62724 87512 90496 97353
4th Prize Rs.200/-
0246 0716 1283 1648 2065 2569 6292 6509 8823 9269
5th Prize Rs.100/-
0590 2549 3364 3641 3669 4856 5178 5811 7205 9603
6th Prize Rs.50/-
0063 1753 3169 4623 5805 7081 9095 0158 1933 3205 4679 5916 7132 9190 0378 2060 3249 4680 5928 7253 9248 0578 2138 3263 4686 6022 7367 9292 0603 2250 3305 4761 6095 7415 9308 0647 2292 3341 4885 6196 7510 9312 0659 2344 3376 4887 6276 7582 9428 0700 2448 3771 4971 6324 7658 9441 0746 2456 3777 5014 6429 7701 9468 0812 2539 3890 5593 6517 7969 9932 0826 2603 4125 5604 6804 8378 1101 2875 4315 5614 6918 8409 1151 3097 4334 5627 6967 8445 1279 3113 4471 5643 6991 8497 1316 3143 4603 5699 7040 8774

బినామీల ముప్పు

కొన్నేళ్లుగా నకిలీ పాస్ పుస్తకాలు జోరుగా చెలామణి అవుతున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ దాదాపు ప్రతీ జిల్లాలోనూ నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలు చెలామణీ అవుతున్నట్లు తెలియవచ్చింది. కొందరు రెవెన్యూ ఉద్యోగుల ప్రమేయంతో భూములకు సంబంధించి నకిలీ పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్స్ చెలామణీ చేసినట్లు ఉన్నతాధికారవర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. కొందరు స్వార్థపరులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలు, టైటిల్‌డీడ్‌లను పొందినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. బినామీ రైతుల పేరుతో పాస్ పుస్తకాలను తయారు చేస్తున్నట్లు తెలిసింది. టైటిల్ డీడ్‌లో ఉండాల్సిన సంతకాలను సులువుగా ఫోర్జరీ చేస్తున్నారు. పాస్ పుస్తకాల ప్రింటింగ్ నుండి తహసిల్దార్ సంతకాల వరకూ అన్నీ పక్కాగా తయారు చేస్తున్నారు. అదేవిధంగా రెండు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల్లోని పలు రెవెన్యూ కార్యాలయాల పరిధిలోని గోదాముల నుండి పట్టాదార్ పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్స్‌ను అనాధికారికంగా బయటకు తరలిస్తున్నారు. కొందరు రెవెన్యూ సిబ్బంది సహకారంతో గోదాముల నుంచి మాయం చేసి బయట వాటిని అమ్ముకుంటున్నారు. ఆవిధంగా తరలించిన పుస్తకాల్లో సర్వే నెంబర్లు, విస్తీర్ణం, పండించే పంటలు తదితర వివరాలను అక్రమంగా నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా రెవెన్యూ సీలు, అధికారుల సంతకాలను సైతం ఫోర్జరీ చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో ఖాళీ పుస్తకాలను విక్రయిస్తూండగా, మరికొన్ని జిల్లాల్లో భూముల వివరాలను నమోదు చేసి మరీ అధిక ధరలకు వాటిని సరఫరా చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా పట్టాదార్ పాస్ పుస్తకాలను సేకరించి వాటిని సహకార సంఘాలు, బ్యాణిజ్య బ్యాంకుల్లో తనఖా పెట్టి కోట్లాది రూపాయల మేర రుణాలను పొందుతున్నారు. ఈవిషయంలో సహకార సంఘాల ఉద్యోగుల ప్రమేయం కూడా ఉంటుందని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదారి, కర్నూలు, చిత్తూరు, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలు, తెలంగాణలోని వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం తదితర జిల్లాల్లో నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తనఖా పెట్టి భారీగా రుణాలను సంపాదించినట్లు తెలుస్తోంది. నకిలీ పాస్ పుస్తకాలపై పంట రుణాలతోపాటు, మధ్య, దీర్ఘకాలిక రుణాలను సైతం కొందరు తీసుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రుణాలు, ట్రాక్టర్లు, బోర్లు, మోటార్లు కొనుగోలు, భూమి అభివృద్ధి తదితర వాటి నిమిత్తం నకిలీ పాస్ పుస్తకాలను కుదువ పెట్టి పలువురు రుణాలు తీసుకోవడం చర్చనీయాంశమైంది. కాగా తెలంగాణలోని దేవరకొండ సహకార బ్యాంకు కుంభకోణంలో 18 కోట్ల రూపాయల వరకూ అక్రమాలు జరిగిన సంఘటన గత ఏడాది వెలుగులోకి వచ్చింది. దేవరకొండ సహకార బ్యాంకులో 241 పాస్ పుస్తకాల ద్వారా దాదాపు 3.41 కోట్ల రూపాయల మేర రుణాలను పొందినట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లాలోని 258 సహకార సంఘాల్లో ఈ తరహా కేసులకు సంబంధించి 15 కోట్ల రూపాయలు వసూలు కాకపోవడంతో అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టిసారించారు. పట్టాదార్ పాస్ పుస్తకాలను, రుణాలను తనిఖీ చేస్తే అసలు విషయం బయటపడింది. జిల్లాలోని టి నర్సాపురం మండలం కెజగ్గవరం సహకార సంఘం సిబ్బంది రైతుల పేరిట లక్షలాది రూపాయలను కాజేసినట్లు కనుగొన్నారు. అదేవిధంగా వాణిజ్య బ్యాంకుల్లో సైతం నకిలీ పాస్ పుస్తకాలు తనఖా పెట్టి లక్షలాది రూపాయలను రుణంగా పొందారు. ఒకే రైతు ఒకే మండలంలో రెండు చోట్ల రుణాలు తీసుకోవడం వెలుగుచూసింది. ఒక చోట ఆయిల్‌ఫామ్ పంట పేరుతో రుణం తీసుకోగా, మరోచోట చెరకు పంటకు రుణం తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఆంధ్రా బ్యాంకులో సైతం నకిలీ రుణాలు, బినామీ రుణాలు తీసుకున్నట్లు బయటపడింది. జంగారెడ్డి గూడెం మండలం లక్కవరం ఆంధ్రాబ్యాంకులో నకిలీ పట్టాదార్ పుస్తకాలు పెట్టి లక్షలాది రూపాయల మేర రుణాలు తీసుకున్న సంఘటనపై ఒక వీఆర్వోతోపాటు 15 మంది రైతులపై పోలీస్ కేసులు నమోదు చేశారు. వీటితోపాటు, జిల్లాలోని భీమడోలు, దూబచర్ల, తిరుమలాయపాలెం, ద్వారకాతిరుమల బ్యాంకుల్లోనూ నకిలీ పాస్ పుస్తకాలు, బినామీ పేర్లతో సుమారు 5 కోట్ల రూపాయల చొప్పున రుణాలు తీసుకున్నట్లు అధికారుల విచారణలో తేలింది. ఈవిధంగా ప్రతీ ఖరీఫ్, రబీ సీజన్లలో నకిలీ పాస్ పుస్తకాలతో కోట్లాది రూపాయల మేర బినామీ రుణాలు తీసుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు రాష్ట్రాల్లోని అన్ని బ్యాంకుల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ చేసినట్లయితే కోట్లాది రూపాయల మేర కుంభకోణాలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-8-2017 సోమవారం సంపుటి :23 సంచిక : 201 పేజీలు :12 వెల : 5.00

బుజ్జగింపుల మేళా!



గెలుపు గుర్రాల కోసం వేట మొదలెట్టిన పార్టీలు!
నేతలు జారి పోకుండా టిఆర్‌ఎస్ యత్నాలు
బలమైన అభ్యర్థుల అన్వేషణలో కాంగ్రెస్, బిజెపి బిజీ



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు20: ఎన్నికల సీజన్ రాక ముందే ఆయారామ్ గయారామ్‌ల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగినందున అధికార పార్టీ టిఆర్‌ఎస్‌లోకి వలస వచ్చిన నేతలు తిరిగి సొంత గూటికి పోవడమా? కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపిలోకి దూకి టిక్కెట్లు తెచ్చుకోవడమా? అనే మీమాంస ప్రారంభమైంది. 2019 ఎన్నికల నాటికి టిక్కెట్ల సాధన లక్ష్యంగానే నేతలు ఇటు ఇటు దూకేలా ఉన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్రంగానే తలపడనున్నాయి.ఈ రెండు పార్టీలే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను దింపడంలోగానీ, వారికి డబ్బులు సమకూర్చడంలోగానే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అందుకనే టిఆర్ఎస్ బలమైన నేతలను ఇతర పార్టీలోకి పోకుండా బుజ్జగించే పనిలో ఉండగా, టిఆర్‌ఎస్‌లో ఉన్న బలమైన నేతలను గాలం వేయడంలోనూ లేదా వారిని తమ పార్టీలోకి రావాలంటూ బ్రతిమాలడటంలోనూ బిజెపితో పాటు కాంగ్రెస్ కూడా యత్నాలను ప్రారంభించింది. ఇదే సమయంలో అటు అధికార పార్టీ,ఇటు బిజెపి,కాంగ్రెస్ పక్షాలు ఏఏ నియోజకవర్గాల్లో పార్టీల గెలుపు అవకాశాలు ఉన్నాయి. ఏ అభ్యర్థిని బరిలోకి దింపితే గెలుపు అవకాశాలు ఉంటాయో తెలుసుకునేందుకు అంతర్గత సర్వేలు చేయిస్తున్నాయి కూడా. ఒక్కో నియోజకవర్గంలో ముగ్గురేసి అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు బలమైన నేతలపై సమా చారం తెలుసుకుంటున్నాయి. అధికార టిఆర్‌ఎస్‌లోకి ఎంతో ఆశతో వచ్చిన నేతలకు ఈసారి నిరాశే మిగిలేలా ఉంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగకపోవడంతో వారు దిక్కు తోచని పరిస్థితికి గురయ్యేలా ఉన్నారు. సిఎం కెసిఆర్ వారిలో కొంద రికి టిక్కెట్లు ఇస్తే, సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు కోత పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థుల వేటలోఉన్న కాంగ్రెస్, బిజెపి టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కూడా ఇప్పటి నుంచి మాటా మంతీ జరుపుతున్నాయి. అక్కడ టిక్కెట్ రాక పోతే ఇక్కడ ఇస్తామని హామీలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెద్ద పదవుల్లో ఉండి కూడా పవర్ లేకుండా ఉన్న సీనియర్లు తమ పిల్లలను టిఆర్‌ఎస్‌లోకి ప్రోత్సహించడం లేదు. పాత పరిచయాలతో బిజెపి,కాంగ్రెస్ మార్గాల వైపే మార్గం చూపిస్తున్నారు.

సమైక్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం ఎప్పుడైనా రాజకీయాలకు సంబంధించి ప్రయోగశాలగానే ఉండేది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత రెండో సారి అవశేష ఏపిలోనూ, తెలంగాణలోనూ విడివిడిగానే ఎన్నికలు జరుగుతాయి. 2014 ఎన్నికల సమయంలో తెలంగాణలో పాత తరహాలోనే ఏపి రాజకీయాల ప్రభావం ఎంతో కొంత కనిపించింది. అందుకనే వైఎస్సార్ కాంగ్రెస్, టిడిపి కూడా గెలిచాయి.జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపి,కమ్యూనిస్టు పార్టీలు ఆయా రాష్ట్రాల ప్రకారమే వ్యూహాలు రూపొందించుకుంటాయి. ప్రాంతీయ పార్టీలు మాత్రం ఒక రాష్ట్రంలో బలంగా లేదా అధికారంలో ఉంటే, పొరుగు రాష్ట్రంలో అధికారంలోకి రావడం దేశంలో ఇప్పటి వరకు జరుగ లేదు.ఈమేరకు తెలంగాణలో వైఎస్సార్ కాంగ్రెస్ రెండో సారి అడుగు పెట్టడం కష్టమే, టిడిపి కొంత మేరకు పరుగులు ఎత్త వచ్చు. ఏపిలో అధికారంలో ఉన్నందున తెలంగాణలో టిడిపి అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు సమస్య రాకపోవచ్చు. టిఆర్‌ఎస్ అభ్యర్థులకు దీటుగానే ఖర్చు పెట్టే అవకాశం ఉంది. ఇక బిజెపికి కూడా ఆ సమస్య రాదు.అభ్యర్థుల గెలుపు కోసం అన్ని హంగులూ సమకూర్చే అవకాశం ఉంది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పార్టీ విస్తరణ కోసం అన్ని రాష్ట్రాల్లోనూ బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఆయన ఈ మధ్య తెలంగాణలో మూడు రోజుల పర్యటనచేసి టిఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుపై విమర్శల వర్షం కురిపించడంతో సిఎం కెసిఆర్ ఆయనపై ఎదురు విమర్శలు చేసేందుకు ప్రత్యేకంగా మీడియా సమావేశం పెట్టాల్సి వచ్చింది.తాజాగా కాంగ్రెస్‌ను తప్పుపట్టేందుకు కూడా ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు.

మొత్తంగా తెలంగాణలో టిఆర్‌ఎస్ తర్వాత కాంగ్రెస్, బిజెపిఎంతో కొంత బలంగానే ఉన్నాయని సిఎం కెసిఆర్ ఒప్పుకున్నట్లే. అయితే ఆయన నిర్వహించే సొంత సర్వేలో కాంగ్రెస్, బిజెపి అధ్వాన్నంగా ఉన్నట్లే ఫలితాలు కనిపిస్తున్నాయి.ఆ పార్టీలోకి ఒక్క సీటు కూడా రాదనే సర్వేలు తేలుస్తున్నాయి. కానీ టిఆర్‌ఎస్ ≫2



ఖరీఫ్‌కు బినామీల ముప్పు



తెలుగు రాష్ట్రాల్లో 8.10 లక్షల నకిలీ పాస్ పుస్తకాలు
రెండు వేల కోట్ల వ్యవసాయ రుణాలు స్వాహా!

హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్తా: తెలుగు రాష్ట్రాల్లో బినామీ రుణాలు తారెత్తిస్తున్నాయి. కోట్ల రూపాయల మేర బినామీ రుణాలు చేతులు మారినట్లు అధికారవర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 8.10 లక్షల నకిలీ పాస్ పుస్తకాలతో దాదాపు రెండు వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ రుణాలను బినామీదార్లు తీసుకున్నట్లు అధికారిక అంచనా. అయితే బినామీ రుణాల పేరుతో వాస్తవ రైతులకు వ్యవసాయ రుణాలను ఇవ్వకుండా సంబంధిత బ్యాంకులు వారికి చుక్కలు చూపిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి బ్యాంకులో రైతు రుణాల మంజూరులో భారీగా అక్రమాలు జరిగినట్లు గత నెలాఖరున వెలుగులోకి వచ్చింది. నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలతో రుణాలు కాజజేసిన సంఘటనలో రెవెన్యూ, పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల సంఖ్యలో నకిలీ పాస్ పుస్తకాలు బయటపడ్డాయి. ఇదేవిధంగా గత ఏడాది కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో నకిలీ పాస్ పుస్తకాలతో బినామీ రుణాలు తీసుకున్న సంఘటనలు వెలుగుచూశాయి. అయినా వీటిని అరికట్టడంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాశీనవైఖరి అవలంబించడంతో నకిలీ పాస్ పుస్తకాలు జోరుగా చెలామణి అవుతున్నట్లు సంబంధిత అధికారవర్గాలు చెబుతున్నాయి. నకిలీ పాస్ పుస్తకాలను కొందరు స్వార్థపరులు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టి బినామీ రుణాలను పొందడంతో అవి తిరిగి వసూలయ్యే పరిస్థితి కనిపించడం లేదు. రెండు రాష్ట్రాల్లోని సహకార సంఘాలు, వాణిజ్య బ్యాంకులల్లో నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న సంఘటనలు బయటపడినా బాధ్యులపై చర్యలు తీసుకునే విషయంలోనూ, ఆ సొమ్మును వసూలు చేయడంలోనూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే ఆరోపణలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే సందర్భంగా బినామీ పేర్లతో తీసుకున్న రుణాలను ఎవరి నుంచి రికవరీ చేయాలో అర్థం కాక బ్యాంకు అధికారులు తలపట్టుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గత ≫2



ఉత్కళ్ రైలు ప్రమాద ఘటనలో ముగ్గురు అధికారుల సస్పెన్షన్
2లో



మిషన్ భగీరథ పాక్షికమేనా?



ఈయేడాది కొన్ని జిల్లాలకే నీళ్లు
12 జిల్లాలకే పరిమితం కానున్న భగీరథ
మిగిలిన 18 జిల్లాలకు వచ్చే యేడాది

హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి మంచినీటిని అందించే మిషన్ భగీరథ పథకాన్ని చేపడుతుంది. రూ.42 వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఈ యేడాది చివరి నాటికి పనులు పూర్తిచేయాల్సి ఉండగా, అది కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 జిల్లాలో(హైదరాబాద్ మినహాయించి) అన్ని ప్రాంతాలలో ఈ యేడాది నాటికి నీటిని అందిస్తామని ముంద నుంచి ప్రకటిస్తూ వస్తున్నారు. కానీ పరిస్థితులు పర్యవేక్షిస్తున్న అధికారులు మాత్రం ఈ యేడాది కష్టమేనని సమాధానం ఇస్తున్నారు. కేవలం 12 జిల్లాలకు మాత్రమే ఈ యేడాది నుంచి నీటిని అందిస్తామని, మిగిలిన 18 జిల్లాలకు వచ్చే యేడాది నీటిని అందించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. మిగిలిన ప్రాంతాలకు వచ్చే యేడాది జూన్ నాటికి పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరిగే అవకాశాలు ఉన్నాయన్నవాదన తెరపైకి వచ్చింది. మరోవైపు గడిచిన రెండు నెలలుగా పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. పనులపై సమీక్షలు నిర్వహించడంతో పాటు తనిఖీలు చేస్తునప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఇంటెక్ వెల్స్, ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. అయితే ఏ ప్రాంతాలలో ఏయే పనులు ఎంత మేర పూర్తయ్యాయి, ఇంకా ఎంత పూర్తికావాలి, ఎన్ని రోజుల సమయం పడుతుంది అన్న వివరాలు సమీక్షల వరకు సరిపోతున్నాయి తప్ప బయటకు రావడం లేదు. పూర్తిస్థాయి మిషన్ భగీరథ పనులు డిసెంబర్ చివరి నాటికి లక్ష్యం చేరుకోవడం కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. పనుల్లో వేగంగా పెంచాలంటూ, అవసరమైతే మరింత సిబ్బంది తీసుకోవాలంటూ సమీక్షల్లో అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఆశించిన స్థాయిలో పురోగతి మాత్రం కనిపించడం లేదు.చాలా ప్రాంతాలలో సిబ్బంది తక్కువగా ఉండడంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఈ సమావేశాల్లో అవసరమైతే సిబ్బంది పెంచుకోవాలంటూ సూచనలు చేస్తున్నారు. కానీ ఫలితం కనిపించడం లేదు. 18 టిఎంసిల నీటిని 15లక్షల కుటుంబాలకు 12 జిల్లాలో నీటిని అందించనున్నారు. మొత్తం 12 జిల్లాలు ఖమ్మం, జనగాం, యాదాద్రి, భువనగిరి, మేడ్చేల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి, జగిత్యాల, నిర్మల్ తదితర ప్రాంతాలకు ఈ యేడాది చివరి నాటికి నీటిని అందించనున్నారు. మిగిలిన 18 జిల్లాలకు జూలై-2018 నాటికి నీటిని అందించే అవకాశం ఉంది. మరోవైపు మిషన్ భగీరథ పథకం పూర్తికావడానికి మరో నాలుగు నెలలు మాత్రమే గడువు మిగిలింది. ఈ నాలుగు నెలల గడువులోగా పనులు పూర్తికాకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పేలా లేదు. మరోవైపు మిషన్ భగీరథ పనులకు సంబంధించి ఇంటెక్‌వెల్స్ నిర్మాణాలు, ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణాలది కీలక పాత్ర. అయితే ఈ పనులలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుంది. ఈ పనులు వేగంగా జరిగి పూర్తయితే తప్ప భగీరథ పనులు కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఏదిఏమైనా మిషన్ భగీరథ పనులకు మరో నాలుగు నెలల సమయం ఉందన్నమాట. ఈ సమయం మిషన్ భగీరథకు కీలకంగా మారింది. చిన్నిచిన్న పనులు మొదలు పెద్ద పనుల వరకు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఇబ్బందులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ పథకాన్ని పూర్తిచేయలేకపోతే ఓట్లు అడగమని ఇప్పటికే పలుసార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

మిషన్‌భగీరథ పనులను వేగంగా పూర్తిచేసి ఈ యేడాది డిసెంబర్ చివరి నాటికి తెలంగాణాలోని అన్ని గ్రామాలకు ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు రక్షిత మంచినీటిని అందివ్వాలని దీనికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, మిషన్‌భగీరథ వైఎస్ చైర్మన్, సిఎస్, ఈఎన్‌సిలు అందరూ ప్రతి సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. గత వారం సిఎం కూడా సమీక్షలు నిర్వహించి వేగంపెంచాలని ఆదేశాలు జారీ చేస్తునే ఉన్నారు. కానీ పనుల్లో మాత్రం వేగం పుంజుకోవడం లేదు. ఇంటెక్‌వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు 19 ఇంటెక్ వెల్స్ నిర్మించాల్సి ఉండగా, 16 వెల్స్ నిర్మాణం పూర్తయిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో యెల్లేరు భూపాల్‌పల్లిలోని ములుగు-ఘన్‌పూర్, కొత్తగూడెం జిల్లాలో దుమ్ముగూడెం ఇంటెక్ వెల్స్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈపథకం కిందకొత్తగా 50 ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను నిర్మిస్తున్నట్లు ≫2



ఉప్పొంగుతున్న గోదావరి

ప్రాజెక్టుల్లోకి వరద నీరు
పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో కడెం, ఎల్లంపల్లి
694అడుగులకు చేరుకున్న కడెం నీటి మట్టం
144.32మీటర్లకు చేరుకున్న ఎల్లంపల్లి నీటి మట్టం
రైతులలో చిగురిస్తున్న ఆశలు

హైదరాబాద్ ఆగస్టు 20, ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభమై మూడో నెల ముగియడానికి వస్తున్నా.. చుక్క నీరు లేక కలవరపెట్టిన ప్రాజెక్టులు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొంత ఊరట కలిగిస్తున్నాయి. కృష్ణాలోకి ప్రవాహాలుతగ్గి మరింత కలవరానికి గురిచేస్తుండగా తాజాగా గోదావరిలోకి ప్రవాహాలు పెరిగి గోదావరి బేసిన్ ప్రాజెక్టులు కొంత మేర ఆశలను రేకెత్తిస్తున్నాయి. తెలంగాణలో గోదావరి బేసిన్‌లోని ప్రధాన ప్రాజెక్టుల్లో ఒకటైన కడెం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువఅవుతుండడం అన్నదాతల్లో ఆనందాన్ని నింపుతోంది. దీని కింద అవిభక్త ఆదిలాబాద్ జిల్లాలోని కడెం, ఖానాపూర్, జన్నారం, దండెపల్లి మండలాల్లో ఆయకట్టు ఉంది. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 694అడుగులకు చేరుకుంది. దీనిలోకి శనివారం సాయంత్రం 80వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఆదివారం సాయంత్రానికి 9వేల క్యూసెక్కులకు తగ్గింది. ఇన్‌ఫ్లో ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టానికి త్వరగా చేరుకుంటుందని అందుకే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు అధికారులు తెలిపారు. ఎగువన అంతగా వర్షాలు లేకున్నా రాష్ట్ర వ్యాప్తంగా కురుసున్న వర్షాలకు ప్రవాహాలు కొన్ని ప్రాజెక్టుల్లోకి వస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని పొచ్చర, కుంటాల జలపాతాలలకు భారీగా నీటి ప్రవాహం పెరిగింది. ఈ నీరంతా కడెంలోకి వచ్చి చేరుతుంది. అందుకే త్వరగా కడెం నీటి మట్టం పెరిగింది. నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరిగింది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గడ్డన్నవాగు ప్రాజెక్టు నాలుగైదు రోజులుగా వరద నీరు వచ్చి చేరుతోంది. తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా వరద నీరు రావడం భారీగానే వస్తోందని అధికారులు తెలిపారు. మరో ప్రాజెక్టు నిజాంసాగర్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. వారం రోజుల క్రితం వరకు శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు,కడెం, లోయర్‌మానేరుడ్యాం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 198టింసీలు కాగా ప్రస్తుతం కేవలం 45టిఎంసీలే నీరు ఉండి కలవర పెట్టాయి. అప్పటి వరకు కొత్తగా వచ్చి చేరిన నీరు7టిఎంసీల నీరు మాత్రమే. ప్రస్తుతం వారంరోజులుగా కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ఆశలు రేకెత్తిస్తోంది. ఈ ప్రాజెక్టులోకి 1899 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తి స్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1381అడుగులకు చేరుకుంది. దీంతో పాటు పోచారం, కళ్యాణి, కౌలాస్‌నాల ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఇవి దాదాపు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువకు వచ్చాయి. ఎల్లంపల్లి ఆశలు రేపుతోంది. ఎల్లంపల్లి పూర్తిస్థాయి నీటి మట్టం 148 అడుగులు కాగా ప్రస్తుతం 144.32 అడుగులకు చేరుకుంది.సింగూర్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 29.91టిఎంసీలు కాగా ప్రస్తుతం 17.50టిఎంసీలకు చేరుకుంది. దీనిలోకి 290క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. శ్రీరాంసాగర్‌లోకి 5,116క్యూసెక్కులు, జైక్వాడ్ ప్రాజెక్టులోకి 9,238 క్యూసెక్కులు, సింగూరులోకి 290క్యూసెక్కులు, భద్రాచలం వద్ద నీటి ఉధృతి పెరిగిన కారణంగా గోదావరి నీటిమట్టం పెరిగింది. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

బ్యాంకులు రేపు బంద్

హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 22వ తేదీన పబ్లిక్ రంగ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకీకరణ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ)కిందఉన్న అన్ని యూనియన్లు సమ్మె చేస్తామని హెచ్చరించాయి. దీంతోపాటు మరికొన్ని డిమాండ్లు కూడా ≫2



ఆదివారం సర్వేల్ గురుకులంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం కడియం

గురుకులాలకు సర్వేల్ ఆదర్శం

కేంద్రీయ, నవోదయ, గురుకులాలకు సర్వేల్ స్ఫూర్తి: మంత్రి కడియం

మునుగోడు, ఆగస్టు 20 ప్రభాతవార్త: దేశంలోనే మొదటి గురుకులంగా ఏర్పాటై ఎంతో మంది ఐఎఎస్, ఐపిఎస్‌లు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఇంకెంతో మంది గొప్పవారినందించిన సర్వేల్ గురుకుల విద్యాలయం దేశానికే తలమానికమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి కడియం శ్రీహరి అన్నారు. 1971లో ఏర్పాటైన ఈ గురుకులంలో సరైన వసతులు లేకున్నా.. ప్రతి సంవత్సరం విద్యా ఫలితాల్లో మొదటి స్థానంలో ఉంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నందుకు విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఇపకై వసతుల లోటు లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో నేడు రూ.18.61 కోట్లతో భవన సముదయానికి శంఖుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్న సర్వేల్ గురుకులంలో సదుపాయాలు సరిగా లేవని తెలుసుకున్న తాను స్థానిక ఎమ్మెల్యే ≫2

అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగే దాకా విశ్రమించం

విహెచ్‌పి అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా
6లో

వార్త

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.
-ఎమర్సన్

అభద్రతలో రైలు ప్రయాణాలు

ఉత్తరప్రదేశ్‌లో శనివారం మరో విషాదం చోటు చేసుకుంది. గోరఖ్‌పూర్‌లో జరిగిన పసిపిల్లల మృత్యుఘోష మరవకముందే మరో 23 మందిని మృత్యువు రైలుప్రమాద రూపంలో కబళించింది. ముజఫర్‌నగర్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖతౌలీ వద్ద పూరి-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 23 మంది మరణించగా మరో వందమందికిపైగా క్షతగాత్రులయ్యారు. అందులో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఒడిశాలోని పూరి నుంచి రెండు వేల మూడువందల డెబ్బై కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌కు గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బయలుదేరిన ఈ ఎక్స్‌ప్రెస్ మరో మూడు గంటల్లో గమ్యాన్ని చేరవలసిన సమయంలో ప్రమాదానికి గురైంది. రెండు పుణ్యక్షేత్రాల మధ్య నడుస్తున్న ఈ రైలు ప్రమాదం గురించి తెలియగానే స్థానికులతో పాటు సహాయక బృందాలు, కేంద్ర రాష్ట్ర అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరి సహాయక కార్యక్రమాలు చేపట్టారు. రైలు పెట్టెల్లో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయడంతో పాటు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. సహాయక కార్యక్రమాలను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర రైల్వే సహాయకమంత్రి సురేష్‌ప్రభు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు మూడున్నర లక్షల రూపాయలు క్షతగాత్రులకు 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియో కేంద్రం ప్రకటించగా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మృతి చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఎక్స్‌గ్రేషియోతో పాటు తన మంత్రి వర్గంలోని ఇద్దరు సభ్యులను సంఘటనా ప్రదేశానికి పంపి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు గూర్చి దర్యాప్తు జరుపుతున్నట్లు, ఏదైనా లోపం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి ప్రకటించారు. అన్నికోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. విద్రోహం ఏమైనా ఉంటే శాఖాపరమైన నిర్లక్షం తోపాటు మరేమైనా కారణాలున్నాయా? తదితర అంశాలను దర్యాప్తు జరుపుతున్నది. అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు జరుగుతున్న ప్రచారంపై కూడా దృష్టి సారించారు. కారణాలేమైనా, కారకులెవరైనా 23 మంది అమాయకులు బలైపోయారు. క్షతగాత్రులైన వారిలో కొందరు శాశ్వత వికలాంగులయ్యే అవకాశాలున్నట్లు వైద్యవర్గాలు అనుమానిస్తున్నాయి. రైతు ప్రమాదాలకు ఇది మొదలు కాదు, చివరాకాదు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎప్పటికప్పుడు ప్రకటనల మీద ప్రకటలను గుప్పిస్తున్నట్లు అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రతీ ఏడాది ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. మొన్న జనవరి 21న ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కూనేరు వద్ద జగదల్‌పూర్-భువనేశ్వర్ హీరాకుండ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో ముప్పయ్ తొమ్మిది మంది మృతి చెందారు. మరెందరో గాయపడ్డారు. గత ఏడాది నవంబర్ 20న కాన్పూర్ సమీపంలో ఇండోర్-పాట్నా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో వందమందికిపైగా ప్రయాణికులు మృతిచెందారు. ఇలా ఏటా ఎక్కడో చోట ప్రమాదాలు జరగడం, అమాయకులు బలైపోవడం సర్వసాధారణమైపోయింది. 2012 నుండి 2017 వరకు జరిగిన 586 ప్రమాదాల్లో 308 కేవలం పట్టాలు తప్పడం వల్లనే జరిగినట్లు రైల్వే రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో 1634 మంది గాయపడగా, 944మంది మరణించారు. భారత దేశంలో రైల్వేలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1853 ఏప్రిల్ 16న పోర్‌బందర్ నుంచి థానే వరకు మొట్టమొదటి రైలు పట్టాలపై నడవటం ప్రారంభించి ఆనాటి బ్రిటిష్ పాలకులు 53,396 కిలోమీటర్ల రైల్వేలైను నిర్మించారు. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాల తర్వాత పన్నెండు వేల కిలోమీటర్లు కూడా కొత్తలైను నిర్మించుకోలేక పోయాం. సౌకర్యాలు సంగతి అటుంచి కనీసం ప్రయాణికులకు భద్రత కల్పించడంలో కూడా విఫలమవుతున్నారనే ఆరోపణలకు జరుగుతున్న ప్రమాదాలు అద్దంపడుతున్నాయి. రైల్వే భద్రతపై కకోద్కర్ కమిటీ చేసిన ప్రతిపాదనలు అమలు చేసి ఉంటే కొంతవరకైనా ఈ ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉండేదని రైల్వేనిపుణులే అభిప్రాయ పడుతున్నారు. రైల్వే మంత్రిత్వశాఖ అనిల్‌కకోద్కర్ అధ్యక్షతన ప్రమాదాల నియంత్రణకు నియమించిన కమిటీ ఎన్నో సూచనలు చేసింది. రైల్వే సేఫ్టీ అథారిటీని ఏర్పాటుచేసి లక్షకోట్లు పెట్టుబడి పెట్టి భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన సిఫార్సులను ఇప్పటివరకు పట్టించుకోలేదు. భద్రత విషయంలో సమర్థవంతంగా వ్యవహరించడం లేదని కాదనలేని వాస్తవం. రానురాను దేశంలో రైలు ప్రయాణం అభద్రతకు మారుపేరుగా తయారవుతున్నదనే అపప్రద రైల్వేశాఖ మూటకట్టుకుంటుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సౌకర్యాలతో అమెరికా, చైనాలాంటి దేశాలు గంటకు 300 కిలోమీటర్లు దాటే వేగంతో పయనించే బుల్లెట్ ట్రైన్‌లతో ముందుకు దూసుకువెళుతుంటే భారత్ శిథిలావస్థకు చేరిన పట్టాలు, పూర్వకాలంనాటి సిగ్నలింగ్ వ్యవస్థ, డొక్కుబోగీలు, బలహీనమైన వంతెనలు, కాపలాలేని లెవెల్‌క్రాసింగ్‌లు తదితర ఎన్నో లోపాలతో నత్తనడక నడుస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ప్రయాణికుల భద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

"సంప్రదాయ ఇంధన లభ్యత తగ్గుతున్న దృష్ట్యా 2030 నాటికి దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవాలి."



■ కేంద్ర ఇంధన శాఖ మంత్రి పీయూష్ గోయల్

"నీతినియమాలకు తిలోదకాలిచ్చి ఎలాగైనా గెలుపొందాలనే భావన సర్వసాధారణమైంది. ఆ భావన పోతేనే ప్రజాస్వామ్యం పటిష్టమవుతుంది."



■ కేంద్ర ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్

ప్రజావాక్కు



కాలుష్యమయంగా పర్యాటక ప్రాంతాలు

దేశంలో అనేక పర్యాటక ప్రాంతాలు కాలుష్యం బారిన పడుతున్నాయి. మితిమీరిన అభివృద్ధి, అక్రమాలు, ప్రకృతివనరులను యథేచ్ఛగా వాడేయడం వంటిచర్యలపై ప్రభుత్వపరంగా అడ్డూ, అదుపు లేకుండాపోతోంది. తాజాగా తమిళనాడులో ప్రకృతి రమణీయతకు నిలయమైన నీలగిరినదులు, సరస్సులు కాలుష్యం బారినపడి పర్యాటకరంగానికి తీవ్రముప్పు కలుగుతోందన్న యునెస్కో నివేదికపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి. రసాయన వ్యర్థాలు, మురుగు నీరు కలుస్తున్నందున కొన్ని సరస్సులు మురికి కూపాలుగా మారుతున్నాయని ఇక్కడ కొలిఫామ్ బ్యాక్టీరియా ప్రమాదకరస్థాయికి చేరుకుందన్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటువంటి అనాలోచిత, చట్ట వ్యతిరేక ప్రక్రియలు దశాబ్దాలుగా నిరాటంకంగా సాగుతున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడం బాధాకరం.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

మత్తు పదార్థాలపై నిషేధం

విశాఖ నగరంలో మత్తుపదార్థాల విక్రయం జోరుగా సాగుతున్నందునయువత వీటికి బానిస అవుతున్నారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కా, పాన్‌పరాగ్ వంటివి కిళ్లీకొట్టులో యథేచ్ఛగా విక్రయిస్తుండగా, సిగరెట్, కిళ్లీల్లో కొన్ని రకాల మత్తుపదార్థాలను ఉంచి అందిస్తున్నారు. కాలేజీ హాస్టళ్లలో గంజాయి, హెరాయిన్ వంటి హానికరమత్తుపదార్థాలు యథేచ్ఛగా లభ్యం అవుతున్నాయని ఇటీవలే పత్రికలలో కథనాలు వెలువడ్డాయి. నగర శివార్లు, హైవేల పక్కన, బీచ్‌రోడ్ వంటి ప్రాంతాలలో చీకటిపడ్డాక యువతే బృందాలుగా ఏర్పడి వీటిని సేవిస్తున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదు. ఇక మద్యం షాపుల ద్వారా ఇరవైనాలుగు గంటలు, సంవత్సరం పొడవునా మద్యంతోపాటు మత్తుపదార్థాలు లభ్యం అవుతున్నాయి. వీటిని అధికంగా సేవించడం వలన నోటి క్యాన్సర్‌తోపాటు జీవితం అర్థాంతరంగా ముగిసే ప్రమాదం ఉన్నా యువత పట్టించుకోవడం లేదు.

● ఎన్. ఏడుకొండలు, విశాఖ జిల్లా

అక్రమార్కులను నియంత్రించాలి

తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన పిదప విచ్చలవిడిగా జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, పట్టుకున్న దుంగలకు వేలం పాటల ద్వారా వందల కోట్ల ఆదాయం సమకూరడం జరిగింది. పాలన చేపట్టి మూడేళ్ల అయినా నేటికీ అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లు నరికి తరలించుకుపోవడం సరిహద్దులు దాటించి ప్రభుత్వానికి జమకావలసిన సొమ్ము అక్రమార్కుల గళ్లా పెట్టెకు జమవుతుంది. వారంలో ఏదో ఓ ముఠాను పట్టుకుని న్యాయస్థానాలకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. ఎర్రచందనం చెట్లు ఉన్న ప్రదేశాల్లో గస్తీ ఏర్పాటు చేసి, చెక్‌పోస్టుల వద్ద నిజాయితీ గల అధికారులను నియమించి వారికి సరైన ఆయుధాలు, రక్షణ కల్పించినట్లయితే అక్రమార్కులను ఆదిలోనే నియంత్రించవచ్చు.

● యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

ప్రజాధనం దుర్వినియోగం

తెలుగు రాష్ట్రాలలో పాలకులు, అధికారులు, సభలు, సదస్సులు, సమావేశాలు అధ్యయన యాత్రల పేరిట విచ్చలవిడిగా ప్రజాధనాన్ని ఖర్చు చేయడంపై ఇటీవల కాగ్ తన నివేదికలో తప్పుపట్టింది. ఎన్నడూ లేనంతగా బిజినెస్ కోసమని మంత్రులు గుంపులు గుంపులుగా విదేశీయాత్రలు చేయడం, తద్వారా లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు వస్తున్నాయంటూ ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారు. అయితే వాస్తవంగా ఎన్ని కోట్లు పెట్టుబడులు వచ్చా యనే విషయాలపై ఎక్కడా సమాచారం లభించడం లేదు. పలు రకాల నామినేటెడ్ పదవులను తమ పార్టీని నమ్ముకున్న వారికి కట్టబెట్టి వారికి తగు ప్రొటోకాల్ పాటించడం వలన ప్రభుత్వ ఖజానాపై పెను భారం పడుతోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల లో ఉన్న మండల పరిషత్ వలన ఎటువంటి ప్రయోజనం ప్రజలకు లేదు.

● ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

కరాటే తప్పనిసరి చేయాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు తప్పనిసరిగా కరాటే నేర్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నేటి పరిస్థితుల్లో మహిళలు, ఆడపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆడపిల్లలు పాఠశాలలకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునేవరకు తల్లిదండ్రులకు భయాందోళనలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం వివిధ పథకాలకు ఎన్నో కోట్ల నిధులను కేటాయిస్తుంది. అలాగే విద్యా శాఖకు కేటాయించి కరాటే కోసం వినియోగించాలి.

● షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

యాచకులను ఆదుకోవాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని కులవృత్తులకు ప్రాధాన్యమివ్వటం సంతోషించదగ్గ విషయం. ఏ వృత్తిలో నైపుణ్యముంటే ఆ వృత్తిదారులను ఆదుకుంటున్నారు. అలాగే గ్రామాల్లో నగరాల్లో అనేక చోట్ల పేద బాలల భిక్షాటన సర్వసాధారణ దృశ్యంగా మారింది. రోడ్లపక్కన, ఫ్లాట్ ఫారమ్‌లపై నివాసముంటున్న జనసమ్మర్ద ప్రదేశాలలో యాచకవృత్తిని కొనసాగిస్తున్నారు. ఈ వర్గాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న బిచ్చగాళ్లకు ఉపాధి, పునరావాసం కల్పించాలి.

● ఎన్.విజయసాయి, నల్గొండ

సమానత్వాన్ని స్వాగతిద్దాం

దేశం దారి మళ్లుతోంది. సహనాన్ని, సమానత్వాన్ని తుంగలో తొక్కుతోంది. ఆచారాలు, సాంప్రదాయాలు ఉద్ధరణ పేరుతో కొత్త పుంతలు తొక్కుతోంది. కుళ్లి గబ్బుకొడుతున్న అంధవిశ్వాసాలకు అత్తరులుపూస్తోంది. సమాజాన్ని చీకటి లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తోంది. మతకలహాలకు, కుల ఘర్షణలకు మార్గాలు వేస్తోంది. యాగాలకు, ప్రాపకాలు కల్పిస్తూ ప్రజలను ప్రలోభపరిచే ప్రయత్నాలు చేస్తోంది. మానవ సంక్షేమానికి మాసికలు వేస్తోంది. మూఢవిశ్వాసాలకు మెరుగులుదిద్దుతోంది. దీనితో మతశక్తులు విజృంభిస్తున్నాయి. మాఫియాల్లా సమాజంపై దాడులు ఆరంభించాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉంది. మతపరమైన ఆలోచనల నుండి మానవత్వంవైపు వారిని మరల్చాల్సి ఉంది.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

చిన్నతరహా పరిశ్రమలతోనే యువత భవిత

ఈదర శ్రీనివాసరెడ్డి

ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక సంపదతో 2025 నాటికి మనదేశం ప్రపంచంలోని అగ్రగామి ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా, జర్మనీ వంటిదేశాల సరసన చేరబోతోందనటంలో ఎటువంటి సందేహం లేదు. మన ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే ముఖ్యమైన రంగాలలో పారిశ్రామికరంగం ఒకటి. ఇందులో కూడా చిన్నమధ్యతరహా పరిశ్రమల పాత్రే ఎక్కువ. మన దేశ జిడిపిలో ఎనిమిది శాతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల వల్లే సమకూరు తోంది. మనదేశ ఉత్పత్తి రంగంలో 45శాతం వాటా ఎగుమతులలో 40 శాతం వాటా ఈ పరిశ్రమలదే. అయినా కూడా గత కొంత కాలంగా ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొన్న మన చిన్న, మధ్యతర హా పారిశ్రామిక రంగం ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోవటం విచారకరం.

దేశం మొత్తం మీద 3.6కోట్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు 8 కోట్లపై చిలుకు మందికి ఉపాధి కల్పిస్తూ, ఆరువేల పై చిలుకు వస్తువులను ఉత్పత్తి చేస్తూ మేకిన్ ఇండియాకు తమ వంతు చేయూ తనందిస్తున్నాయి. పేరుకు తగ్గట్టు ఇవి అభివృద్ధికి నోచుకోక చిన్న పరిశ్రమలుగానే కొన్ని మిగిలిపోతుంటే, ఎక్కువ శాతం ఖాయిలాపడి మూతపడుతున్నాయి. మేకిన్ ఇండియా విధానంలో వీటికి పెద్ద పీట వేసి వీటిని ప్రోత్సహించాల్సి ఉండగా, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 2016 నాటికి దేశ జిడిపిలోని వీటి వాటా ఎనిమిది నుంచి ఏడు శాతానికి దిగజారింది. పునరపి జననం, పునరపి మరణం అన్నట్టు ప్రతి ఏడాది కొత్తవి పట్టుకొస్తూనే ఉంటే అంతే సంఖ్యలో చాలా పరిశ్రమలు మూతపడుతున్నాయి. 2014-15 కాలంలో ఐదులక్షల పై చిలుకు పరిశ్రమలు ఖాయిలా పడ్డాయి. దీనికిముఖ్యకారణం అధికారికంగానడుస్తున్న మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకన్నా అనధికారికంగా నడుస్తున్న పరిశ్రమలే ఎక్కువ. 2014-15నుండి 2015-16మధ్యకాలంలో 18.7 శాతం కొత్త పరిశ్రమలు అధికారికంగా ఏర్పడగా, అనధికారికంగా 13 రెట్లు పరిశ్రమలు స్థాపించబడ్డాయి. వీటిల్లో కూడా మైక్రో సంస్థలే ఎక్కువ. ముఖ్యంగా మైక్రో సంస్థలను స్థాపించడానికి తక్కువ పెట్టుబడి ఎటువంటి భారీ యంత్రాలు అవసరం లేకపోవటం, తక్కువ మంది కార్మికుల అవసరం, ప్రభుత్వ నియంత్రణా సంస్థలు కూడా చూసి చూడనట్లు పోవడం వంటి వాటివల్ల వస్త్ర, ఆహార, పానీయాల ఉత్పత్తుల తయారీల రంగాల్లో ఇవి ఎక్కువగా స్థాపించబడుతున్నాయి. ఉత్పత్తి రంగంలో 45 శాతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల వాటా అని చెప్పుకుంటున్నా ఇందులో సింహభాగం మైక్రో పరిశ్రమలదే. ఈ మైక్రోసంస్థల వల్ల పారిశ్రామికరంగం సాంకేతికంగా ఎదగకపోగా అటు ఎక్కువమందికికూడా ఉపాధి కల్పించలేకపోతోంది. 2006-2007 నుండి 2015-16 మధ్యకాలంలో 81 మిలియన్ల కార్మికులు 117మిలియన్లయినా సగటున ప్రతిపరిశ్రమ ముగ్గురుకు అంతకన్నా తక్కువ మందికే ఉపాధి చూపుతోంది. ఎప్పటికి చిన్న పరిశ్రమలగానే మిగిలిపోకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పెద్ద పరిశ్రమలుగా అవతరించినప్పుడే వీటి నిజమైన లక్ష్యాలు నెరవేరతాయి. ఇందుకు యూరప్ దేశాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలే ఉదాహరణ. జర్మనీలో చిన్న, మధ్య, మైక్రో సంస్థలు 57 శాతం ఉత్పత్తిని అందిస్తుండగా వాటిలో 35 శాతం చిన్న, మధ్యతరహా పరిశ్రమలనుంచే జరుగుతోంది. ఉపాధిపరంగా చూసినా 79 శాతం ఉన్న మైక్రో సంస్థలు కేవలం 18 శాతం ఉపాధిని కల్పిస్తుండగా 13 శాతంఉన్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఉపాధిని కల్పిస్తున్నాయి. నార్వే, ఫిన్‌లాండ్, డెన్‌మార్క్ వంటి దేశాలలో కూడా మైక్రో సంస్థల కన్నా, చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఇదే తరహా అభివృద్ధిని కనపర్చుతున్నాయి. కాని మనదేశంలో మాత్రం పరిస్థితులు ఇందు కు విరుద్ధంగా ఉన్నాయి. 1948 నుంచి వివిధ ప్రభుత్వాలు వీటి అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టినా ఫలితం మాత్రం అంతంత మాత్రమే. 1999లో వీటి అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వశాఖ, 1990 లో చిన్నపరిశ్రమల అభివృద్ధికి బ్యాంక్ స్థాపన వంటివి ఏర్పడినా ఫలితాలు మాత్రం నేటికి నిరాశాజనకమే. వీటి అభివృద్ధికి ఎన్నో కమిటీలు, 2010లో ప్రధాన మంత్రి టాస్క్‌ఫోర్స్ వంటి అత్యున్నత నిపుణులతో ఏర్పాటు చేసిపలు సంస్కరణలు, మార్పులు సూచించినా ఏమాత్రం ప్రయోజనంలేదు. దీనికి ముఖ్యకారణాలు సులభంగా బ్యాంకుల నుంచి ప్రభుత్వ ఆర్థికసంస్థల నుంచి తగినంత రుణ సదుపాయం లభించకపోవడం ఒకకారణమైతే, తగినంత సాంకేతిక సహకారం, యంత్రాలు లభించకపోవడం మరోకారణం. పలురకాల వస్తువులు ఉత్పత్తి చేయడంవల్ల వీటి తయారీకి కావల్సిన రకరకాల సాంకేతిక సహాయం అందించడం కష్టంగా మారుతోంది. అన్ని రకాల పరిశ్రమలకు ఒకే రకమైన ట్యాక్స్ విధానం కార్మిక చట్టాలు అనుసరించడం కూడా వీటి ప్రగతికి అవరోధంగా మారుతోంది.

బడా పారిశ్రామికవేత్తలు అడగకముందే వాటి ఇంటి ముందు బారులు తీరి మరీ రుణాలు ఇచ్చే బ్యాంకులు మైక్రో, చిన్న పరిశ్రమలకొచ్చే సరికి మొఖం చాటేస్తున్నాయి. పేరుకు సిడ్బి, బిఎస్‌బి, ఎన్ఎస్ఐసి, వంటిఎన్నో సంస్థలున్నా వీటి అర్థంపర్థం లేని నిబంధనల వల్లఎంతోమంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, తెలివితేటలు, నైపుణ్యాలు ఉండి కేవలం ఆర్థిక వెసులుబాటులేక నిరాశతో పారిశ్రామికవేత్తలుగా మారాల్సిన వారు అరకొర జీతాలకు ఏదో ఒక ఉద్యోగంలో చేరి సరిపెట్టుకుంటున్నారు. ఇటువంటి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేవలం వారి అర్హత ప్రాజెక్టు రిపోర్టు ఆధారంగా రుణ సదుపాయం కలిగించగలిగితే వారి కాళ్ల మీద వారు నిలబడటమే కాక పది మందికి ఉపాధి చూపిన వారవుతారు. చిన్న పరిశ్రమలు ఎక్కువగా ఖాయిలాపడటానికి కేవలం బ్యాంకులు, ప్రభుత్వసంస్థలేకాదు యాజమానులు కూడా బాధ్యత వహించక తప్పదు. పరిశ్రమ స్థాపించిన వారి అనుభవం లేమి, పరిశ్రమను తిరిగి గాడిలో పెట్టడానికి ఆర్థికస్తోమత లేకపోవడం, తొలి నుంచే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోలేకపోవడం, బ్యాంకు రుణాలకు తగిన హామీలు చూపించలేకపోవడం వంటి అనేక సమస్యల వల్లఒకసారి మూతపడితే మళ్లీ కోలుకోలేకపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు దేశంలోకి చొరబడడంతో వినియోగదారుని కోరికలు, అవసరాలు కూడా మారుతున్నాయి. వాటికి తగ్గట్టు కార్పొరేట్ సంస్థలు కొత్తకొత్త ఉత్పత్తులు తయారు చేస్తున్నాయి. కాని మన చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తాము ఉత్పత్తి చేసే వస్తువులను అభివృద్ధిపరచడానికి తగినంత పరిశోధనా సదుపాయాలు లేక వాటిని సమకూర్చుకోవడానికి తగిన ఆర్థిక వనరులు అందుబాటులేక మార్కెట్లోని డిమాండ్‌ను అందుకోలేక వెనుకబడిపోతున్నాయి. ఈ సమస్యలన్నిటికిపరిష్కారంచూపుతూ 'మేకిన్‌ఇండియా'లో భాగంగా 2022 నాటికి చిన్న, మధ్యతరహా పరిశ్రమల వల్ల జి.డి.పిలో 25 శాతం వాటా సాధించడానికి ఎన్నో ఉపశమన చర్యలు చేపట్టింది. రూ. 10వేల కోట్లతో వ్యవస్థీకృత మూలధనాన్ని ఏర్పాటు చేసి ప్రతి జిల్లాస్థాయిలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించనున్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు రెండు రకాలు. ఒకటి ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలు, రెండు సేవా ఆధారిత పరిశ్రమలు. ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలకు రూ. 10కోట్ల వరకు సేవా ఆధారిత సంస్థలకు రూ. 15 కోట్ల వరకు ఆర్థికసహాయం అందించడానికి వీటి నిర్వచనాన్నే మార్చి ఎక్కువ మొత్తంలో రుణసదుపాయం కల్పిస్తున్నారు. చిన్న పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులను ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థలు తప్పనిసరిగా (20 శాతం)కొనుగోలు చేయాలని 2015 నుండినిబంధన విధించారు. 2014-15లో 55 జాతీయ, 351 రాష్ట్రస్థాయి చిన్న, పరిశ్ర మల ఉత్పత్తి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో సైతం తమవస్తువులను అమ్ముకోవడానికి నూతన ఈ-వాణిజ్య విధానాన్ని జాతీయచిన్నతరహా పరిశ్రమల సమాఖ్యద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరిశ్రమలను మరింత అభివృద్ధి పరచడానికి క్లస్టర్లు విభజించి ఒక్కొక్క క్లస్టర్లోని పరిశ్రమలకు వాటి అవసరాలకు తగ్గట్టు ఎగుమతులను పెంచడం, మానవ వనరుల నైపుణ్యాలను పెంచడం, స్తోమతను పెంచడం, మౌలిక వసతులను అభివృద్ధిపరచడం వంటి కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నారు. దేశవ్యాప్తంగా 848 క్లస్టర్లను స్థాపించి వాటి అభివృద్ధికి 41కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో స్థాపించే పరిశ్రమలకు 25 లక్షలు, సేవా రంగంలోని పరిశ్రమలకు 10లక్షల రూపాయలు రుణంగా అందిస్తారు. ఇందులో గ్రామీణ ప్రాంత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 25 శాతం సబ్సిడీ, పట్టణ ప్రాంత పారిశ్రామికవేత్తలకు 15 శాతం సబ్సిడీగా లభిస్తుంది. మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ట్రైనింగ్ సెంటర్లను కూడా స్థాపించి పరిశ్రమల కవసరమయ్యే అధునాతన యంత్రాలుపరికరాలపై తర్ఫీదునిస్తోంది. 2014-15 సంవత్సరంలో 5.2లక్షలమంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. అయితే మేకిన్ ఇండియా నినాదాన్ని నిజం చేయాలంటే ఇవి మాత్రమే సరిపోదు. కళాశాలస్థాయి నుంచే యువతను పరిశ్రమల స్థాపన దిశగా ప్రోత్సహించాలి. కాని ఆ దశలో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం లోపించడం, తగిన ఆర్థిక వనరులు లేకపోవడం తగిన ఆచరణాత్మక నైపుణ్యాలు కొరవడటం వంటి కారణాలవల్ల వారు పరిశ్రమల స్థాపనకు ముందుకు రాలేకపోతున్నారు. ముఖ్యంగా చాలా మంది యువతకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలపై అవగాహన లేదు. ప్రతికళాశాలకు వెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత జిల్లా చిన్నతరహా పరిశ్రమల సమాఖ్య తీసుకోవాలి. ఒకసారి అవగాహన కల్పించిన తర్వాత బ్యాంకులనుంచి రుణాలు ప్రభుత్వ నియంత్రణా సంస్థ నుంచి అనుమతులు వంటి వాటి కోసం యువతను పదే పదే కాళ్లరిగేలా తిప్పుకోకుండా ఒక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసి త్వరితగతిన అనుమతులు లభించేలా చూస్తే ఎంతో మంది యువత తమ కాళ్లమీద తామునిలబడతారు.

మేకిన్ ఇండియా నిజం చేయడానికి ఐదుఅంచెల ప్రణాళిక అవసరంఎంతైనాఉంది. ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ జిల్లా అవసరాలకనుగుణంగా పరిశ్రమలను గుర్తించాలి. ఆ జిల్లాలోని కళాశాలల్లోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలనుకుంటున్న యువతను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయాలి. వీరు గుర్తించిన పరిశ్రమల గురించి అవగాహన కల్పించి, గ్రూపులుగా విభజించాలి. ప్రతి గ్రూపుకు ఆ పరిశ్రమకు తగ్గనైపుణ్యాలను కల్పించడానికి తగిన శిక్షణ ఇవ్వాలి. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ సమన్వయ ఏజెన్సీల ద్వారా అన్ని అనుమతులు బ్యాంకు రుణాలు లభించేలా చూడాలి. చిత్తశుద్ధితో మన ప్రభుత్వాలు ఈ ప్రణాళికలను అమలు పరచగలిగితే ఎంతోమందికి ఉపాధికల్పించినవారమవుతాం. మంగళయాన్, చంద్రయాన్‌లో ప్రయోగించిన ఇస్రో శాటిలైట్లల్లో వాడే పరికరాల్లో పది పరికరాలు చిన్నతరహా పరిశ్రమలు తయారు చేసినవే. మన యువత నైపుణ్యాలను అభివృద్ధి పరిస్తే ఇంకెన్నో నూతన ఉత్పత్తులు తయారీకి ముందుకొస్తారనడంలో సందేహం లేదు. ❐

(రచయిత: ప్రిన్సిపాల్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం)

మైనారిటీ విద్యార్థులు లేని కస్తూర్బా విద్యాలయాలు

జలీల్‌ఖాన్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలు, హాస్టళ్లలో ముస్లింలు, క్రిస్టియన్, సిక్కులు, పార్శీలు, బౌద్ధులు, జైనులు చదువుకోవాల్సి ఉండగా ప్రచారం లేకపోవడం కొంతమందికే పరిమితమవుతున్నాయి. ఉదాహరణకు కస్తూర్బా మైనారిటీ బాలికల విద్యాలయాలు రాష్ట్ర వ్యాప్తంగా 18 విద్యాలయాలను సర్వశిక్షా అభియాన్ 2007 సంవత్సరంలో ఏర్పాటు చేసింది. ఆయా విద్యాలయాలను పరిశీలించగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని విద్యాలయల్లో చీరాల, పొదిలి, కదిరి, నరసరావుపేట, చిలకలూరిపేట, హిందూపురంలలో సర్వశిక్షా అభియాన్ నిబంధనల ప్రకారం ప్రతి విద్యాలయంలో 75 శాతం ముస్లిం బాలికలు, 25 శాతం ఇతర వర్గాలను విద్యార్థులను చేర్పించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 18 విద్యాలయాల్ల మైనారిటీ వర్గాల విద్యార్థులు 10 శాతం కూడా లేకపోవడం ఆశ్చర్యం. కాని ప్రభుత్వ రికార్డులలో మైనారిటీ బాలికల విద్యాలయాలు మైనారిటీ విద్యార్థులు ఉన్నారని సర్వశిక్షా అభియాన్ ప్రతి విద్యాలయానికి (మైనారిటీ) ప్రతి సంవత్సరం 50 లక్షల నుండి 60 లక్షలు బడ్జెట్ కేటాయిస్తుంది. మైనారిటీ వర్గాలు కాకుండా ఇతర వర్గాలు ఈ ప్రయోజనాలు లబ్ధి పొందుతున్నారు. ప్రచారం లేని కస్తూర్బా మైనారిటీబాలికల విద్యాలయాలు ముఖ్యంగా జిల్లా యంత్రాంగం ముస్లింలు అత్యధిక జనాభా కలిగిన ప్రాంతాలలో సదస్సులను ఏర్పాటు చేసి కస్తూర్బా విద్యాలయాల వల్ల మైనారిటీ వర్గాల కుటుంబాలకు కలిగే ప్రయోజనాలు వివరించాల్సి ఉంది. అలాగే మైనారిటీ విద్యార్థులను చేర్పించే బాధ్యత జిల్లా యంత్రాంగానికి ఉంది. మైనారిటీ జూనియర్ కళాశాలలు (బాలురు) గుంటూరు, కర్నూలు, మైనారిటీ జూనియర్ కళాశాలలు (బాలికలు) వాయల్పాడు (చిత్తూరుజిల్లా) మైనారిటీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి ఎ.పి.ఆర్.జె.సి సెట్‌రాయల్సిన అవసరం లేదు. పదో తరగతిలో మార్కులు ఆధారంగా వీటిలో ప్రవేశం కల్పిస్తారు. అంతేకాదు ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లకు 2016-17 సంవత్సరానికి 55 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఇచ్చిన సమాచారానికి పాలకులు చేసే ప్రకటనలకు పొంతన ఉండటం లేదు. ఈ విద్యాసంవత్సరంలో మైనారిటీ వర్గాలు కలిగి 25 వేల నుండి 30 వేలు ముస్లిం జనాభా ఉన్న నియోజకవర్గంలో 2.50 వేలు నుండి లక్షల జనాభా కలిగిన నియోజకవర్గాల్లో నాలుగు వరకు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

డ్రాప్ అవుట్స్ సంఖ్యపరంగా తగ్గుతున్నా ఇంకా ఎక్కువగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రీ ప్రైమరీ పాఠశాలల గ్రామాల్లోని స్కూళ్లను అనుసంధానం చేయాలి. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఉర్దూ స్కూళ్లను రద్దు చేశారు. మరికొన్ని ఉర్దూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉంది. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఉర్దూ పాఠశాలలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఉర్దూభాషపట్ల విద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది కర్నూలులో జాతీయ ఉర్దూ విశ్వ విద్యాయం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి ఏడాది పూర్తవుతున్నా నేటికీ అమలు చేయలేదు. తెలుగుదేశం పార్టీలో అనేక మైనారిటీ వర్గాలు ఉన్నప్పటికీ ఎ.పి.పి.ఎస్.సిలో ఉర్దూ భాషను పూర్తిగా తొలగించారు. రాష్ట్రంలో మైనారిటీ వర్గాలున్న ప్రాంతాలలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మైనారిటీల్లో పేదరికాన్ని తొలగించడానికి కార్పొరేషన్ అనేక పథకాలను అమలు చేయాలి. దుకాన్ ఔర్ మకాన్, ఆదరణ, రోష్ని తదితరరుణాలు కార్పొరేషన్ ఇచ్చేందుకు శ్రద్ధతీసుకోవాలి. ముఖ్యంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరచి మైనారిటీ పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నిరుద్యోగ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. మైనారిటీల్లో పేదరికానికి నిరుద్యోగం ప్రధాన కారణం. నిరుద్యోగ విద్య వసతులకు స్వయం ఉపాధి కోసం లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వాలి. బ్యాంక్‌రుణాలలో 50 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ అందించాలి. మైనారిటీల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాల లను ప్రారంభించాలి. ముఖ్యంగా మైనారిటీ వర్గాల జనాభా అత్యధికంగా గల ప్రాంతాలలో బడిబాట, అంగన్‌వాడీ, గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో మైనారిటీ విద్యార్థులను చేర్పించాలి. జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలి. బడిబాట తరహాలో మైనారిటీల విద్యకు సంబంధించిన వివిధ పథకాలలో మైనారిటీ విద్యార్థులను ప్రోత్సహించాలి.

మైనారిటీల విద్యలో ముస్లింలు వెనుకంజ

దేశంలోని మైనారిటీలలో విద్యాపరంగా ముస్లింలే వెనుకంజలో ఉన్నారని ఒక స్వచ్ఛంద సంస్థ సర్వే తెలియచేసింది. ఈ సమస్యను అధిగమించడానికి మూడంచెల విధానాన్ని ప్రతిపాదించింది. కేంద్రీయ విద్యాలయాలు, సామాజిక కళాశాలలు, జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ముస్లింల విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ తరహాలో పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించింది. అయితే మైనారిటీలను విద్యాపరంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కేద్ర ముస్లిం మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ముక్తార్ అబ్బాస్ తెలిపారు. ప్రస్తుతం నివేదికను అధ్యయనం చేస్తున్నామనీ, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ముస్లింల విద్యపైప్రత్యేక దృష్టిసారించనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 29వ మౌలానా ఆజాద్ ఎడ్యుకే షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్జల్ అమానుల్లా సమన్వయకర్తగా 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ సర్వేలో ముస్లింలు విద్యాపరంగా అత్యధికంగా వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు.

2011జనాభా లెక్కల ప్రకారం ముస్లింల సగటు అక్షరాస్యత శాతం 68.53 ఉంది. జాతీయసగటు 72.98తో పోల్చుకుంటే తక్కువగా నమోదైంది. పాఠశాలల్లో చేరే విద్యార్థులు సంఖ్యగా జాతీయ సగటు 83శాతం ఉండగా, ముస్లింలు 74 శాతం మందే చేరుతున్నారని పేర్కొంది. ఈసమస్య పరిష్కారానికి జాతీయసంస్థలను విశ్వవిద్యాలయాల నుంచి వేరు చేసి మైనారిటీలు అధికంగా ఉండే జిల్లాలకు విస్తరించాలని సూచించింది. మొత్తం 211 కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మైనార్టీల కోసం ఏర్పాటు చేయాలని ఈపాఠశాలలకు భవనాలు, గ్రంథాలయం, ప్రయోగశాల, తదితర వసతులు ఉండేలా చూడాలని సూచించింది. ❐



వార్తల్లోని వ్యక్తి

మీరిప్పుడు ఏ పార్టీ?

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

రాను రాను మన దేశ రాజకీయాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలోని రాజకీయాలు చిత్ర విచిత్రంగా మారిపోతున్నాయి! ఎవరు ఎప్పుడు ఏపార్టీలో వుంటారో ఆయనకే తెలియదు! ఈ పార్టీ మార్పిడి వ్యాధి మన దేశంలో 1967నుంచి తీవ్రమైనది. అప్పుడే హర్యానా రాష్ట్రంలో 'అయా రామ్, గయారామ్' అవిర్భవించాడు! అంటే, మరేమిలేదు. ఒక పార్టీ ఫిరాయింపుదారు ఉదయం తన పార్టీ నుంచి మరో పార్టీలోకి మారి, సాయంత్రానికి కల్లా తిరిగి పాత పార్టీలోకి ఫిరాయించాడు. అందువల్ల, అతడిని కొత్త పార్టీవారు 'ఆయారామ్, గయారామ్' అన్నారు. అంటే 'వచ్చాడు, తిరిగివెళ్లి పోయాడు' అని తాత్పర్యం. అంటే 'ఆయా, 'కు, గయా'కు మధ్య ఆయనకు అటూ, ఇటూ కూడా పెద్ద 'బేరమే'.

రాజీవ్‌గాంధీ ప్రశ్న

ఈ బేరసారాల వ్యాపారం మన రాజకీయ రంగంలో 1980 దశకానికి బాగా పెరిగిపోయింది. అందువల్లనే, 1986లో ప్రధాని రాజీవ్‌గాంధీ లోక్‌సభలో ఒక సభ్యుని వుద్దేశించి, 'మీరిప్పుడు ఏ పార్టీలో వున్నారు?' అని ప్రశ్నించారు. ఈ 'రాజకీయ స్తంభాలాట' ఇటీవల మన రాష్ట్రంలో మరీ పెచ్చుమిరింది. 19వ శతాబ్ధిలో బ్రిటిష్ లిబరల్‌పార్టీ నుంచి కన్సర్వేటివ్ పార్టీలోకి మారిపోయినపుడు పెద్ద సంచలనమే చెలరేగింది. అదేదో పెద్ద విస్ఫోటంగా, ప్రళయంగా బ్రిటిష్ పార్లమెంటరీ ప్రజాస్వామికవాదులు భావించారు. కాని, మన రాష్ట్రంలో ఇటీవల పార్టీలు మార్చడం మరీ వేగంగా, చొక్కానో ప్యాంటునో మార్చినంత తేలిగ్గా మార్చివేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ ఎల్లుండి బుధవారం నాడు జరిగే నంద్యాల ఉప ఎన్నికే! ఎన్ని వింతలు! ఎన్ని విచిత్రాలు! ఎంత గందరగోళం! ఎంత గజిబిజి! అ నియోజకవర్గం ఓటరుకు ఈ గందరగోళం అర్థమౌతుందేమో కాని, వెలుపలివారికి తలలు బద్దలు కొట్టుకున్నా, ఆ పార్టీల మార్పిడి ప్రహసనం అర్థం కాదు. తమ్ముడు ఒక పార్టీలోకి ఫిరాయిస్తే, అన్న దానికి వ్యతిరేక పార్టీలోకి జంప్! తనలో తనకు టిక్కెట్ రాకపోతే, టిక్కెట్ యిస్తాన్న పార్టీలోకి గంతు! లేదా, 2019ఎన్నికలలో కోరిన నియోజకవర్గం టిక్కెట్టు యిస్తామంటే, ఆ పార్టీలో చేరడమే! ఇక, సిద్ధాంత రాద్ధాంతాలెందుకు? ఇక, ఏ గోరంత విషయాన్ని అయినా, కొండంత చేసి రాద్ధాంతం చేస్తున్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఒక సినీ హీరో ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పార్టీ అభ్యర్థి కోసం ప్రచారం చేసి, అలసిపోయి. హోటల్‌కు విశ్రాంతి కోసం వెడుతుంటే, తనపై విరుచుకుపడిన ఒక వీరాభిమానిని చెంపపై కొడితే, ఎంత రాద్ధాంతం! సోషల్ మీడియాలో రెండు పార్టీల ప్రతినిధుల మధ్య ఎంత చర్చ! ఏమిరచ్చ! ఆయన తన అభిమానిని చెంపపై కొడితే, వీరికెందుకు బాధ? అదే రాజకీయం. ఆ అబిమాని ఓటు తమకు వస్తుందేమో! మొత్తం మీద నంద్యాల ఉప ఎన్నిక ఇటీవల ఏ ఉప ఎన్నిక కలిగించినంత ఆసక్తి, ఉత క్ంఠ, వినోదం కూడా సృష్టిస్తున్నది.

జనరల్ ఎన్నికైతే చాలా నియోజకవర్గాలు ఉంటాయి. కాబట్టి, ఎ ఒక్క నియోజకవర్గ వర్గంపైన ఇంత కేంద్రీకరణ ఉండటానికి అవకాశం లేదు. ఉప ఎన్నిక ఆ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాబట్టి, ప్రత్యర్థి పార్టీలన్ని దానిపైనే తమ యావచ్ఛక్తియుక్తులను, అన్ని రకాల 'వనరులను' కేంద్రీకరిస్తాయి. కాగా, ఒక ఉప ఎన్నిక ఫలితం ఇంకా రెండేళ్లకు కాని దాని జనరల్ ఎన్నికలకు ముందస్తు సూచిక అని కొందరు అంటున్నారు. అది పొరపాటు. ఉప ఎన్నికలలో ఏ పార్టీ గెలిచినా, ఆ గెలుపు భవిష్యత్తుకు సూచిక కాబోదు. జనరల్ ఎన్నికలే, ఉప ఎన్నిక కేవలం స్థానిక పరిస్థితులకు, వ్యక్తులకే పరిమితం. ఎన్నికల ప్రచారంలో ఎంత ఆవేశకావేషాలు ప్రదర్శించినా, ఎన్నికను ప్రశాంతంగా జరుపుకుంటే, అది మన ప్రజాస్వామ్య పరిణతికి గీటురాయి కాగలదు. ❐

ముగిసిన సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం

కాపులు, మైనార్టీలు, మహిళలతో ప్రత్యేక సమావేశాలు

వైఎస్సార్సీ అధినేత జగన్, అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిలపై అవినీతి ఆరోపణలు





ఆదివారం నంద్యాలలో బలిజసంఘీయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కర్నూలు, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచార నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం నంద్యాల నియోజకవర్గంలో ప్రారంభించిన ఎన్నికల ప్రచార రోడ్‌షోలు, బహిరంగ సభలు ఆదివారం మధ్యాహ్నం ముగిశాయి.

మొదటిరోజు నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంనుంచి ప్రారంభిం చిన రోడ్‌షో ప్రచారయాత్ర నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌వద్ద రాత్రి ముగిసింది. ప్రచార యాత్ర ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి బస చేసేందుకు సౌజన్య కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ భోజన విరామం అనంతరం ముఖ్యమంత్రి అర్ధరాత్రి వరకు మంత్రులు, ముఖ్య నాయకులతో నంద్యాల ఉపఎన్నికలపై సమాలోచనలు చేశారు. ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీసాధించేదిశగా సర్వశక్తులు ఒడ్డి పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రత్యర్థి వైఎస్సార్సీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా కసిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉప ఎన్నిక జరిగే రోజు సైతం ప్రణాళిక బద్ధంగా బూత్‌ల వారీగా కార్యకర్తలు ఓటింగ్ శాతం పెంచేందుకు పాటుపడాలన్నారు. ప్రతి కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించి తెలు గుదేశం పార్టీకి అత్యధిక స్థాయిలో ఓట్లు పడేలా పట్టణం, గ్రామస్థాయిలో ప్రజలను అవగాహన పరచాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు వివరించి తద్వారా అత్యధిక మెజార్టీ సాధించేందుకు చర్యలు చేప ట్టాలన్నారు. నంద్యాల ఉపఎన్నిక రాష్ట్రంలోనే ప్రతిష్టా త్మకంగా మారిందని, ఎవరు నిర్లక్ష్యం వహిం చకుండా కష్టపడి సైనికుల్లా పనిచేయాల న్నారు. నంద్యాల విజయం రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీకి వణుకు పుట్టించాలన్నారు. కాగా చంద్ర బాబు నాయుడు రెండురోజుల పాటు నంద్యాల నియోజకవర్గంలో తిష్టవేసి పార్టీశ్రేణుల్లో, నాయ కుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ముఖ్యమంత్రి తనఎన్నికల పర్యటనలో ప్రధానంగా నియోజక వర్గంలో అత్యధిక ఓటర్లలైన ముస్లింమైనార్టీలు, బలిజ సంఘీయులు, మహిళలపై దృష్టిసారించి ఆదిశగా విజయం సాధించేం దుకు అడుగులు వేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్ధేశంచేశారు. నంద్యాల ఓటర్లలో అధికశాతమున్న మూడుసామాజిక వర్గాలపై దృష్టిసారించి ముఖ్యమంత్రి తన చాణక్యతను చాటుకున్నారు.

అలాగే సిఎం తన ప్రచారంలో వైఎస్సార్సీ అధినేత జగన్‌పైనా, అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలతో విరుచుకుపడ్డారు. ఒకవైపు జగన్ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లి వచ్చారని, ఆయనకు మద్దతు ఇస్తున్న వారు కూడ భవిష్యత్‌లో జైలుకు వెళ్లే పరిస్థితి ఉంటుందన్నారు. నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి అక్రమభాగోతాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని, ప్రధానంగా ముగ్గురు యువతుల అనుమా నాస్పద మృతి కేసును తిరగదోడతామని, బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. అలాగే మైక్రో ఫైనాన్స్‌ల పేరుతో పేదల అవసరాలను, అమా యకత్వాన్ని ఆసరా చేసుకొని వ్యాపారం చేస్తున్న వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. శిల్పా సహకార్ ద్వారా కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తూ ప్రజలను ఉద్ధరిస్తున్నట్లుగా శిల్పాకుటుంబం మాట్లాడుతుందన్నారు. అవకాశావాద రాజకీయాలకు శిల్పాకుటుంబం చిరునామా అన్నారు. రెండురోజుల ఎన్నికల ప్రచార సభను ముగించుకొని ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఆ సమయంలో కూడ మరోసారి మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, భూమా అఖిల ప్రియ, మాజీమంత్రి కెఇ ప్రభాకర్‌లకు గెలుపుపై అనుసరించాల్సిన ప్రత్యేక వ్యూహాన్ని సిఎం వారికి తెలిపినట్లు సమాచారం.

ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరయాదవ్, కెడిసిసి బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా సంస్థలతోనే సమాజానికి మేలు: రోశయ్య

నరసరావుపేట,(గుంటూరుజిల్లా) ఆగస్టు20 ప్రభాత వార్త : సేవా సంస్థలతోనే సమాజ మనుగడ కొనసాగడంతో పాటు సమాజంలో ఉన్నవారికి మేలు జరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలో గుంటూరు జిల్లా వాసవి సేవాసమితుల సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొణిజేటి రోశయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చీతిరాల గురుపెద్దన్న అధ్యక్షతన విజయ్ కళ్యాణ మండపంలో జరిగిన సభలో కొణిజేటి రోశయ్య మాట్లాడారు. సేవకు రాజకీయాలు, మతాలు అతీతమని తెలిపారు. సేవా సంస్థల్లో ఉన్న సభ్యులు ఆ భావంతోనే పని చేయాలన్నారు. అవసరమైన వారికి చేయూతను ఇస్తే వాసవి అమ్మవారి చల్లని దీవెనలు ఉంటాయన్నారు. రాజకీయ పార్టీలకు పరిమితులు ఉంటాయని, స్వచ్ఛంధ సంస్థలకు అటువంటి హద్దులు లేవని తెలిపారు. 1975లోనే ఆర్యవైశ్య సమస్యల పరిష్కారం కోసం మహాసభను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆర్యవైశ్య మహాసభను రెండు సంవత్సరాలు పాటు నిర్వహించడానికి తలప్రాణం తోకకు వచ్చిందని, సేవా సంస్థలను నిర్వహించడం అంత సులభం కాదని పేర్కొన్నారు. నరసరావుపేట ప్రాంతంతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తనకు ఆరోగ్యం బాగలేకున్నా, వయస్సు సహకరించకున్నా నరసరావుపేట అనగానే ఉత్సాహం వస్తుందన్నారు. గవర్నర్ బాధ్యతలు, పార్లమెంట్ బాధ్యతలు నిర్వహించిన కారణంగా చాలా సంవత్సరాలు ఇటు రాలేకపోయానని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు సమాజ సేవే లక్ష్యంగా ముందుకు నడవాలని కొణిజేటి రోశయ్య పిలుపునిచ్చారు.



ఆదివారం నరసరావుపేటలో మాట్లాడుతున్న తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య

సభలో కొణిజేటి రోశయ్య చమత్కార సంభాషణ: మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వయస్సు పెరిగినా, ఆరోగ్యం సహకరించకున్నా మాటల్లో చమత్కారం, తన ప్రసంగంలో వ్యంగ్యం ఎంతమాత్రం తగ్గలేదని, అదే వాడివేడి ఉందని నిరూపించారు. సభలో కుర్చీపై ఆశీనుడై ప్రసంగించిన ఆయన తన ఆరోగ్యంపైన, వయస్సు పైన జోకులు వేశారు. సభకు హాజరైనవారు, సభలో సీట్లు లేక నిల్చున్నవారికి నమస్కారం అంటూ సంభాషణ ప్రారంభించారు. వయస్సు బాగా పెరుగుతుందని, తగ్గించే అవకాశం లేకుండా పోతుందని మాట్లాడారు. ఆగ్రహించకుండా అన్ని తెలిసిన విషయాలు చెప్పినా అనుగ్రహించాలంటూ చమత్కరించారు.

సేవాసంస్థలను నడపడం అంత సులువు కాదని, ఆర్యవైశ్య సంఘం స్థాపించిన నాటినుండి తనకు కలిగిన అనుభవాలను వ్యంగ్య రూపంలో మాట్లాడారు. సభలో వాసవి సేవాస మితుల నూతన కార్యవర్గ సభ్యులతో పాటు ప్రముఖులు పి.వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కోటేశ్వ రరావు, కాకుమాను పెదపేరిరెడ్డి, నాగసరపు సుబ్బరాయగుప్తా, దేవకి వెంకటేశ్వర్లు, బి.హైమా వతి యల్లారావు, ఎంఆర్‌కె మూర్తి, వనమా సుబ్బారావు, ఊరా భాస్కరరావు, కె.పి.రంగారావు, బొగ్గరపు బ్రహ్మానందం, కె.లక్ష్మిపూర్ణచంద్రరావు, పి.రమేష్, కె.ప్రదీప్‌కుమార్, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో వర్షం



తిరుమల,ఆగస్టు 20 ప్రభాతవార్త: అల్పపీడనప్రభావంతో వాతావరణంలో మార్పువచ్చి తిరుమలలో ఆదివారం మధ్యాహ్నం జోరున వర్షంకురిసింది. ఉదయంనుంచి కొంత మేఘావృతమై ఆకాశం చల్లటి వాతావరణం వున్నా మధ్యాహ్నం అర్ధగంట జోరుగా కురిసింది. కురిసిన జోరువానతో తిరు మలలో పూర్తిగా వాతావరణం చల్లబడింది. ఆలయం ముందు, రోడ్లపై, సిఆర్‌వో కార్యాలయం సమీపం, ఆర్టీసి బస్టాండు ప్రాంతాల్లోవర్షపునీరు ప్రవహించింది. వాతావరణం పూర్తిగాచల్లబడి చల్లటిగాలులువీస్తున్నాయి.

శ్రీవారి దర్శనానికి 12గంటలు

తిరుమల, ఆగస్టు 20 ప్రభాతవార్త: ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామివారికి మొక్కులు తీర్చుకునేందుకు భారీగా భక్తులు తిరుమలకు చేరుకున్నారు. స్వామివారి దర్శనార్థం పెద్దస ఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకోవడంతో ఆదివారం సాయంత్రం వైకుంంఠం-2లోని 31కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి స్వామివారి దర్శనానికి 12గంటలు సమయం కేటాయించారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 64,433వేలమంది భక్తులు స్వామివారిని మహాలఘుదర్శనంలో దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆదివారం హుండీ లెక్కింపుల్లో 3.74కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

గోదాములకు నాబార్డు రుణం

హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో గోదాముల నిర్మాణానికి వ్యసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు (నాబార్డు) రుణాన్ని సమకూర్చేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో గిడ్డంగుల నిర్మాణానికి 360 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక సౌకర్యాలతో తగిన స్థాయిలో గిడ్డంగులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక లను రూపొందించింది. రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో తగిన ధరలు పలికేంత వరకూ నిల్వ చేసుకునేందుకు తగినస్థాయిలో సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండించిన పంటను వచ్చిన కాడికి తెగనమ్ముకోవాల్సిన దుస్థితి కలుగుతోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 6.01లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉన్నాయి. ప్రస్తుత వ్యవసాయ ఉత్పత్తుల నిల్వసామర్థ్యాన్ని రెండింతలు పెంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. భవిష్యత్‌లో 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్థాయికి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకొన్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసుకునే వెసులుబాటు కల్పించే ధ్యేయంతో గోదాముల నిర్మాణాన్ని చేపట్టనుంది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో రెండు శాతం వృద్ధి సాధించేందుకు ఇక్రిశాట్ సహకారంతో వ్యవసాయరంగ మిషన్ సేవలను ప్రభుత్వం వినియోగించుకునాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిర్మించే ఈ గిడ్డంగులు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర లభించేందుకు, సరైన రీతిలో మార్కెటింగ్ జరిగేందుకు, నిల్వచేసుకునేందుకు, వృధా, నష్టాలను తగ్గించేందుకు అవకాశాలు కలుగనున్నాయి. ఇందుకుగాను నాబార్డ్‌ద్వారా రుణ సౌకర్యాన్ని పొంది తద్వారా రాష్ట్రంలో గిడ్డంగులను నిర్మించాలని ప్రభుత్వం అందుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా నిధులను కూడా అందించినట్లు అధికారులు చెబుతున్నారు.

వ్యవసాయ ఉత్పత్తులతోపాటు, విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వం అనుమతించిన ఇతర వస్తువులను నిల్వచేయడం, రవాణా చేయడం వంటి పనులకు గోదాముల నిర్మాణం అత్యావశ్య కమని ప్రభుత్వం గుర్తించింది. అంతేకాకుండా సుగంధద్రవ్యాలు, సముద్రపు ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లు తదితర వాటిని సైతం నిల్వ ఉంచేలా శీతలీకరణ గోదాములను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

లోకం సుభిక్షంగా ఉండాలి

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,ఆగస్టు 20 ప్రభాతవార్త: రెండురాష్ట్రాల్లోని తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, లోకం సుభిక్షంగాఉండాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు పలువురుప్రముఖులు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆదివారం ఉదయం అడిషనల్ డిజి కౌముది, తెలంగాణాచీఫ్ కొప్పుల ఈశ్వర్, వినుకొండ ఎమ్మెల్యే అంజనేయులు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వీరంతా కుటుంబసభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ కోదండరామారావు వీరికి శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

కరవు కోరల్లో ఉదయగిరి

-పంటలకు నోచుకోని గ్రామాలు - తగ్గిన పాడి

-నిరుపయోగంగా గండిపాళెం ప్రాజెక్టు

-ఆశలన్నీ ఆరెండు ప్రాజెక్టులపైనే

నెల్లూరు (ఆత్మకూరు,) ఆగస్టు20 ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో కరువు రక్కసి కరాళనృత్యం కొనసాగుతోంది. నియోజకవర్గంలో పరిశీలిస్తే గత ఐదేళ్ళుగా వర్షాభావ పరిస్థితి నెలకొంది. కనీస వర్షపాతం కూడా నమోదు కావడం లేదు. సాగునీటిని అందించేందుకు ఒక గండిపాళెం ప్రాజెక్టు ఉండగా అదికాస్తా చుక్కనీరు లేకుండా దర్శనమిస్తోంది. పలు ప్రాజెక్టులు శంకుస్థాపనలకే పరిమితమై ఉన్నాయి. చెరువులకు చుక్క నీరు చేరే పరిస్థితి లేదు. అసలే మెట్ట ప్రాంతం, ఆపై వర్షాభావం కావడంతో గత ఏడాది పైర్లు సాగుకు నోచుకొనక బీళ్ళుగా దర్శనమిచ్చాయి. ప్రధానంగా ఉదయగిరి, వరికుంటపాడు, సీతారామపురం, దుత్తలూరు, వింజమూరు మండలాల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. సీతారామపురం, దుత్తలూరు, వింజమూరు మండలాల్లో రెండేళ్ళ క్రితం కురిసిన వర్షాలకు కొంతమేరకు ఉపశమనం లభించగా మిగతా మండలాల్లో అదీలేదు. ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం మండలాల్లో "ప్రభాతవార్త" పరిశీలించగా కరువు కొనసాగుతూనేఉంది. ఈదపా కూడా వర్షం లేక చెరువులకు నీరు రాక పొలాలు బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి. పంటలు పండక అనేకమంది పాడిని నమ్ముకొని జీవనం చేయసాగారు. కానీ మేతానీరు లేని మూగజీవాల వ్యధతో పశువులను తెగనమ్ముకుంటున్నారు. జీవనాధారం కరువై అనేకమంంది ఇతరప్రాంతాలకు వలసలు వెళ్ళారు. గొర్రెలను మేతా, నీటి కోసం డెల్టా ఏరియాకు మంద తోలుకెళ్ళి ఇటీవల చిరుఝల్లులు పడడంతో తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారు. కానీ వర్షం ఆశించినమేరకు కురవనందున మూగజీవాల పెంపకం కష్టతరంగా మారిందని చెబుతున్నారు. ఉదయగిరి మండలం గండిపాళెంలో గతంలో ఈప్రాంతంలోని వివిద గ్రామాలకు చెందిన 16000 ఎకరాలకు సాగునీరందించేలా ప్రాజెక్టు నిర్మించగా వర్షాభావం వలన గత ఐదేళ్ళుగా ఆ జలాశయానికి నీరు చేరలేదు. దాంతో జలాశయం ఎండిపోయి గేట్లు చుక్కనీటితో లేకుండా ఉన్నాయి. ఈప్రాజెక్టు కుడి, ఎడమ కాలువ క్రింద ఉదయగిరి, వరికుంటపాడు మండలాలకు చెందిన గండిపాళెం, ఇస్కపల్లి, కొండాయపాళెం, గువ్వాడి, కాంచెరువు, యర్రంరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, గొల్లపల్లి, పాపన్నగారిపల్లి, మహ్మదాపురం, విరువూరు, కొండాయపాళెం, ధర్మవరం, తూర్పుబోయమడుగుల, మంగాపురం, జడదేవి, వరికుంటపాడు, కనియంపాడు, అప్పసముద్రం, చౌటపల్లి, తిరుమలాపురం, సున్నంవారిచింతల, గుడినరవ, దుంపావారిపల్లి, చెన్నంపల్లి, జి.కొండారెడ్డిపల్లి, కొత్తపల్లి, వెంగళరావునగర్ తదితర గ్రామాలకు చెందిన 16వేల ఎకరాలకు సాగునీరందాల్సి ఉంది. 2012లో 25కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేసినా 9వేల ఎకరాలకు మాత్రమే నీరందుతుండేదని, ఐదేళ్ళుగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన ఈ జలాశయానికి నీరు చేరనందున ఆయా గ్రామాల పొలాలు బీళ్ళుగా ఉన్నాయని, అరాకొరా బోర్లున్న రైతులు మాత్రమే పంట పండించుకుంటున్నారని తెలిపారు.



నాలుగేళ్లుగా చుక్కనీరులేని గండిపాళెం రిజర్వాయర్

గత ఏడాది ఉదయగిరి మండలంలో గండిపాళెం ప్రాజెక్టుకు నీరు రాలేదు. సీతారామసాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన జరిగినా అతీగతీ లేదు. మర్రిఊట్ల వాగు రిజరా ్వయర్ ఆధునీకరణ జరగలేదు. వర్షాలు కురవనందున ఉదయగిరి, తిరుమలాపురం, అప్పసముద్రం, గుడినరవ, కుర్రపల్లి, కృష్ణంపల్లి, జి.చెర్లోపల్లి, బండగానిపల్లి, పుల్లాయపల్లి చెరువులకు చుక్క నీరు చేరలేదు. మినుము, కంది, పెసర తదితర మెట్టపైర్లు సాగుకు నోచుకోలేదు. గండిపాళెం, గుడినరవ, సర్వరాబాదు, కుర్రపల్లి, శకునాలపల్లి తదితర గ్రామాల్లో బోర్ల క్రింద కేవలం 400ఎకరాల్లో మాత్రమే వరి సాగుచేసి వ్యయప్రయాసలతో పండించుకున్నారు. ఈమండలంలో దాసరిపల్లి, అప్పసముద్రం, వడ్డమూడిపల్లి, కృష్ణంపల్లి గ్రామాలు బత్తాయి తోటలకు పెట్టిందిపేరు. కాగా దాదాపు 350ఎకరాల్లో బత్తాయి తోటలు ఉండగా నీటి కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. చెట్లు ఎండిపోవడంతో వాటిని తొలగించారు.

వరికుంటపాడు మండలం గువ్వాడి చెరువుకు ఐదేళ్ళుగా నీరు రానందున పొలాలు బీళ్ళుగా ఉండగా ఆగ్రామసులంతా పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనం చేయసాగారు. పంటలు లేనందున పశుగ్రాసం కొరత ఏర్పడి పాడి పరిశ్రమకు కూడా బ్రేక్ పడింది. ఈమండలంలో మినుము, కంది, పెసర పంటలు సాగుకు నోచుకోలేదు. వరికుంటపాడు, జడదేవి, బోయమడుగుల, టి.కొండారెడ్డిపల్లి, ఇస్కపల్లి, ఎన్.కొండాయపాళెం, పెద్దిరెడ్డిపల్లిల్లో కేవలం 100ఎకరాల్లో మాత్రమే బోర్ల క్రింద వరి సాగు చేశారు. రామాపురం, కాంచెరువు, రొంపిదొడ్లల్లో 300ఎకరాల్లో బత్తాయి తోటలు ఉండగా నీటికొరతతో చెట్లు ఎండి పోసాగాయని, ట్యాంకర్ల ద్వారా నీరు తోలుకుంటున్నామని రైతులు పేర్కొన్నారు. గువ్వాడి, కాంచెరువు, జడదేవి, వరికుంటపాడు, కనియంపాడు, రామాపురం, పెద్దిరెడ్డిపల్లి, దక్కనూరు, రొంపిదొడ్ల, తిమ్మారెడ్డిపల్లి, ఇస్కపల్లి గ్రామాల చెరువుకు చుక్క నీరు చేరలేదు. దాంతో పొలాలు బీళ్ళుగానే ఉన్నాయి.



వరికుంటపాడు మండలంలో బీళ్లుగా ఉన్న పొలాలు, మేతకై వెంపర్లాడుతున్న మూగజీవాలు

ఉదయగిరి మండలం తిరుమలాపురం చెరువుకు నాలుగేళ్ళుగా నీరు రాలేదని, 2014లో కాసింత నీరురాగా చెరువుకట్టకు గండ్లు పడ్డాయని, 2015 అక్టోబరు, నవంబరు నెలల్లో కురిపన వర్షానికి ఈచెరువు నిండిన 24గంటల్లోనే పెద్ద గండ్లు పడ్డాయని, తాత్కాలికంగా రింగ్‌బండ్ వేసినా వరి పండించుకునేలా నీరు లేక కేవలం 30ఎకరాల్లో రాగి పండించుకున్నామని రైతులు తెలిపారు. జిల్లాలోనే ఉదయగిరి మండలం దాసరిపల్లి, వరికుంటపాడు మండలం రామాపురంలలో బత్తాయి తోటలు అధికంగా ఉండగా గత ఏడాది నుండి వర్షాభావం వలన వేలాది ఎకరాల్లో చెట్లు ఎండిపోయాయని, దాసరిపల్లిలోనే గత సంవత్సరం దాదాపు 1000ఎకరాల్లో బత్తాయి చెట్లు ఎండిపోయాయయని రైతులు తెలిపారు. అసలే మెట్ట ప్రాంతం, అధికంగా కొండలు, అడవులున్న ప్రాంతం కావడంతో బోర్లు వేసుకునేందుకు అనువుగా లేదని, చెరువులన్నీ వర్షాధారం కావడంతో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.

దిష్టిబొమ్మలా శంకుస్థాపన శిలాఫలకం : పెద్దిరెడ్డిపల్లి వద్ద సీతారామ్‌సాగర్ రిజర్వాయరు నిర్మించేలా 2008లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఉదయగిరి వద్ద శంఖుస్థాపన చేయగా పనులు మాత్రం జరగలేదని, ఆ శిలాఫలకం దర్శనమిస్తోందని చెబుతున్నారు. వర్షాభావం, సాగునీటి కొరత, పొలాలుబీళ్ళుగా, మూగజీవాలకు మేతా, నీరు లేక కరువు విలయతాండవం చేస్తున్నందున అనేకమంది జీవనం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళారని కూడా రైతులు చెబుతున్నారు. ఈప్రాంతంలో సోమశిల హైలెవల్‌కెనాల్, వెలిగొండలురిజర్వాయరుల పనులు పూర్తియితే కొంతమేరకు సాగునీటి కొరత తీరనందని వారంతా భావిస్తున్నారు. కానీ ఈరెండు ప్రాజెక్టులు ఇటీవల దాకా నత్తనడకన పనులు జరుగుతుండేవని, కాస్తాంత వేగం పుంజుకున్నాయని. మరింత స్పీడు పెంచి పూర్తిచేస్తేనే తమ ప్రాంతానికి సాగునీరు అని చెబుతున్నారు. నీరు-చెట్టు పథకం ద్వారా ఎన్నో ఫైబర్‌చెక్‌డ్యామ్‌లు నిర్మించినా అవి రైతుల సాగునీటి అవసరాలు తీర్చేలా లేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీతారామపురం మండలంలో కూడా కొండ ప్రాంతం కావడం, మెట్టప్రాంతం కావడంతో జనాలు ఇబ్బందిపడుతుంటారని, ఈమండలంలో అధికంగా ప్రజలు వ్యసాయంపైఆధారపడినవారేనని, కడపజిల్లా పోరుమామిళ్ళ సమీపంలోని తెలుగుగంగ కాలువ నుండి 15కిలోమీటర్ల మేరకు తమ మండలం వరకు కొత్తగా కాలువ తీస్తే తమ పొలాలకు సాగునీరందగలవని ఆమండల ప్రజలు చెబుతున్నారు. ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో వర్షాభావం, సాగునీటి కొరత తవ్రంగా ఉన్నందున వెలిగొండలురిజర్వాయరు పనులు పూర్తయితేనే ప్రయోజనం ఉంటుందని, లేకుంటే అందరూ ఇతర ప్రాంతాలకు పొట్టచేత బట్టుకొని వలసబాట పట్టాల్సిందేనంటున్నారు. మొత్తంమీద ఉదయగిరి సీమల్లో కరువుపరిస్థితిని అధికారులు గుర్తించాలని, తగురీతిలో శాశ్వత చర్యలు చేపట్టి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులు సత్వరమే పూర్తిచేయించి సాగునీటి కొరత తీర్చి ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు.



వరికుంటపాడు మండలంలో ఎండిపోయిన బత్తాయి చెట్లు.

అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగే దాకా విశ్రమించం



ఆదివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న విహెచ్‌పి అధ్యక్షుడు తొగాడియా

విహెచ్‌పి అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా

హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త: అయోధ్యలో రామమందిరం నిర్మిచే వరకు విశ్రమించేదిలేదని, పటేల్ సోమనాథ్ మందిర నిర్మాణం కోసం ప్రత్యేక చట్టం తెచ్చినట్లే రామమందిర నిర్మాణం కోసం పార్లమె ంట్‌లో ప్రత్యేక చట్టం తీసుకురావాలని విశ్వహిందూ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రవీణ్ తొగాడియా డిమాండ్ చేశారు. కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాల్‌లో జరిగిన తెలంగాణ విశ్వహిందూ పరిషత్,భజరంగ్‌దళ్ ఆదివాసన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రామ మ ందిర నిర్మాణం కేసు దశాబ్దాలుగా కోర్టులో నానుతోందని, ధర్మంపై కోర్టులు తీర్పు చెప్పలేవని అన్నారు. పోరాటం రామ మందిరం గురించి కాదు, రామజన్మభూమి కోసమని తెలిపారు. దేశంలో వందకోట్ల హిందువుల ఆశయం రామ జన్మభూమి అని అన్నారు. రామ మందిర నిర్మాణం ప్రారంభిస్తామని, మేము న్యాయ వ్యవస్థని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని తెలిపారు. గోరక్షణ అమలు చేయాల్సిన చట్టాలు ప్రభుత్వం చేతిలో ఉన్నాయని, నిందలు మాత్రం భజరంగ్‌దళ్‌పై మోపుతున్నారన్నారు. దేశంలో గోహత్య నిషేదిత చట్టం అమలులో ఉందన్నారు. కానీ గోహత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశంలో గోహత్యలు చేసేవారే గూండాలు అని, చట్టబద్ద పాలన చేసే బాధ్యత ప్రభుత్వాలదని అన్నారు. గోహత్యలు జరుగుతున్నాయంటే చట్టబద్దతపాలన లేనట్లేనని తెలిపారు. దేశంలో మైనారిటీ హక్కుల గురించి మాట్లాడే వారు ,కాశ్మీర్ హిందువుల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వందకోట్ల హిందువుల మనో భావాలను కోర్టు గుర్తించాలని చట్టపర వివా దాలను ప్రభుత్వం చూసుకోవాల న్నారు. గోరక్ష విషయంలో భజరంగ్‌దళ్‌ను విమర్శించటం సరికాదన్నారు. హిందువులంతా ఐక్యంగా ఉండాలని అలా అయితేనే మనల్ని ఎవరూ విమర్శించడానికి ధైర్యం చేయరని తెలిపారు. కాశ్మీర్‌లో సైన్యంపై రాళ్ళువేసే వారికి బాంబులతో సమాధానం చెప్పాలని, ఆర్టికల్ 370ని రద్దుచేయాలని అన్నారు. హిందూ నిరుద్యోగ యువకుల అభివృద్ధి కోసం హిందూ ఆర్థిక అభివృద్ధి శాఖను ఏర్పాటు చేసి, ఆరోగ్యవంతమైన యువకులను తయారు చేసేందుకు దేశంలో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రపంచంలో ఉగ్రవాదులను, జిహాదీలను అంతం చేయడమే హిందువుల లక్ష్యమన్నారు. విహెచ్‌పి అంతార్జాతీయ అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి మాటా ్లడుతూ మైనారిటీ రిజర్వేషన్లను, రాహుకేతువులు హైదరాబాద్‌లోనే ప్రారంభం అవుతున్నాయని, ఇక్కడ అడ్డుకుంటే దేశమంతా అడ్డుకోవచ్చని అన్నారు. శివరాత్రి రోజు సినిమా థియేటర్లు అన్ని భక్తి సినిమాలు ప్రదర్శించాలని హితవు పలికారు. భజరంగ్‌దళ్ అఖిల భారత అధ్యక్షుడు మనోజ్‌వర్మ మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలు హిందూధర్మాన్ని కాపా డుతున్నారు కాబట్టే అక్కడ పాలకులు ఉగ్ర వాదాన్ని అణచివేస్తున్నారని చెప్పారు. అఖండ భారత్ లక్ష్యం సాధించేవరకు విశ్రమించమని అన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ ఆలిండియా వైస్‌ప్రెసిడెంట్ సోలంకి సోనాల్, విహెచ్‌పి నేతలు సుభాష్‌చందర్, బానుప్రకాష్, రామరాజు, చంద్రశేఖర్, గోపాల్‌జీ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గాంధీభవన్‌లో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్, కాంగ్రెస్ పార్టీ నేతలు

రాజీవ్ ఆశయాలే స్ఫూర్తిగా ముందుకు సాగుతాం

73వ జయంతి వేడుకల్లో పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: నేడు దేశంలో లౌకికవాదానికి నేడు ప్రమాదం ఏర్పడిందని, భిన్నత్వంలో ఏకత్వంతో ఉండే ప్రజల మధ్య అనేక చిచ్చులు పెడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం కుట్రలు పన్నుతున్నారని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి వి.హనుమంతరావు నిర్వహించిన రాజీవ్ సద్భావన పరుగును ఉత్తమ్ ప్రారంభించారు. అనంతరం గాంధీభవన్‌లో రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ దేశ ప్రజలను విభజించి పాలించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు. ఆవుల గురించి ఆందోళన తప్ప పసిపిల్లల ప్రాణాలు పోతున్నా బిజెపి నేతలు స్పందించడం లేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ దేశంలోనే అత్యుత్తమ ప్రధానిగా గుర్తింపు సాధించారని, ఆయన ఆశయాలను ఆచరించడం దేశ ప్రజలకు ప్రధానమని అన్నారు. యువతరం రాజకీయాల్లో రావాలని ఎంతో ఆశించిన రాజీవ్, వారిలో చైతన్యం కల్పించేందుకు 18ఏళ్లకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు, దేశంలో సాంకేతిక విప్లవం, గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు లాంటి ఎంతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. నేడు దేశంలో ప్రతిపౌరుడి చేతిలో సెల్‌ఫోన్, కంప్యూటర్ ఉన్నాయంటే అది రాజీవ్‌గాంధీ చేపట్టిన సాంకేతిక విప్లవమే కారణమన్నారు. ఈ దేశానికి రాజీవ్ కుటుంబం చేసిన త్యాగం మరువలేదని అన్నారు. బిజెపి చేసే కుట్రలను ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిలు హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ మంత్రులు షబ్బీర్‌అలీ, దానం నాగేందర్, మల్లురవి, సేవాదళ్ చైర్మన్ కనుకుల జనార్ధన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనీల్, అధికార ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు. చార్మినార్‌లో నిరంజన్ ఆధ్వర్యంలో సద్భావనయాత్ర నిర్వహించారు.

చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు

- ❖ పడినచోట యుద్ధప్రాతిపదికన పనులు
- ❖ స్థానికంగా లేని వారిపై చర్యలు
- ❖ రెవెన్యూ అధికారులతో సమన్వయం
- ❖ మంత్రి హరీష్‌రావు ఆదేశాలు



హైదరాబాద్ ఆగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఇరిగేషన్‌శాఖలో అధికారులు, ఇంజనీర్లు, ఇతర సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్‌రావు ఆదేశాలు జారీచేశారు. ఆదివారం ఆయన ప్రకటన జారీ చేశారు. పరిస్థితిని ఆన్‌లైన్‌లో వాట్సాప్‌లో నిరంతరం సమీక్షిస్తున్నామన్నారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ విభాగాల సిఇలకు సూచనలు, సలహాలు జారీచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు తెగిపోయే ప్రమాదం ఉందని ఆయా జిల్లాల సిఇలు, ఎస్‌ఇలను అప్రమత్తం చేశామని చెప్పారు. ఇంజనీర్లంతా వారి హెడ్‌క్వార్టర్లలోనే ఉండాలని లేని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుల కట్టలు తెగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిమెంటు సంచులు, ఇసుక బస్తాలు నిల్వ ఉంచుకోవాలని ఆయన ఇరిగేషన్ సబ్‌డివిజన్లను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని అధికారులను కోరారు. చెరువులు, రిజర్వాయర్లలోకి ఏమేరకు నీళ్లు చేరాయో నమోదుచేసిన వివరాలను జిల్లా అధికారులకు పంపించాలని తెలిపారు. కొన్ని చోట్ల చెరువులు పొంగిపొర్లుతున్నందున వాటి రక్షణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. కింది స్థాయి నుండి సిఇ వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకుని చెరువులను కాపాడుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా క్షమించేది లేదన్నారు. అత్యవసర పరిస్థితి తలెత్తగానే జిల్లా కలెక్టర్లకు, ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ఇంజనీర్లకు సూచించారు. రెవెన్యూ యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

రైతులపై దడవాయి భారం

హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా వివిధ మార్కెట్ యార్డుల్లో రైతులపై దడవాయి ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందువల్ల ఏటా దాదాపు 260 కోట్ల రూపాయలకు పైగా రైతులపై భారం పడుతోందని అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్కెట్లకు వచ్చే రైతుల నుండి దడవాయి ఛార్జీలను వసూలు చేయవద్దని, కొనుగోలుదారులే వాటిని చెల్లిస్తారని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా వివిధ మార్కెట్లలో అది అమలు కావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఛార్జీలను మార్కెట్ చట్టం 1996 రూల్ 73 ప్రకారం కొనుగోలుదారులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో బస్తాకు 2.90 రూపాయలు ఉన్న ధరను 3.30 రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు కూడా ఇచ్చింది. పలు మార్కెట్లలో రైతుల నుండి ఈ పెంచిన దడవాయి ఛార్జీలను వసూలు చేయడంతో రైతులపై అధిక భారం పడుతోంది.

సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు 5 శాతం కేటాయించాలి

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్

27, 28న రాష్ట్ర మహాసభలు

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది. ప్రధానంగా రాష్ట్రంలో చేపడుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకంలో దీన్ని అమలు చేయాలని వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వికలాంగుల బస్సు పాస్‌లను మెట్రో, హైటెక్ బస్సుల్లో కూడా అనుమతించాలన్నారు. పెన్షన్ పేరుతో ప్రభుత్వం వికలాంగులకు అంత్యోదయ కార్డులను రద్దు చేసిందన్నారు. రద్దు చేసిన ఈ కార్డులను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు రాజకీయ రంగంలో 5శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెన్షన్‌ను 5వేల రూపాయలకు పెంచాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం కార్యాచరణను రూపొందించేందుకు వేదిక తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకు గాను ఈ నెల 27, 28న జరిగే రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. సంగారెడ్డిలో జరిగే మహాసభల నేపథ్యంలో 27న వేలాది వికలాంగులతో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభకు భారీగా వికలాంగులు తరలిరావాలన్నారు. బహిరంగసభకు అతిథులుగా వేదిక జాతీయ ఉపాధ్యక్షులు జెఎస్.నాగరాజన్, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఐద్వా జాతీయ నాయకురాలు టి.జ్యోతి. వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.జనార్ధన్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

కళాకారులపై కాంగ్రెస్ నజర్

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో నిరాదరణకు గురవుతున్న కవులు, కళాకారులు, రచయితలపై తెలంగాణ కాంగ్రెస్ కన్నేసింది. ఏ కళాకారులతో ఉద్యమాన్ని నడిపి అధికారంలోకి వచ్చిందో అదే కళాకారులతో తెలంగాణ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అధికార పార్టీని గద్దె దింపాలని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల ఆట పాటలు, ధూమ్ ధామ్‌లతో ఉద్యమాన్ని రగిలించి తారాస్థాయికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర కీలకమైనదనేది జగమెరిగిన సత్యం. కళాకారులతో ఉద్యమం ప్రతీ గ్రామానికి వెళ్లిన విషయం కాదనలేని వాస్తవం. అయితే తెలంగాణ వచ్చాక కొంత మంది కవులు, కళాకారులను తెలంగాణ సర్కార్ సాంస్కృతిశాఖలో వినియోగించుకుంటోంది. దీంతో తెలంగాణ సర్కార్‌పై కళాకారులు తమ ఆట పాటల ద్వారా చేసే విమర్శలు గణనీయంగా తగ్గిపోయాయి. దీనం తటికి కారణం ఈ శక్తులన్నీ సర్కార్ గుప్పిట్లో ఉండిపోవడమేనని కా ంగ్రెస్ పార్టీ గ్రహించింది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లకు కానీ ఏ ఒక్క నిరసన గళం పెల్లుబికలేదు. ఇప్పుడిప్పుడే కొత్త గళాలు, కొత్త కవులు పట్టుకొస్తున్నారు. వీరం దరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ సర్కార్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జనంలను చైతన్యం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ విని యోగించుకోవాలని యోచిస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న కవులు, కళాకారులను ఏకం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోంది. కళాకారులకోసం గాంధీభవన్‌లో ప్రత్యేక విభాగాన్నిఏర్పాటు చేయాలని ఇటీవల నిర్వ హించిన కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయించింది. ఈ సాంస్కృతిక విభాగం సర్కార్ వ్యతిరేకంగా పాటలు, మాటలు కళారూపాలతో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసేందుకు ఈ వ్యవస్థను విని యోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయిం చింది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ప్రయత్నం ఏమేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే.

ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం అమలుకు కసరత్తు

శస్త్ర చికిత్సల వివరాలు ఆన్‌లైన్, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: ఇష్టారాజ్యంగా శస్త్ర చికిత్సలు చేస్తూ రోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆపరేషన్ల పేరుతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆసుపత్రుల సంఖ్య ఇటీవల బాగా పెరిగిపోవడంతో ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈమధ్య కాలంలో కొన్ని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వాకం కారణంగా హైకోర్టు ప్రభుత్వానికి అక్షింతలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిర్వహణ వ్యయం భారీగా పెరిగిపోవడంతో ఆ భారాన్ని తట్టుకోవడానికి ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు నైతిక విలువలు పాటించకుండా ఆ మొత్తం ఈ నేపథ్యంలో ప్రైవేటు దవాఖానలతో పాటు వాటికి అనుబంధంగా ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్లపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఆసుపత్రుల నియంత్రణ, పర్యవేక్షణకు సంబంధించిన క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికి ముందే రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో త్వరలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ చట్టం అమలులోకి వస్తే అవకతవకలకు పాల్పడే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే జాతీయ స్థాయిలో ఉన్న క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-2010ను రాష్ట్రానికి వర్తింపజేస్తూ గత అసెంబ్లీ సమావేశాలలో బిల్లు రూపంలో ఆమోదించింది. ఈ చట్టం అమలులోకి వస్తే ప్రైవేటు ఆసుపత్రులు రోగులకు నిర్దిష్ట ప్రమాణాల మేరకు వైద్యం, వసతులు, సేవలు అందించాల్సి ఉంటుంది. ప్రైవేటు దవాఖానాలు రోగులకు విధించే బిల్లులపై పరిమితి సైతం పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దవాఖానాల్లో రోగులకు అందించే వైద్య చికిత్సలతో పాటు వసూలు చేసే ఫీజుల విషయంలోనూ నిర్దిష్ట మార్గదర్శకాలు లేవు. ఒకే రకమైన చికిత్స, అపరేషన్లకు వేర్వేరు ఆసుపత్రులలో వేర్వేరు ఫీజులు గుంజుతున్నారు. ఈ ఫీజులపై ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ, పర్యవేక్షణ అధికారాలు లేవు. ముఖ్యంగా ప్రసూతి కోసం వచ్చే గర్భిణిలకు అవసరం ఉన్నా లేకున్నా సిజేరియన్లు చేస్తూ రూ. వేలు గుంజుతున్నారు. తద్వారా మహిళలకు ఆర్థికంగా భారం కావడంతో పాటు వారి ఆరోగ్యం కూడా దెబ్బతినే పరిస్థితి నెలకొంటున్నది. ఇక ఈ మధ్య కాలంలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మరో రకమైన దందాకు సైతం తెరతీశాయి. తమ ఆసుపత్రిలోనే డయాగ్నస్టిక్ సెంటర్లను నెలకొల్పి అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారు. ఇక్కడ కూడా రోగులకు అవసరం ఉన్నా, లేకున్నా అనవసరమైన పరీక్షలకు రిఫర్ చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నాయి. వీటిని కూడా ప్రమాణాల మేరకు నిర్వహించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం అమల్లోకి తెస్తే ఈ పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది. వైద్యులు ప్రతీ శస్త్రచికిత్సకు సరైన మార్గదర్శకాలు పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారానే ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లలో వైద్య చికిత్సలు, టెస్టుల ఫీజులను క్రమబద్ధీకరిస్తారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, నర్సింగ్ హోంలు ఈ కౌన్సిల్ పరిధిలోకి వస్తాయి. ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న దవాఖానాల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. అవసరమైన అన్ని దవాఖానాల్లో కౌన్సిల్ అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్దేశించిన ప్రమాణాలు అమలవుతున్నాయా ? లేదా ? అని ధృవీకరించుకుంటారు. అలాగే, ఏయే వైద్య చికిత్సలకు రోగుల నుంచి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారు అనే అంశాలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించినట్లు రుజువైన ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఈమేరకు సంబంధిత వైద్యులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రతీ ఆసుపత్రిలో ఏ రోగికి ఏ వ్యాధికి సంబంధించి వైద్యులు ఎలాంటి చికిత్సలు అందజేశారు. అనే విషయాలను సైతం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారు.

స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుకు గడువు 31

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖస్తు చేసుకోడానికి గడువు ఆగస్టు 31గా నిర్ణయించారు. అర్హులైన విద్యార్థులు గడువులోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బిసి సంక్షేమ శాఖ తెలిపింది. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రి యింబర్స్‌మెంట్‌కు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. 2017-18 సంవత్సరానికి గాను విద్యార్థులు తమ తల్లిదండ్రులవ వార్శికాదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేలకు మించి ఉండరాదు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, ఇబిసి విద్యార్థులు గడువులోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సంక్షేమ శాఖ సూచించింది.

పోలీసులపై విక్రం గౌడ్ పంచ్

నేను కాల్పుల డ్రామా ఆడలేదు...కోర్టులో అన్నీ తేల్చుకుంటా

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: తన ఇంట్లో జరిగిన కాల్పుల కేసులో పోలీసుల దర్యాప్తులో నిందితుడుగా తేలిన యువజన కాంగ్రెస్ నాయకుడు విక్రం గౌడ్ పోలీసులపై ఎదురు తిరిగాడు. తనపై పోలీసులు మోపిన అభియోగాలు పూర్తిగా నిరాధారమని ఆదివారం తనను కలిసిన మీడియా సిబ్బందితో ఆయన వెల్లడించాడు. గత నెల 28వ తేదీన బంజారాహిల్స్‌లోని విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల్లో ఆయన గాయపడడం తెలిసిందే. ఈ ఘటన సంచలనం రేపడం విదితమే. దీనిపై ద ర్యాప్తు చేబట్టిన పోలీసులు ఇదంతా నాటకమని, విక్రం గౌడ్ స్వయంగా ఈ నాటకానికి తెరలేపాడని నిర్ధారించడం తెలిసిందే. అప్పుల నుంచి బయట పడేందుకు, వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి సానుభూతి పొందేందుకు విక్రం గౌడ్ కొందరు కిరాయి హంతకులతో కలిసి 50 లక్షల రూపాయల ఒప్పందం కుదుర్చుకుని ఈ నాటకం ఆడాడని పోలీసులు తేల ్చడంతో పాటు ఈ కేసులో విక్రం గౌడ్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో అరెస్టయి మూ డు వారాల పాటు చంచల్‌గూడ జైల్లో వున్న విక్రం గౌడ్ శనివారం నాడు బెయిలుపై విడుదలయ్యాడు. కాగా ఈ ఘటనపై అతను మీడియాతో మాట్లాడుతూ నాపై నేను కాల్పులు జరిపించుకోవాల్సిన దుస్థితి లేదని తెలిపాడు. ఇదంతా ఒక నాటకంగా పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పు పట్టాడు. తాను మొదటి నుంచి ఒకటే చెబు తున్నది ఒకటేనని, తనపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరి పారని, ఇదే మాటకు తాను కట్టుబడి వున్నానని విక్రం గౌడ్ అన్నాడు. రాజకీయంగా ఎదిగేందుకు తాను ఈ తరహా నాటకం ఆడాల్సిన అవసరం లేదని ఆయన చెప్పాడు. తాను ఇప్పటికే రాజకీయంగా ఎదిగానని, కొత్తగా ఎదగాల్సిన అవసరం లేదని ఆయన తెలిపాడు. తన ఇంట్లో జరిగిన కాల్పుల విషయంలో పోలీసుల విచారణ సవ్యంగా సాగలేదని, ఈ విషయమై పోలీసులు చెబుతున్నదంతా అవాస్తవమని, తనను నిందితుడుగా చెప్పడం ఎంత మాత్రం సరికాదని, అసలు నిందితులను పట్టుకునే బదులు తననే నేరగాడుగా చెప్పడం సరిగ్గా లేదని ఆయన వెల్లడించాడు. తనపై మోపిన కేసులను కోర్టులోనే ఎదుర్కొంటానని విక్రం గౌడ్ తెలిపాడు.

రాంకీ సంస్థ కొనుగోలుచేసిన భూములపై సమగ్ర విచారణ జరపాలి

- బినామీ రిజిస్ట్రేషన్లు... చట్ట ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలి
- సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: రాంకీ సంస్థ కొనుగోలు చేసిన భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని సీపీఎం డిమాండ్ చేశారు. సంస్థ బినామీ రిజిస్ట్రేషన్లు, చట్ట ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభ ద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు లేఖ రాశారు. మల్టీ ప్రొడక్ట్స్ ఇండ్రస్టీస్ పార్క్ లిమిటెడ్ పేరుతో నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ఎలిమినేడు, గుండ్రాంపల్లి, సంకెనపల్లిలో ఈ సంస్థ 2011-12లో కొనుగోలు చేసిందని తెలిపారు. ఇందులో 1200 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసు కున్న సంస్థ మరో 200 ఎకరాలను రిజిస్ట్రేషన్లను చేయించుకో వడానికి సిద్ధమైందన్నారు. భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల విషయంలో సంస్థ అనేక అవకతవకలకు పాల్పడుతుందని ఆరోపించారు. పట్టాదా రులతో సంబంధం లేకుండా దొంగ ఫోటోలు పెట్టి బినామీ పేర్లతో వందల ఎకరాల ను రిజిస్ట్రేషన్లను చేయించకుందన్నారు. చనిపోయిన వారు బతికున్నట్లుగా, బతుకుదెరువు కోసం దుబాయ్‌కు వెళ్ళిన వారి స్థానంలో వేరు ఫోటోలు పెట్టి రిజిస్ట్రేషన్లను చేయించుకున్నారని ఆరోపించారు. ఎకరం నాలుగున్నర ను ంచి ఐదు లక్షల రూపాయలకు కొనుగోలు చేసి తొమ్మిది నుంచి తొమ్మిదిన్నర లక్షలకు కొన్నట్లు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని పేర్కొన్నారు. ఈ భూములను పలు బ్యాంకుల్లో సేల్‌డీడ్ల ద్వారా 25 నుంచి 30 లక్షల వరకు లో న్‌గా తీసుకుందని ఆరోపించారు. రాంకీ సంస్థ మోసాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారికి న్యాయం చేసేందుకు ఈ నెల 10న భూ నిర్వాసితుల పోరాట కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆ ప్రాంతాల్లో పర్యటించి రైతుల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు చెప్పారు. రైతుల కోరిక మేరకు ఆగస్టు 18న తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బహిరంగ విచారణను చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వందలమంది రైతులు తమకు జరిగి న అన్యాయాలను వివరించారు. ఇప్పటి వరకు సంబందిత రైతులకు ఈ విషయాలు తెలియదన్నారు. రుణాల కోసం తమ పొలం పేపర్లతో బ్యాంకులకు వెళ్ళితే అసలు విషయాలు వెలుగుచేశాయని తెలిపారు. సంస్థ కొనుగోలు చేసిన భూముల రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బినామీ రిజిస్ట్రుషన్లను రద్దు చేసి ఆయా భూములను పట్టాదారులకు బదలాయించాలని డిమాండ్ చేశారు.

నిధులు లేక నిర్వీర్యమవుతున్న పంచాయతీరాజ్ వ్యవస్థ: సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో చాయతీరాజ్ సంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని సీపీఎం ఆరోపించింది. అసలు ఈ సంస్థలను పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గ్రామ పంచాయతీలతో పాటు మండల, జిల్లా పరిషత్‌లు నిధులు లేక విధులు కూడా నిర్వహించలేని దుస్థితి తెలంగాణలో నెలకొందని మండిప డ్డారు. స్థానిక సంస్థలకు నేరుగా 40 శాతం నిధులను కేటాయించడంతో పాటు ఆ నిధులను బడ్జెట్‌లో కూడా పొందుపరుస్తామన్నారు. కానీ నేడు ఆ మాటలను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పూర్తిగా విస్మరించారని ఆరోపించా రు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి స్థానిక సంస్థలకు నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను మూడేళ్ళుగా ఇవ్వకపోవడంతో ప్రభుత్వం 15వేల కోట్ల రూపాయలు బకాయి పడిందన్నారు. స్టాంపు డ్యూటీ బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. కేం ద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులను ఆపేసిందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలకు ఇటు సొంత ఆదాయం లేక అటు ప్రభుత్వ సహకారం అందక ప్రజల అవసరాలను తీర్చలేకపోతు న్నాయని ఆరోపించారు. దీంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పనులు చేయలేక ప్రజలకు ముఖంవ చాటే యాల్సిన దురావస్థ నెలకొందని ధ్వజమెత్తారు. ప్రత్యేక రాష్ట్రంలో పంచాయతీజార్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సంపూర్ణంగా నిధులను కేటాయిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంతో ఈ వ్యవస్థ మరింత బలహీనపడుతుందన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని దుయ్యబట్టారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టులాంటి పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేసి అవసరమైన నిధుల ను విడుదల చేయాలని కోరారు. దీనివల్ల స్వపరిపాలన సాగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంపూర్ష సహాయ సహకారాలు ప్రభుత్వం అందించాలని తమ్మినేని కోరారు.

కెసిఆర్‌కు వ్యవసాయ లీడర్ అవార్డు రావడం మిలీనియం జోక్

- ప్రభుత్వ సంస్థగా ప్రజలను తప్పుదోవ పట్టించారు
- ప్రైవేటు విత్తన కంపెనీ బ్రోకర్ ఇచ్చిన అవార్డుకు ఇంత ప్రచారమా: దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: కెసిఆర్‌కు వ్యవసాయ లీడర్ అవార్డు రావడం మిలీనియం జోక్ అని, ఒక ప్రైవేటు విత్తన కంపెనీ అవార్డు ఇస్తే గవర్నర్ శుభాకాంక్షలు తెలపడం హాస్యాస్పదంగా ఉందని టిపిసిసి ముఖ్యఅధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇవ్వడానికి ప్రైవేటు విత్తన కంపెనీ వాడికి ఇంగిత జ్ఞానం లేక పోయినా తీసుకోవడానికి సిఎంకు బుద్ధుండాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యవసాయ నాయకత్వ అవార్డు ఇస్తున్నట్లు భారతీయ ఆహార వ్యవసాయ మండలి ప్రకటించడం ఒక పెద్ద కుట్ర అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈ మండలి ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థగా భ్రమింపజేసి ప్రజలను తప్పుదోవ పట్టించింది. ఈ సంస్థ ఒక ప్రైవేటు సంస్థ అని ఈ సంస్థకు ఎంజె ఖాన్ అనే వ్యక్తి చైర్మన్ అని ఆయన విత్తన కంపెనీల బ్రోకర్ అని తెలంగాణను సీడ్‌బౌల్ చేస్తామనే కుట్రలో ప్రైవేటు విత్తన కంపెనీలకు దోచిపెట్టేందుకు ముఖ్యమంత్రికి అవార్డు ప్రకటించారని అన్నారు. అంతేకానీ తెలంగాణలో కెసిఆర్ ఏదో వ్యవసాయానికి గొప్ప చేయడం వల్ల వచ్చింది కాదని విమర్శించారు. దేశంలో తెలంగాణ 3500మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటే ముఖ్యమంత్రి జిల్లా సిద్ధిపేట రెండో స్థానంలో నియోజకవర్గం గజ్వేల్ మొదటి స్థానంలో ఉందని ఇంతటి దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగం ఉంటే కెసిఆర్‌కు ఈ అవార్డుకు ఎలా అర్హులు అవుతారని ప్రశ్నించారు. ఏ ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించి నష్ట పరిహారం ఇవ్వలేదనందుకా, ఏక కాలంలో రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేనందుకా, రైతులకు మద్దతు ధర ఇవ్వనందుకా, నకిలీ విత్తనాలు అరికట్టలేనందుకా, ఖమ్మంలో రైతులకు బేడీలు వేసినందుకా అంటూ సిఎం కెసిఆర్‌పై శ్రవణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పిన తరువాతే అవార్డు తీసుకోవాలని సిఎంకు సవాల్ విసిరారు. వ్యవసాయశాస్త్రవేత్త స్వామినాథన్‌పై కాంగ్రెస్ పార్టీకి అపారగౌరవం ఉందని తెలంగాణలో వ్యవసాయ పరిస్థితులు తెలుసుకునేందుకు ఆయనను రాష్ట్రానికి రావాలని లేఖ రాస్తామని చెప్పారు. ఇక్కడి వచ్చి అన్ని తెలుసుకుని సిఫారసు చేస్తే బాగుంటుందని తాము కోరుతామని అన్నారు.

పిల్లల్లో వచ్చే మెనింజైటిస్



డా॥కె. ఉమాదేవి,
తిరుపతి

మెదడు, వెన్నుపూసల్ని కప్పి వుంచుతూ మూడు పొరలుంటాయి. వీటినే మెనింజెస్ అంటారు. ఈ మూడు పొరలకు వచ్చే వాపునే మెనింజైటిస్ అంటారు. ఇది పిల్లల్లో వచ్చే ప్రమాదకరమైన జబ్బు. ఈ వ్యాధి వచ్చినప్పుడు మెదడు ,వెన్నుపూసలోని సెరిబ్రోస్పైనల్ ద్రవం కూడా ఎఫెక్ట్ కావడంతో దీన్ని 'సెరిబ్రో స్పైనల్ ఫీవర్ ' అని కూడా అంటారు.

కారణాలు: కారణాల్ని బట్టి ఇది రెండు రకాలుగా వుంటుంది.

ప్రైమరీ మెనింజైటిస్ : ఇది వైరస్,బాక్టీరియా,పారసైట్,ఫంగస్ వంటి సూక్ష్మజీవుల వల్ల వస్తుంది.

వైరల్ మెనింజైటిస్: ఇది ఎంటరో వైరస్ వల్ల, వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల, వైరస్ ఏజెంట్స్ వల్ల వస్తుంది. వేసవిలో ఎక్కువగా వస్తుంది. ఇది దానంతట అదే తగ్గిపోతుంది. త్వరగా రికవరీ అవుతారు.

బాక్టీరియా మెనిరిజైటిస్: ఇవి బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. పుట్టిన వెంటనే 3-8 నెలల పసిపిల్లల్లో వస్తుంది. స్ట్రెప్రోకాకస్, ఈ కొలై, స్ట్రెప్రోకాకస్ న్యూమోనియా హిమోఫిలిస్ ఇన్ఫ్లుయెంజా,నైజీరియా,న్యూమో కాకస్ వల్ల వస్తుంది. మెనింగో కాకస్ వల్ల వచ్చే మెనిరిజైటిస్‌ని మెనింగో కాకల్ మెనింజైటిస్, అని అంటారు. ఇది త్వరితంగా వ్యాప్తి చెంది ప్రాణాంతకంగా పరిణమిస్తుంది. తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ ఏర్పడతాయి. శాశ్వతమైన అంగవైకల్యం, బ్రెయిన్‌డామేజ్ ఏర్పడుతుంది. అరుదుగా పారాసైట్ (క్రిప్టోకాకల్ మెనింజైటిస్),ఫంగస్ వల్ల కూడా మెనింజైటిస్ వస్తుంది. రేబిస్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా మెనింజైటిస్

సెకండరీ మెనింజైటిస్ : వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు ఇమ్యూనోజికల్ డిసిజెస్ ఉన్నప్పుడు, కన్సర్, లూపస్ వ్యాధులున్న డ్రస్సీ ఎక్కువగా వాడే వారిలో, తలకు దెబ్బ తగిలినా, బ్రెయిన్ సర్జరీ,పొంగు, కోరింత దగ్గు, గవదబిళ్ళలు,చెవిలో చీముకారడం,చీముగడ్డలు ఆటలమ్మ, హెర్పిస్, పోలియో వ్యాధులు, సైనసైటిస్,ముక్కు మీద పుండు వున్న క్రిములు పై పొరలకి చేరి మెనింజైటిస్ రావచ్చు. గుండె, ఊపిరితిత్తులు, ఎముకల వ్యాధులున్నప్పుడు కూడా ఇన్ఫెక్షన్ మెదడుకు చేరి మెనింజైటిస్ రావచ్చు. రక్తం కలుషితం కాకుండా వల్ల కూడా మెనింజైటిస్ వస్తుంది.

వ్యాప్తి: డైరక్ట్‌గా గాలి ద్వారా వ్యాపిస్తుంది. తుమ్మినపుడు,దగ్గినపుడు ఒకరి నుంచి మరొకరికి నోరు,ముక్కు స్రావాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఎంగిలి, నీళ్ళు, సిగరెట్స్ పంచుకోవడం, నోట్లో పెట్టుకొని వాయించే మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఒకే గదిలో ఎక్కువ మంది కలిసి ఉండడం, ధూమపానం,మద్యపానం, శ్వాసకోశాల్లోని వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాపిస్తుంది. 5-11% మందిలో గొంతు,ముక్కు వెనుక భాగంలో బాక్టీరియా ఉంటుంది. కొంత మందిలో బాక్టీరియా విజృభించి శరీరంలోనికి చొచ్చుకొని పోయి మెజింజైటిస్‌ని కల్గచేస్తుంది. ఇది రక్తం కలుషితం కావడం వల్ల, తల, వెన్నెముకకు దెబ్బలు తగిలిన ఫ్రాక్చర్ అయిన, డ్రగ్ రియాక్షన్ వల్ల కూడా వస్తుంది.

రిస్క్ ఫ్యాక్టర్స్: 5 సంవత్సరాల లోపు పిల్లలు, 16-25 సంవత్సరాల యుక్త వయస్కులు, 55 సంవత్సరాలలోపు దాటిన వారిలో ఎక్కువ రోగనిరోధక శక్తి తక్కువగా వున్న వారిలో ఎక్కువ. ఆడ మగ తేడా లేకుండా పిల్లలు, పెద్దల్లో మెనింజైటిస్ వస్తుంది. 1 మిలియన్ మందిలో వంద మంది మెనింజైటిస్‌తో బాధపడుతున్నారు. ఈ వ్యాధిని కల్గించే బాక్టీరియా ఎక్కువసేపు బైటి వాతావరణంలో జీవించలేదు. దీర్ఘకాలిక రోగుల్లో 2 గంటల సేపు మాత్రమే జీవిస్తుంది. వస్తుంది.

వ్యాధి లక్షణాలు : సడన్‌గా తీవ్రమైన జ్వరం చలిచలిగా వుండడం,మెడపట్టేయడం, తీవ్రమైన తలనొప్పి, వికారం, వాంతులు, మగత, ఫిట్స్, ఆకలిలేకపోవడం, దాహం లేకపోవడం, నిస్సత్తువ, వెలుతురు, శబ్దాలు



భరించలేరు. ఆలోచించలేరు. అయోమయం, తలను మోకాళ్ల మధ్యకు వంచలేరు. దీన్నే 'కెర్నిగ్ సైన్' అంటారు. నడం బిగిసి ఉంటుంది. పల్స్, శ్వాస ఇరెగ్యులర్‌గా ఉంటుంది. జ్వరంతో వాంతులు కావడం దీని ప్రత్యేకత.

పిల్లల్లో: తీవ్రమైన జ్వరం రావడం, కంటిన్యూగా ఏడవడం, చిరాకు, అప్థిమితం పాలు త్రాగలేరు. డల్‌గా ఉంటారు. మెడ,శరీరం బిగుసుకొని ఉంటుంది. మగతగా ఉంటారు,వాంతులు, ఫిట్‌స, నోరూ, రేష్ ఉంటుంది. మోకాళ్ళు పైకి ముడుచుకొని ఉంటాయి. కాళ్ళని చక్కగా పెట్టలేరు. కొందరిలో జ్వరం, కండరాల నొప్పులు, దగ్గు, తలనొప్పి వంటి ఫ్లూ జ్వరం లక్షణాలుంటాయి. తలపై మాడు భాగం (పుణికె) ఉబ్బెత్తుగా ఉంటుంది. ఉనన్నట్టుండి లో జ్వరం,షాక్,కండరాల నిస్సత్తువ, షుగర్ శాతం తగ్గిపోవడం, జాండీస్. డీహైడ్రేషన్, లో బి.పి. కీళ్ళనొప్పులు, అయోమయం, ఫిట్స్,వణుకు ఉంటుంది.

వ్యాధి నిర్ధారణః లంబార్ పంక్చర్ చేసి సెరిబ్రోనల్ ద్రవాన్ని తీసి పరీక్షంచాలి. కల్చర్ చేయాలి. తెల్లరక్త కణాలు, ప్రొటీన్స్ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. గ్లూకోజ్ శాతం తక్కువగా ఉంటుంది. టెంపరేచర్,బి.పి. చెక్ చేస్తూ ఉండాలి. ఛాతీ ఎక్స్‌రే, రక్తం, మూత్ర పరీక్షలు, కల్చర్ చేయించాలి. బ్రెయిన్ సి.టి. స్కాన్ చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి.

కాంప్లికేషన్స్: వ్యాధి లక్షణాలు కన్పి ంచిన తర్వాత 10% మంది 1-2 రోజుల్లో చనిపోతారు. మరో 10-20% మంది మతిస్థిమితం, మూర్ఛలు, షాక్,కోమా, నాడీమండలం వ్యాధులతో బాధపడతారు కంటి చూపులో తేడా, చెవులు, సరిగా విన్పించవు. పక్షవాతం, సెప్టిసేమియా బ్రెయిన్ డామేజ్, మెంటల్ ఫంక్షన్స్ తక్కువగా ఉంటాయి. మెదడు దెబ్బతింటుంది. ఏకాగ్రత ఉండదు. డల్‌గా అయోమయంగా ఉంటారు. ఆర్గాన్ ఫెయిల్యూర్ ఉంటుంది. పిల్లలు రెండు వారాల్లో రికవరీ అవుతారు.

జాగ్రత్తలుః చికిత్సః మెనింజైటిస్‌ని నిర్ధారించిన తర్వాత పిల్లలు లేదా పెద్దవారిని సపరేట్‌గా ఉంచాలి. చీకటిరూమ్‌లో ఉంచాలి. నొప్పి ఎక్కువగా ఉండే పెయిన్ కిల్లర్స్, ఆంటీబయాటిక్స్, స్టీరాయడ్స్, పారాసిటమల్ మందులు వాడాలి. తలనొప్పి ఎక్కువగా ఉండే తలపై ఐస్‌క్యాప్ పెట్టాలి. సెడెటివ్‌స ఇవ్వడం మంచిది. మలబద్ధకం ఉండే ఎనిమా ఇవ్వడం మంచిది. కదలకుండా ఒకప్రక్కనే ఉన్న రోగి పొజిషన్‌ను మారుస్తూ ఉండాలి. లేకపోతే బెడ్‌సోర్స్ వస్తాయి. రోగి అప్రమత్తనంగా మల మూత్ర విసర్జన చేస్తే గమనించి వెంటనే శుభ్రం చేయాలి. డీహైడ్రేషన్ లేకుండా ఫ్లూయిడ్స్ ఎక్కించాలి. టెంపరేచర్‌ని కంట్రోల్ చేయడం, ఇన్ఫెక్షన్‌ని తగ్గించడం ముఖ్యం. చంటిపిల్లల దగ్గర జలుబు,శ్వాసకోశ వ్యాధులున్నవారు పోరాదు. వ్యాధినిరోధక శక్తి తక్కువగా లేకుండా మంచి పోషకాహారం, నిద్ర, ఎక్సరేసైజ్ చేయాలి. ఉంటే మెనింౖజెటిస్ రోగులు ఎంత త్వరగా కోలుకుంటే అంత త్వరగా కాంప్లికేషన్స్ తగ్గుతాయి. నీళ్ళు ఎక్కువగా త్రాగడం,కొబ్బరినీళ్ళు.పాలు, మజ్జిగ, పండ్లు, పండ్ల రసాలు,తేనె, ఖర్జూరాలు, బాదం,జీడిప్పులు,గింజలు ఎక్కువగా తీసుకుంటే అంత మంచిది. దీర్ఘకాలిక వ్యాధులున్నవారు సరైన చికిత్స తీసుకోవడం మంచిది. ఏ కారణం వల్ల మెనింజైటిస్ వ్యాధి వచ్చిందో ఎంత త్వరగా నిర్ధారిస్తే సరైన చికిత్స ఇవ్వడానిక వీలవుతుంది. కాబట్టి పిల్లల్లో ఏ కారణం వల్లనైనా తీవ్రమైన జ్వరం,వ్యాధి లక్షణాలు కన్పిస్తే వెంటనే హాస్పిటల్‌లో చేర్పించడం మంచిది.- జ్వరం ఎక్కువగా ఉంటే టెంపరేచర్ తగ్గడానికి తడిగడ్డతో తుడవడం, ఫ్యాన్ కింద ఉంచడం, బట్టలు వదులు చేయడం మంచిది. - మెనింజైటిస్ వచ్చిన పిల్లవాడ్ని వెల్లకిలా పరుండబెట్టిన ఎడల ఒక కాలు ముడుచుకొని, రెండవ కాలు చాచుకొని ఉంటాడు. ముడుచుకున్న కాలును మనం సాగదీసిన ఎడల బాధతో రెండవ కాలును ముడుచుకోవడం దీని ప్రత్యేకత. కొందరిలో వ్యాధి లక్షణాలు నిదానంగా మొదలై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. ఇది రోగి వయస్సు,వ్యాధి తీవ్రత, రోగనిరోధక శక్తిని బట్టి ఉంటుంది. కొన్ని దేశాల్లో మెనింజైటిస్ రాకుండా వాక్సిన్ (హెచ్.ఐ.బి) ఇవ్వడం జరుగుతుంది. ❐

నిత్య పరిమళభరితం

శరీరతత్వాన్ని బట్టి కొందరి శరీరం స్నానం చేసిన కొద్దిసేపటికే చమట వాసన వ్యాపిస్తుంది. ఇలాంటి వారు నలుగురిలోకి వెళ్లాలంటే న్యూనతకు గురవుతుంటారు. ఈ సమస్య నుంచి బయటపడి, శరీరం సుగంధాల వాసనను వెదజల్లాలంటే-

◆ ఒక శుభ్రమైన కాటన్ వస్త్రాన్ని సబ్బునీళ్లతో తడిపి చర్మపు ముడతల్లో రుద్దితే బాక్టీరియా నిర్మూలన సమర్థవంతంగా జరుగుతుంది. ఒకవేళ సమస్య తీవ్రంగా ఉంటే ఒక బాత్‌టబ్‌లో నీళ్ల నింపి మూడుకప్పుల టొమాటో రసం కలిపి పావుగంట పాటు శరీరాన్ని నాననివ్వాలి. స్నానం చివర్లో నీళ్లకు మంచిగంధం నూనె లేదా మరేదైనా అరోమా నూనెను చేర్చితే రోజంతా చర్మం తాజాగా ఉంటుంది.

◆ ఆల్కహాల్ లేదా వైట్ వెనిగర్ లేదా యాపిల్ సిడర్ వెనిగర్‌ని బాహుమూలల్లో డియోడరెంట్ మాదిరిగా దూదితో అద్దుకోవాలి. వీటి వాసన కొద్ది నిముషాల్లోనే ఆవిరైపోయి చర్మం రోజంతా తాజాగా ఉంటుంది.

◆ మొక్కజొన్న పిండిని వంటసోడాను సమ పాళ్లలో కలిపి సువాసన కోసం మంచిగంధం నూనె కొన్ని చుక్కలు చేర్చి పొడిచర్మంమీద పౌడర్‌లా ప్రయోగించాలి. అవసరమనుకుంటే దీనిని బేబీ టాల్కం పౌడర్‌తో కలిపి ప్రయోగించవచ్చు.

◆ వెల్లుల్లి, ఉల్లి, మసాలాలు, కెఫిన్ ఉత్పత్తులు వంటివి శారీరక జీవక్రియను వేగవంతం చేసి చమటను పెంచుతాయి. దోసకాయ తోటకూర, వంటివి తీసుకోవాలి, నీరు ఎక్కువ తాగాలి. ❐



అమ్మకు అసంతృప్తి బిడ్డకు అశాంతి



ఉద్యోగం చేస్తున్న మహిళలకు తమ వృత్తుల్లో సంతృప్తి లేకపోతే ఆ ప్రభావం వారి పిల్లల మీద పడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరిశోధనల నిమిత్తం వీరు 50మంది నర్సరీ తరగతుల పిల్లలను ఎంపిక చేసుకుని వారిని అధ్యయనం చేశారు. ఈ అధ్యయనంలో భాగంగా వారు ఈ పిల్లల్లో 'కార్టిసాల్' అనే ఒత్తిడిని కలిగించే హార్మోన్ల స్థాయి ఎంత వరకు ఉందో పరిశీలించారు.

ఇది ఒక ఉత్తేజాన్ని కలిగించే హార్మోను. రక్త పోటుని, రోగనిరోధకశక్తిని క్రమబద్ధం చేస్తూ, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల్ని శరీరం వినియోగించుకునే తీరుని ఈ హార్మోను నియం త్రిస్తుంది. మూడు, నాలుగు సంవత్సరాల వయ సున్న పిల్లల నుంచి ఉదయం, సాయంత్రం వారి లాలాజలాన్ని సేకరించారు. అలాగే ఈ పిల్లల తల్లులు పనిచేసే ప్రదేశంలోని, కుటుంబంలోని పరిస్థితుల్ని పరిశీలించారు. ఈ పరిశీలన నిమిత్తం ఆరునెలల కాలాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. తమ వృత్తుల్లో ఎక్కువ సంతృప్తిని పొందలేని, తీవ్రమైన అసహనాన్ని కలిగి వున్న తల్లుల పిల్లల్లో 'కార్టిసాల్' హార్మోను అవసరం ఎక్కువ ఉన్నట్టు అందువల్ల వారిలో దాని ఉత్పత్తి ఎక్కువగా ఉన్నట్టు పరిశోధనలో గమనించారు. తమ వృత్తి ఉద్యోగాల్లో ఎక్కువగా ఆనందాన్ని పొందే తల్లుల పిల్లల్లో ఈ పరిస్థితి లేదు. ❐



మొహమాటపడితే నష్టం మనకే!



జీవితంలో చాలామంది ఒకవిధమైన సందర్భాలు ఎదుర్కొంటూ ఉంటారు. ఇంట్లో పెద్దవాళ్లు లేదా బయట ఆఫీసులో సహఉద్యోగులు లేదా పై అధికారులు మీకు తెలిసిన విషయాలనే, ఇదివరకు వారు చెప్పిన సంగతులనే మళ్లీ మళ్లీ చెప్పటం, పని విషయంలో మీకు తెలిసిన వాటినే వివరించడం చేస్తుంటారు. అటువంటపుడు నిర్మొహమాటంగా ఆపమనలేరు. అలాగని సమయం వృథా చేసుకుంటూ వినలేరు. తమ సమయం వృథా అయిపోతుందనే బాధ ఒకవైపు ఉంటే, వారిని వారిస్తే అప్పటి వరకు ఉన్న సత్సంబంధాలు పోతాయేమో అనే బాధ మరొక పక్క పీడిస్తుంది. మరి అప్పుడు ఏం చేస్తారంటే:

- ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ ఉండక తప్పనిస్థితి మీకుండవచ్చు. కానీ మీకున్న ఒక సౌకర్యం ఏమిటంటే మీ మనసుని అక్కడ ఉంచాల్సిన పనిలేదు.
- మాకు అన్నీ తెలుసు అన్నట్టు ఉపన్యాసాలు ఇచ్చేవారికి మీరు ఇవ్వగల మంచి సమాధానం ఇదే. మనసుని, ఆలోచనల్ని అక్కడ ఉంచకపోవటం. అయితే ఆ విషయం ఎదుటివారికి తెలియకుండా జాగ్రత్తపడాలి కదా, అందుకే అప్పుడప్పుడు ఓ చిరునవ్వు, ఓ తలాడింపు ఉంటే వారి మాటలు వినడం లేదనే సందేహం రాదు. అయితే పొరబాటున కూడా మాట్లాడకండి దొరికిపోయే ప్రమాదం ఉంటుంది మరి.
- 'అంత ఓపిక లేదు, ఆలోచనలు ఒకచోట మనిషిని ఒకచోట ఉండలేను, మరొక ఉపాయం లేదా'- అని మీరంటే అలాంటిది కూడా ఒకటి ఉంది. వారు ఆయా మహత్తర సంగతులు ఎత్తగానే- మీరూ అంతే ఒడుపుగా మాటలు మొదలుపెట్టాలి. ఆ మాటలు ఎలా ఉండాలంటే- 'ఆ... గుర్తుంది. అలాంటి విషయాలు నేనెలా మర్చిపోతాను. మీరు చెప్పారు ఒకసారి. మీరు ఒక్కసారి చెప్పా రంటే చాలు అలా పొల్లుపోకుండా గుర్తుండిపోతుంది. ఇప్పుడు చెప్పమన్నా ఒక్క అక్షరం కూడా తప్పుపోకుండా చెప్పేస్తాను....' ఇలా ఆయా సందర్భాలను, మనుషులను బట్టి మీ తెలివితేటలు జోడించి చెప్పేయవచ్చు. ❐

నెల్లూరు పునుగులు

కావలసినవి

బియ్యం-అరకిలో
మినపప్పు-పావుకిలో
పచ్చిశనగపప్పు-100గ్రాములు
నూనె-తగినంత
ఉల్లిపాయలు-2 (సన్నగా తరగాలి)
పచ్చిమిర్చి-పది, అల్లం-చిన్నముక్క
జీలకర్ర-టీ స్పూన్, ఉప్పు- తగినంత
వంటసోడా-పావు టీ స్పూన్

తయారుచేసే విధానం

మినపప్పు ఓ పూట ముందుగా నానపెట్టి ఉంచాలి. బియ్యం కూడా ఓ పూట ముందుగానే కడిగి నానపెట్టి ఉంచి, మినపప్పు వేసి కలిపి మెత్తగా రుబ్బాలి. పచ్చిశనగపప్పును ఓ గంట ముందుగానే నానపెట్టాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం సన్నని ముక్కలుగా కోయాలి.

రుబ్బుకున్న పిండిలో పచ్చిశనగపప్పు, ఉల్లి, అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు, వంటసోడా వేసి వడలపిండి కన్నా కాస్త మెత్తగా కలపాలి.

మీడియం సైజులో పిండిముద్దను తీసుకుని గుండ్రంగా చేసి నూనెలో వేసి బాగా వేయించాలి. వీటిని వేడివేడిగా వేరుశనగ పచ్చడి లేదా ఎర్రపచ్చడితో తింటే బాగుంటాయి.

కాస్త పుల్లగా తినాలనుకుంటే పిండిలో అన్నీవేసి కలిపి ఓ పూట నిల్వ ఉంచి వేస్తే పిండి పులిసి రుచిగా ఉంటాయి. అయితే అజీర్తి ఉన్నవాళ్లకి పులవకుండా ఉంటేనే మంచిది. ❐



వనవాసంలో రామరాజ్యం

ఆధ్యాత్మికం

"శ్రీరాముడు అరణ్యవాసానికి వెడలినప్పుడు అయోధ్యావాసులు విషాదంలో మునిగిపోయారు. కాని ఆయన అరణ్యవాసం వనవాసులకు, పశు, పక్షి, మునిజనులకు స్థిరమైన జీవితాన్ని ప్రసాదించింది. ఋషులు ప్రశాంతంగా తపస్సు సాగించారు. భిల్లులు, కోయలు, గోండులు మొదలైన వనచరులు రాక్షసుల నుండి భయము లేకుండా! ఆనందంగా జీవించారు. పుష్కలంగా ఆహారం లభించింది. పుట్ట-తేనెలు పండ్లు, కందమూలాలు భేదభావం లేకుండా అందరం కలిసి పంచుకున్నారు.

శ్రీరాముడు నివసించే అరణ్యం అంతా ఒక రాజ్యము. ఆ రాజ్యానికి రాజు వివేకం. శ్రీరాముడు వివేకాన్ని ఎప్పుడూ కోల్పోలేదు. వివేకానికి మంత్రి వైరాగ్యం. శ్రీరామునికి సలహాలు ఇచ్చేవారంతా వైరాగ్యాన్ని కలిగిన ఋషులు. వారంతా భౌతిక వాంఛలు లేనివారు. రాజుకు అహింస, సత్యము పలుకుట, బ్రహ్మచర్యము, అపరిగ్రహము అనగా ఇతరుల నుండి ఏమి తీసుకోకపోవడము అనేవి రాజుకు లక్షణాలు. ధర్మసూక్ష్మము చాలా విచిత్రమైనది. అహింసా పరులయిన వారిని బాధించిన వారిని మాత్రమే శ్రీరాముడు సంహరించాడు. ఆయన వనవాసంలో సంచరిస్తూ ఉండగా ఒకచోట ఎముకల గుట్ట ఒకటి కనబడింది. అక్కడి వారిని అడుగగా, రాక్షసులు చంపి తిన్నవారివని, అక్కడివారు చెప్పారు. ఆయనకు చాలా కోపము వచ్చింది. వెంటనే కోదండం సంధించి సమూలంగా రాక్షసులకు నిర్మూలిస్తానని శపథం చేసాడు. ఆ అరణ్యానికి రాజధాని పర్వతం. "శౌచము" అనగా యమము, సంతోషము, తపస్సు, ఈశ్వరధ్యానము వనరాజు లక్షణాలు. వనరాజుకు సుబుద్ధి, శాంతి అనే ఇద్దరు రాణులు కలరు. వారు ఎల్లప్పుడు వివేకిని అంటిపెట్టుకుని సలహాలు ఇస్తూ ఉంటారు. మంచి మనస్సు ఈ రాజ్యానికి కోశాగారము. ఈ కోశాగారము ఎప్పుడు ఖాళీ కాకుండా చూసుకోవాలి. ఈ విధంగా శ్రీరాముని వనవాసము ప్రారంభం అయింది. "నగరము" అనగా అడవి వనసంపదలతో, తులతూగుతూ ఉంది. కాలానుసారము జరుగవలసినవి అన్నా! సక్రమంగా జరుగుతున్నాయి. భరతుడు శ్రీరాముని దర్శించి, ఆయనను అయోధ్యా నగరానికి తీసుకుని వెడదామని, ససైన్యంగా, వశిష్ఠుని వంటి గొప్ప ధార్మికవేత్తలతో, కౌసల్య, సుమిత్ర, కైకేయిలతో అరణ్యమార్గాన వస్తున్నాడు. దారిమధ్యలో ఆయనకు ఋషి వాటికలు దర్శనమిచ్చాయి. యజ్ఞ యాగాదులు చక్కగా జరుగుతున్నాయి. ప్రకృతి కూడా ప్రశాంతంగా ఉంది. భరతుని సైన్యం కూడా! ఏమాత్రము అలజడి లేకుండా, చక్కగా సాగుతోంది. వారి మనసులలో అక్కడి వాతావరణము ఆధ్యాత్మిక భావాలను ప్రవేశపెట్టింది. జంతువులు పరస్పరం వైరాన్ని మాని స్నేహంగా సంచరించసాగాయి. వారి వారి మనస్సులలో కోరికలు గ్రహించినట్లుగా అక్కడ ఉండే కోలలు, కిరాతులు మొదలైన వనచరులు, మధురమైన పండ్లను చక్కటి తేనెను ఆకుదొన్నెలలో తెచ్చి ఇచ్చారు. భరతుడు వారి యోగక్షేమాలు విచారించి వారికి, ధనాన్ని ఇవ్వడానికి ప్రయత్నించగా వారు తిరస్కరించారు. రాముడు నడచిన ప్రదేశంలో ఎవ్వరికి ఏమి కొరత ఉండదని స్పష్టము చేసారు. అందుకే "అన్నమో! రామచంద్రా" అనే మాట మన తెలుగునాట పుట్టింది. శ్రీరాముడు ఎక్కడయితే సంచరించాడో అక్కడ ఎవ్వరికి కొరతలేదు. భరతుడు పరివారంతో వస్తున్నట్లు తెలిసి భరద్వాజ ఋషి వారి ఆతిథ్యం ఇవ్వ సంకల్పించాడు. వెంటనే అణిమాది అష్టసిద్ధులు ప్రత్యక్షం అయ్యాయి. అవి ఋషికి ఆ అవకాశము వాటికి ఇవ్వమని పదేపదే ప్రార్థించాయి. ఆయన అంగీకరించాడు. అవి ఆయన శిష్యుల ఆకారాలు ధరించి, భరతునికి మిగిలిన వారికి దేవేంద్ర భోగాలు అందించాయి. భరతుడు చిత్రకూట పర్వతము వద్ద, ఆశ్రమంలో ఉన్న శ్రీరాముని వద్ద వెళ్లి, ఆయన దృఢనిశ్చయాన్ని మార్చలేక ఆయన పాదుకలు తీసుకుని అయోధ్యకు వెళ్లిపో యాడు. శ్రీరాముడు చిత్రకూట పర్వతాన్ని సీతాలక్ష్మణులతో వదిలి దక్షిణదిశగా ప్రయాణము సాగించాడు. దారిమధ్యలో అనేకమంది రాక్షసులను సంహరిం చాడు. అత్రి మహర్షి ఆశ్రమం చేరుకున్నాడు. అక్కడ సీతాదేవి అనసూయాదేవి వలన అనేక కథలు, నీతులు తెలుసుకుంది. దివ్యాభరణాలు ఆమెకు అనసూయాదేవి ఇచ్చింది. ఈవిధంగా శ్రీరాముని అరణ్యవాసం జరిగింది. **- ర్యాలి రమాసీత**

వార్తాఫలం

మేషం: యత్నకార్య సిద్ధి, వాహనయోగం, లాభాలు. వృత్తి వ్యాపారాల్లో సామాన్య ధనలాభాలను పొందుతారు. సుఖాన్ని అనుభవిస్తారు. వాహన మరమ్మత్తులు చేస్తారు. విశాల హృదయంతో వ్యవహరిస్తారు.

వృషభం: ఆరోగ్య లోపం, దూరదేశ ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగస్తులు ప్రమోషన్స్‌తో పాటు గౌరవమర్యాదలు పొందుతారు. ధార్మిక చింతనతో రోజంగా గడుపుతారు. వ్యాపారరంగంలోని వారికి అనుకూలం.

మిథునం: గృహసౌఖ్యం, వాహనయోగం, ఆరోగ్యం. వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. విశేషధనలాభాలకు అవకాశం. క్రీడాకారులు మంచి ఫలితాలను సాధించగలుగుతారు.

కర్కాటకం: వ్యసనాలచే డబ్బువృధా. వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఆపదలకు అవకాశం. కావున వాహనాన్ని నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించడం మంచిది. మానసిక ఆందోళలకు అవకాశం.

సింహం: కార్యసాధన, సామాన్య ధనలాభాలు, సుఖం. కొన్ని సమస్యలకు అవకాశం. సొంత నిర్ణయాలను తీసుకుంటారు. దారి, తెన్నూ లేని వ్యవహారాలను ఒక గాడిలో పెట్టడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య: ఇంటి యందు సమస్యలకు అవకాశం. వాహనయోగం. వినోద కార్యక్రమాలకు, విలాసాలకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఖర్చులు ఆలోచింప చేస్తాయి. ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు.

తుల: పుత్రపుత్రిక మనోవేదనలు, శంరతువులచే హాని మనోల్లాసానికి గురవుతారు. నూతన రంగంలోని వారి తోటి పరిచయాలు ఏర్పడతాయి. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండగలుగుతారు.

వృశ్చికం: చంచలత్వం, జాయింటు సమస్యలు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. శుభవార్తా శ్రవణం చేస్తారు. సలహాలు, సూచనలు ఇచ్చే వారు అధికంగా ఉంటారు. నిందారోపణలకు గురిచేస్తున్న వారిని గుర్తిస్తారు.

ధనుస్సు: బంధుమిత్ర సుఖజీవనం, ఆనందోతాహాలు. శారీరక బాధలు వెంటాడుతాయి. మనోల్లాసములు. పార్ట్‌టైం జాబ్ వర్క్‌లను సంపాదించుకోగలుగుతారు. ఆశించిన రుణాలను అందుకోగలుగుతారు. ప్రతి విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుంటారు.

మకరం: వృధా కాలక్షేపములు, ధనలాభాలు, కీర్తి వృత్తియందు ధనయోగ్యతను సాధిస్తారు.అధికార సందర్శనాలు చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. గృహాలంకరణలకు ప్రాముఖ్యతనిస్తారు. ఉపయుక్తమైన ఒప్పందాలు.

కుంభం: మనోవ్యధ, పుత్రపుత్రికల వివాహ విద్యా చర్చలుకొన్ని చికాకులకు అవకాశం. వృత్తి ఉద్యోగాలందు వ్యతిరేకతలకు అవకాశం. ఆహార నియమాలను పాటించడం చెప్పదగినది. ప్రయాణాలు లాభిస్తాయి.

మీనం: కార్య సిద్ధిని ప్రసాదిస్తాయి. ధనలాభాలు కలుగును. అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటారు. తొందరపాటు, దుడుకుతనం కలిగి ఉంటారు. చెల్లింపుల విషయమై ఎక్కువగా ఆలోచిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మహానటి చిత్రంలో



అందం.. అభినయంతో ఒక తెలుగమ్మాయి అంటే ఇలా ఉండాలి.. అని వెండి తెరపై చూపించిన అలనాటి తార సావిత్రి.. ఆ మహానటి జీవితంలోని ఊహించని మలుపులు, అనుకోని ఘటనలు చాలా మందికి తెలియదు.. ఆ సందేహాలన్నీ జవాబులేని ప్రశ్నలుగానే మిగిలిపోతాయి.. అందుకే ఆ సందేహాలన్నింటినీ తీర్చి ఆమె జీవితాన్ని మన కళ్లముందుకు నాగ్ అశ్విన్ అనే దర్శకుడు తీసుకురాబోతున్న సంగతి తెలిసిందే. మహానటి గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఇప్పటికే పాత్రలన్నింటినీ సెలక్ట్ చేసింది టీం.. సావిత్రిగా కీర్తి సురేష్, అలాగే సావిత్రి భర్త అయిన జెమినీ గణేషన్ పాత్రలో దుల్కర్ సల్మాన్ కనపడనున్నారు..ఇక సావిత్రి జీవితాన్ని ఒక దారిలో నడిపించిన ఓ వ్యక్తిపాత్రలో విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్‌ని సెలక్ట్ చేశారు.. ఆయన చేయబోయే పాత్ర ఎవరిదో కాదు.. సావిత్రి జీవితాన్ని ఒక్కసారిగా మార్చిన ఓ నిర్మాత క్యారెక్టర్..అనేక చిత్రాలకు బి.నాగిరెడ్డి గారితో సహనిర్మాతగా కొనసాగిన అల్లూరి చక్రపాణి..ముఖ్యంగా మిస్సమ్మ , మాయాబజార్, గుండమ్మకథ వంటి చిత్రాల్లో సావిత్రి నటించిన విషయం తెలిసిందే.. అయితే ఆ చిత్రాలను విజయ బ్యానర్‌లో నాగిరెడ్డిగారికి భాగస్వామిగా ఉంటూ చక్రపాణిగారు నిర్మించారు.. దీంతో ఆపాత్ర సినిమాలో చాలా కీలకమైంది కావటంతో ప్రకాష్‌రాజ్‌ను ఎంచుకున్నారు.

మా నమ్మకం నిజమైంది

నేను కూడ హార్రర్ కామెడీ చిత్రాలు నిర్మించాలనేంతగా, ఆనందో బ్రహ్మా సూ ్ఫర్తి నింపిందని అన్నారు. దిల్‌రాజు. తాప్సీ ప్రధాన పాత్రధారిణిగా మహి వి.రాఘవ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆనందో బ్రహ్మా ఇటీవల విడుదల ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఈ సందర్భంగా చిత్ర



బృందంవిలేకరులతో మాట్లాడింది.. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, దెయ్యాలే మయనుషులకి భయపడితే ఎలా ఉంటుందనే ఓ కొత్త ఆలోచనతో తీసిన సినిమా ఇది. శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిషోర్ , తాగుబోతు రమేష్, షకలక శంకర్‌లపై 40 నిముషాల పాటు నడిచిన సన్నివేశాలు చాలా బాగున్నాయి.. రివర్స్ హార్రర్ కామెడీ చిత్రమిది.

కథానాయిక ప్రాధన్యంతో కూడి ఇలాంటి చిత్రాల ఆడినపుడే మరిన్ని విభిన్నమైన చిత్రాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రేక్షకులు సినిమాని ఆదరిస్తున్న విధానం సంతృప్తినిస్తోందన్నారు దర్శకుడు మహి వి. రాఘవ్ . నిర్మాత విజయ్ మాట్లాడుతూ, ఓవర్సీస్‌లోనూ చక్కటి ఆదరణ లభిస్తోందన్నారు.. తాప్సీ మాట్లాడుతూ, మంచి సినిమా అవుతుందనే నమ్మకంతో మేం కష్టపడ్డామని, ఆ నమ్మకం నిజమైందని అన్నారు.. కార్యక్రమంలో రాజీవ్ కనకాల, తాగుబోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తేజ హీరోగా తొలి చిత్రం







చూడాలని ఉంది. ఇంద్ర, యువరాజుతోపాటు దాదాపు 50 సినిమాల్లో బాలనటుడిగా తెరపై కనువిందు చేసిన మాస్టర్ తేజ.. ఇపుడు తేజగా మారి హీరోగా పరిచయం అవుతున్నాడు.. ఈ లాంచింగ్ చిత్రాన్ని బెక్కెం వేణుగోపాల్ (గోపి) నిర్మిస్తున్నారు.. ప్రముఖ నిర్మాత శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి సంస్థలో దర్శకత్వ విభాగంలో దాదాపు 8 ఏళ్ల పనిచేసిన హరి ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.. నిర్మాత గోపి మాట్లాడుతూ, కథ అద్భుతంగా కుదిరిందన్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే యూత్‌ఫుల లవ్‌స్టోరీ అన్నారు.. కుటుంబ సమేతంగా చూసేలా ఉంటుందన్నారు.. సెప్టెంబర్ 15 నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుందన్నారు.. ఉయ్యాల జంపాల, స్వామిరారా, చిత్రాలకు స్వరాలను సమకూర్చిన సంగీత దర్శకుడు సన్నీ ఎంఆర్ మా సినిమాకు బాణీలిస్తున్నారు.. ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.



కొద్దిసేపైనా చేయాల్సిందే!

టాలీవుడ్‌లో , కోలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్నసమంత టాలీవుడ్ హీరో నాగచైతన్యతో మరికొద్దిరోజుల్లో పెళ్లిపీటలెక్కబోతున్నారు.. ఆమె సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన కెరీర్‌ని జాగ్రత్తగా ప్లాన్ చేసుకుని సినిమాల్లో దూసుకుపోతున్నారు.. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో తన పర్సనల్ ప్రొఫెషనల్ విషయాలను పంచుకుంటూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారామె.. ఖాళీ సమయాల్లో ఎక్కువగా జిమ్ములోనే గడుపుతూ బాడీఫిట్నెస్ పై ఎక్కువగా కాన్సంట్రేట్ చేసున్నామె.. అలాగే తాను జిమ్‌లో ట్రైనింగ్ అవుతున్న ఫొటోస్‌ని వీడియోస్‌ని ఎప్పటికపుడు సోషల్ మీడియాలో పోస్ట్‌చేస్తూ తన అభిమానులకి చేరవేస్తూ ఉంటారు..

మావయ్యకు ఆయన స్టార్ శిష్యుడు



ఈనెల 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన కోడలు ఉపాసన కామినేని ఆయనకు ఓ ప్రామిస్ చేశారు.. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆమె ఆ ప్రామిస్ ఏమంటో రివీల్ చేశారు.. తన మామగారు తనకు ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ రామ్‌చరణ్ అని పేర్కొన్నారు. ఈ పుట్టినరోజునాడు కుటుంబాన్ని, చరణ్‌ను సంతోషంగా ఉంచుతానని మామయ్యకు మాటిచ్చానని , అది తనకో అందమైన బాధ్యతని చెప్పుకొచ్చారు ఉపాసన. అలాగే మావయ్యకు నేనంటే ఎంతో నమ్మకం. నేను ఏ పనిచేసినా బాగా చేస్తానని నమ్ముతారు.. అయినా ఇంకా బాగా చేయమని ప్రోత్సహిస్తారు.. ఉద్యోగం చేసే ఆడవాళ్లంటే ఆయనకు ఎంతో నమ్మకం, గౌరవం. చరణ్‌కు నాన్నంటే ఎంతో ప్రేమ, గౌరవం. ఏ తండ్రైనా కొడుకు నుండి ఆశించేంది వాటినే.. ఆయన 150వ సినిమా మాకందరికీ ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన సినిమా.. మావయ్య అన్నటిలో మాస్టర్ అయితే చరణ్ ఆయకు స్టార్ శిష్యుడు అవుతారు' అంటూ పేర్కొన్నారామె.

సెన్సార్‌కి సిద్ధమైన బెస్ట్ లవర్స్



శ్రీకరణ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నంది వెంకట్‌రెడ్డి దర్శకత్వంలో నిర్మాత గొంటి శ్రీకాంత్ చిత్రం బెస్ట లవర్స్, శ్రీకరణ్, అమృత , ప్రీతి ప్రధాన పాత్రదారులుగా తెరకెక్కిన ఈచిత్రీకరణ పూర్తిచేసుకుని సెన్సార్‌కు సిద్ధమైంది.. ఈసంరదర్భంగా చిత్ర నిర్మాత గొంటి శ్రీకాంత్ మాట్లాడారు.. ప్రేమకు సరికొత్త నిర్వచనం తెలిపే చిత్రం బెస్ట్ లవర్స్ అన్నారు.. దర్శకుడు నంది వెంకట్ ఈచిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని తెలిపారు.. ప్రతి ప్రేమికుడు, ప్రేమికురాలు చూడాల్సిన చిత్రమిదని అన్నారు.. మంచి మ్యూజిక్ కుదిరిందని తెలిపారు.. సాయికిరణ్ అందించిన ఇటీవలే విడుదలై మంచి స్పందన రాబట్టుకుందన్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షనఖ పనులన్నీ పూర్తయ్యాయని, సెన్సార్ పూర్తిచేసుకుని అతి త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని అన్నారు..

ఆ హక్కు ఎవరికీ లేదు

తెలుగులో దేవదాసు, సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత మహేష్ సూపర్‌హిట్ సినిమా పోకిరితో స్టార్‌హీరోయిన్‌గా మారిన నటి ఇలియానా. తాజాగా బాలీవుడ్‌లో సెటిలయ్యారు.. తరచూ తన అభిప్రాయాల్ని సోషల్ మీడియాలో నిర్మొహమాటంగా తెలుపుతూ సంచలనంగా నిలుస్తూ ఉంటారామె.. తాజాగా ఆమె తన పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిని ఉద్దేశించి చేసిన ట్వీట్లు హాట్ టాపిక్ అయ్యాయి. ట్విట్టర్‌లో ఆమె స్పందిస్తూ.. 'మనం ఎంత వింత ప్రపంచంలో జీవిస్తున్నాం, నేనొక పబ్లిక్ ఫిగర్,. నాకు లగ్జరీ ప్రైవేట్ లైఫ్ ఉండదని నాకు తెలుసు..కానీ నాతో అనుచి తంగా ప్రవర్తించే హక్కు ఎవరికీ లేదు. అభిమానులు దీని పట్ల కన్ఫ్యూజ్ అవ్వొద్దు.. ఏది ఏమైనా చివరికి స్త్రీని ' అంటూ పేర్కొందీమె.

మ్యూజిక్ ఛాలెంజింగే



అనూప్‌రూబెన్స్ ఇపుడు మోస్ట్ హ్యాపెనింగ్ మ్యూజిక్ డైరెక్టర్.. ఒకవైపు పెద్ద హీరోల చిత్రాలు చేస్తున్నాడు.. మరోవైపు తన వద్దకు వచ్చిన అవకాశాలను వదులుకోవటానికి ఇష్టపడటం లేదు.. పైగా ప్రతి ట్యూన్‌లోనూ కొత్తదనం ఉండేలా ప్రయత్నిస్తున్నారు.. తాజాగా ఆయన రానాతో నేనే రాజు నేనే మంత్రి చేశాడు.. బాలకృష్ణ సినిమా పైసావసూల్ చేస్తున్నారు.. అఖిల్ చిత్రంలో చేతిలో ఉంది. ఈ క్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

నేనే రాజునేనే మంత్రి .. చాలా మంచిస్క్రిప్ట అనుకున్నట్టు గానే హిట్ అయ్యింది..పొలిటికల్ థ్రిల్లర్ తీస్తున్నట్టు తేజగారు చెప్పారు. నాకేమో ఇలాంటి జోనర్ సినిమా తొలిసారి.. అందుకే ఎగ్జయిట్ అన్పించింది.. మ్యూజిక్ కూడ డిఫరెంట్‌గా చేయాలనుకున్నా.. చాలా ట్యూన్లు కంపోజ్ చేశా.. నేను ఎంత తాపత్రయంతో చేసినా, సినిమాకు ఏం కావాలో తేజగారికి చాలా బాగా తెలుసు.. అందుకే ఆయన వాటినే ఎంపిక చేసుకున్నారు. తేజగారితో ఇంతకు ముందు సావిత్రి అనే చేయాల్సింది.. అది వర్కవుట్ కాలేదు.ఆ సినిమా కోసం అప్పట్లో ఆరు పాటలు చేశాం.. వాటిలో రెండింటిని ఈసినిమా కోసం వాడాం.. జోగేంద్ర, దేవుడితో, పాటలు అలా తీసుకున్నవే.. తేజగారితో కొన్ని ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నా.. దాంతోనే ఈసినిమా కంపోజ్ చేయటం ఈజీ అయ్యింది.

రానాతో పనిచేయటం నాకు ఇది తొలిసారి.. రానా నిగర్వి.. హీరో అనే భావనే ఆయనలో ఉండదు.. ఈసినిమాకు పనిచేయటం వల్ల ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నా.

పూరిసార్‌తో చాలా సినిమాలు చేశాను.. ఆ క్రమంలోనే పూరిసార్ పైసా వసూల్‌కి పిలిచారు.. ఈసినిమాలో బాలయ్యగారు ఒక మంచి పాట కూడ పాడారు.. చాలా బాగా పాడారు.. ఆయనతో పాట పాడించాలనే ఐడియా నాదీ, పూరిగారిదీ,, బేసిగ్గా బాలయ్యగారికి సంగీతం అంటే ఇష్టం..సినిమా మ్యూజిక్ సిట్టింగ్స్ సమయంలోనూ ఆయన పాల్గొంటారు.

అఖిల్‌తో కూడ ఓ సినిమా చేస్తున్నాను. అందులోనూ అఖిల్‌తో ఓ సినిమా పాట పాడాను..

కొత్త దర్శకుడితో పనిచేసినా.. సీనియర్ దర్శకుడితో పనిచేసినా సంగీతం ఎపుడూ చాలెంజింగ్‌గా ఉంటుంది.. ప్రతి దర్శకుడికి ఓ స్టైల్ ఉంటుంది. ఆ స్టైల్‌లో ట్యూన్ చేయటం ఓ సంగీత దర్శకుడిగా చాలెంజింగ్‌గా ఉంటుంది.. ఇప్పుడొస్తున్న వాళ్లలో చాలా మంది కొత్త థాట్స్‌తో వస్తున్నారు.. దాని ప్రతిఫలమే ఇపుడు కొత్తదనం వస్తోంది.. ఎప్పటికపుడు నేను కూడ సంగీతపరంగా అప్‌డేట్ అవుతున్నాను..

ఇరవైఏళ్ల తర్వాత కూడ..

1997లో వచ్చిన టైటానిక్ సినిమా జనాలను ఉర్రూతలూగించింది.. రోస్ అండ్ జాక్ పాత్రలను పోషించిన లీడ్ కపులే.. వీరిద్దరూ ఎవరో కాదు.. కేట్ విన్సెలట్, లియొనార్డో డికాప్రియా ..ఆసినిమా చేసినప్పటి నుంచీ వీరిద్దరూ మంచి స్నేహితులు అయిపోయారు. కేట్ అండ్ లియో మాత్రం అప్పటి నుంచి మంచి స్నేహితులుగానే ఉన్నారు. తాజాగా ఫ్రాన్స్ దేశంలోని సెయింట్ ట్రోపెజ్ ఐలాండ్‌లో ఇద్దరూ కలిసి ఫూల్‌పక్కనే



హాట్‌హాట్‌గా కన్పించారు.లియో నిర్వహించే ఒక ఫౌండేషన్ తాలూకు చారిటీ ఈవెంట్ కోసం కేట్ అక్కడకు వచ్చింది.. అక్కడ నిర్వహించే చారిటీ డిన్నర్‌లో వీరు పాల్గొంటారు. అలా వచ్చిన డబ్బులతో లియో పర్యావరణ పరిరక్షణ కోసం కోట్లు ఖర్చుచేస్తుంటారు. మొత్తానికి ఈ డిన్నర్ ఈవెంట్‌లో తన స్నేహితుడి కోసం కేట్ ఇలా రావటం అందరికీ ఆశ్చర్యాన్ని కల్గించింది..

సిఇఒ రేసులో నలుగురు ఇన్ఫీ అధికారులు

అంతర్గత నైపుణ్యానికే ప్రాధాన్యం



ముంబయి,ఆగస్టు 20: ఇన్ఫోసిస్‌కు సిఇఒ విశాల్‌సిక్కా ఊహించని విధంగా షాక్ ఇచ్చిన తర్వాత ఇక ఆకంపెనీకి కొత్త సిఇఒ ఎంపిక సమస్యాత్మకంగాను, సంక్లిష్టమైన సవాల్‌గానే ఎదుర్కొంటుందని అంచనా. సిక్కా అనూహ్యనిర్ణయంతో వాటాదారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కొందరు ఈ ఆందోళనలతో వాటాలను అమ్మేశారు. వీటన్నింటిని చక్కదిద్దేందుకు సమర్ధుడైన వ్యక్తి సిఇఒగా సిక్కా పోస్టులోనికి రావాలి. ఆ సిఇఒకు కంపెనీ బాధ్యతలేకాక ఐటిరంగంలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు, వీసాల విషయంలో ఇతర దేశాలు తీసుకొస్తున్న కఠినమైన నిబంధనలు అతిపెద్ద సవాళ్లుగా నిలుస్తాయి. కానీ సిక్కాపోస్టులోనికి ఎవరు అర్హులు. సంస్థాగతంగానా బైటనుంచి వ్యక్తులను తెస్తుందాఅన్నదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఇన్ఫోసిస్ తాత్కాలిక సిఇఒ యుబిప్రవీణ్‌రావు, రెండోవ్యక్తి సిఎఫ్ఒ రంగనాథ్ టి మావినకెరే, తర్వాత ప్రెసిడెంట్ డిప్యూటీ సిఒఒ రవికుమార్‌ఎస్, నాలుగో వ్యక్తిగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్, బీమా రంగాల హెడ్ మోహిత్‌జోషి అని పేర్కొంటున్నారు. ఈ నలుగురు వ్యక్తులు సిక్కాపోస్టుకు బరిలో ఉన్నట్లు కంపెనీ వర్గాలు చెపుతున్నాయి. ఈసారి బైట వ్యక్తిని సిఇఒ పోస్టుకు ఎంపిక చేయకపోవచ్చని తెలిసింది. బైటనుంచి వచ్చేందుకు ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో చెలరేగిన పరిణామాలు పరిశీలించిన వ్యక్తులు, సిఇఒలు ఎవ్వరూ ముందుకురాకపోవచ్చని అంచనా. యాజమాన్య పెత్తనం మరింతగా పెచ్చుమీరినంతకాలం బైట వ్యక్తులు జీర్ణించుకోలేరని అంచనా. అందువల్లనే ఇన్ఫోసిస్ తాజాగా అంతర్గతంగానే సిఇఒను నియమించుకోవాలని నిర్ణయించింది. టాటాగ్రూప్ సంస్థలు కూడా ఇదే పద్ధతిని అనుసరించి టిసిఎస్ ఎండిసిఇఒను టాటాసన్స్ ఛైర్మన్‌గా ఎంపికచేసిన సంగతి ఇందుకు ఉదాహరణగా నిపుణులు ప్రస్తావిస్తున్నారు. ప్రస్తుతం కోఛైర్మన్‌గా ఉన్న రవి వెంకటేషన్ ఈ పదవి చేపట్టే అవకాశాలున్నాయని అంచనా. కానీ రు. వెంకటేషన్ వాటిని కొట్టిపారేశారు. తనకు ఆ హాట్‌సీటులో కూర్చోవడం ఇష్టంలేదని చెప్పేసారు. ఇప్పటికే తామున్న వ్యూహంలోనికి రాగల సమర్ధుడైన నాయకుడు తమకు కావాలని ఆయన అన్నారు. తాత్కాలిక సిఇఒగా పదవిలోనికి వచ్చినప్రవీణ్‌రావు 1986 నుంచి ఇన్ఫోలో ఉన్నారు చీఫ్ ఆపరేటింగ్ అధికారి, ఇన్‌ఫ్రా మేనేజ్‌మెంట్ సేవలు హెడ్ వంటి నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. సిఎఫ్ఒ రంగనాథ్ ఇన్ఫోసిస్‌లో 15ఏళ్లనుంచి చేస్తున్నారు. కార్పొరేట్ ఫైనాన్స్, విలీనాలు, కొనుగోళ్లు, కార్పొరేట్ ప్లానింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్ వాటిల్లో బాధ్యతలు చేపట్టారు. అన్ని రంగాల్లో ఇన్ఫోసిస్‌ను గ్లోబల్‌గా ఉన్నత స్థానంలో నిలుచోబెట్టిన ఘనత డిప్యూటీ సిఒఒ కుమార్‌దే. బిఎఫ్ఎస్ఐ అధినేత ప్రెసిడెంట్ జోషి సంస్థవ్యాప్తంగా జరిగేవిక్రయాలు రిపోర్టింగ్ ప్రక్రియలను పర్యవేక్షిస్తారు. కామియోఎస్‌వన్‌కు 2700 ఎంఎ హెచ్ బ్యాటరీ, 13ఎంపి కెమేరా, 8ఎంపి ముందుకెమేరా ఉంది. ఇక్కఆమియో పివన్‌కు 32జిబి అంతర్గత నిల్వ, 8ఎంపి, ఐదు ఎంపికెమేరాలు2700ఎంఎహెచ్‌బ్యాటరీ, 4జి వోల్టేసౌకర్యంఉంది.

అంతర్జాతీయ మార్కెట్లు, నైరుతి పవనాలే దిక్సూచి

వచ్చేవారం మార్కెట్ మంత్రాంగం

ముంబయి, ఆగస్టు 20: అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలు, భౌగోళిక స్థితిగతులు, నైరుతి కదలికలు వచ్చేవారం మార్కెట్లకు దిక్సూచి అవుతాయని అంచనా. కంపెనీల త్రైమాసిక ఫలితాల సీజన్ ముగింపుస్థితికి చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఎక్కువగా విదేశీ అంశాలకే ప్రాధాన్యతనిస్తారు. గత వారం మొత్తం ఉత్తరకొరియా, అమెరికామధ్య తలెత్తిన యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాలతో నీరసించాయి. వారం చివరిలో యుద్ధమేఘాలు తొలగినప్పటికీ సిఇఒల రాజీనామాలతో అమెరికా ప్రెసిడెంట్‌ట్రంప్ రెండు వ్యూహాత్మక బిజినెస్ సలహా మండళ్లను రద్దుచేయడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. వీటికితోడు ఆశించిన స్థాయిలో ద్రవ్యోల్బణం బలపడక పోవడం వల్ల ఫెడ్ రిజర్వు కమిటీ వడ్డీరేట్ల పెంపునకు వెనుకంజ వేస్తోంది. దీనితో అమెరికా యూరప్, ఆసియా మార్కెట్లు బలహీనం అయ్యాయి. గణేశ్‌చతుర్థి సందర్భంగా వచ్చే శుక్రవారం స్టాక్‌మార్కెట్లకు సెలవు ఉంటుంది. వచ్చేవారం ట్రేడింగ్ నాలుగురోజులకే పరిమితం



కానుంది. వచ్చేవారం రేటింగ్స్ సంస్థ కేర్, క్యాస్ట్రాల్ ఇండియా, పిఅండ్‌జి, జిల్లెట్ ఇండియా త్రైమాసిక ఫలితాలు వెల్లడిస్తాయి. ఈనెల 16కల్లా దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాలిక సాధారణ సగటుకంటే నాలుగుశాతం తక్కువ నమోదయినట్లు వాతావరణశాఖ తాజాగా వెల్లడించింది. దీనితో ఇకపై రుతుపవనాల విస్తరణ సెంటిమెంట్‌కు కీలకంగా నిలుస్తోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు పెట్టుబడులు, డాలర్ రూపాయి మారకం విలువలు, ముడిచమురుధరలు వంటి అంశాలకుసైతం ప్రాధాన్యత లేకపోలేదు. ఇన్ఫోసిస్ సిఇఒ విశాల్‌సిక్కా హఠాత్తుగా తన పదవికి రాజీనామా చేయడంతో శుక్రవారం మార్కెట్లు పతనంఅయ్యాయి. ఇన్ఫోసిస్ బోర్డుశనివారం నాటి కీలక సమావేశంలో బైబాక్‌నిర్ణయాలను ప్రకటించనున్నది. ఈప్రభావంఅటు మార్కెట్లపైనా, ఇన్ఫోసిస్‌కౌంటర్‌పైనా ప్రతిఫలిస్తుందని నిపుణుల అంచనా.


ఎబ్బట్ నుంచి చిన్నపిల్లల పోషక ఉత్పత్తులు

ముంబయి,ఆగస్టు 20 దేశంలో పౌష్టికాహార విజ్ఞానంపై పరిశోధన అభివృద్ధిపరంగా అగ్రగామి అయిన ఎబ్బట్ తాజాగా జీవక్రియ సంబంధిత వ్యాధులకుగాను పోషక ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చింది. పోషకాల అవసరం ఎంతో ఉన్న శిశువులకు తక్షణ లభ్యత హెల్త్‌కేర్ ఉత్పత్తులు, పౌష్టికాహార నిపుణులు, ప్రభుత్వ సహకారంతో కొత్త ఉత్పత్తులు అమలుచేస్తోంది. డైట్‌ఫర్ లైఫ్ ఇనీషియేటివ్ కింద దేశంలోకి సంక్లిష్ట ఔషధ ఆహారాలు సులభంగావేగంగా వచ్చేందుకు ఈ కార్యాచరణ బాటలు వేసింది. ఎబ్బాట్‌న్యూట్రిషన్ మెటబాలిక్ ఫార్ములాస్(ఎఎన్ఎంఎఫ్)పరంగా జరిగిన సర్వేలో మొత్తం ప్రతిరోజూ 74వేల మంది శిశువులు జన్మిస్తుంటే వారిలో 74 మంది పోషక లోపాలతో జన్మిస్తున్నారని 27వేల మందికిపైగా శిశువులు ఆరోగ్యదాయకంగా ఉండేందుకు ప్రత్యేక పోషకాలు అవసరమైనవారున్నారని ఆహార ప్రామాణికాల ప్రాధికార సంస్థ సిఇఒ పవన్‌కుమార్ అగ ర్వాల్ వెల్లడించారు. ఎబ్బట్ పౌష్టికాహార బిజినెస్ హెడ్ అమల్ కెల్షికర్ మాట్లాడుతూ అత్యుత్తమ విధానంలో సరైన పోషకాలే ముందు శిశువులకు పునాదులు వేస్తాయన్నారు. ఎబ్బట్ మెటాబాలిక్ ఫార్ములాలు లభించేందుకు చొరవతీసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. మొత్తం మీద ఎబ్బట్ నుంచి వస్తున్న పౌష్టికాహార ఔషధాలుచిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తిని మరింత పెంచుతాయని అంచనా.

రిలయన్స్‌ఎఎంసి ఐపిఒ

రూ.18వేల కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20: అనిల్ అంబానీ ఆధ్వర్యంలోని రిలయన్స్ గ్రూప్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా ఐపిఒ జారీకోసం దరఖాస్తుచేసింది. కంపెనీ విలువలు రూ.18వేల కోట్లుగా పేర్కొన్నది. భారత్‌లో ఒక భారీ అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీ ఐపిఒకు వస్తుండటం ఇదే మొదటిసారి. యుటిఐ మ్యూచువల్ ఫండ్స్ ఐపిఒ ప్రణాళికలకంటే తక్కువ అయినప్పటికీ దీర్ఘకాలం పాటు పనిచేస్తుందని అంచనా. 2008లో రిలయన్స్ పవర్ తర్వాత రిలయన్స్‌గ్రూప్‌నుంచి వస్తున్న మొట్టమొదటి ఐపిఒగా పేర్కొనవచ్చు. రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీ తాజా ఇష్యూలో 2,44,80,000 ఈక్విటీ వాటాలను 1,12,30,200 షేర్లను ఆఫర్‌ఫర్‌సేల్ రూటులోను విక్రయిస్తోంది. రిలయన్స్ కేపిటల్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్‌కంపెనీ రెండూకలిసిన సంస్థగా మొత్తం 2,54,89,800 షేర్లను ఐపిఒద్వారా జారీ చేసేందుకు సెబి వద్ద ముసాయిదా పేపర్లను దాఖలుచేసింది. ఐపిఒ పరిమాణంచూస్తే మొత్తం అధీకృత మూలధనంలో పదిశాతంగా ఉంటుందని రిలయన్స్‌నిప్పన్ అసెట్‌మేనేజ్‌మెంట్ కంపెనీ చెపుతోంది. ఐపిఒద్వారా వచ్చిన నిధులను



కంపెనీ అవసరాలకు వినియోగిస్తుంది. జపాన్‌కు చెందిన నిప్పన్‌లైఫ్, రిలయన్స్ కేపిటల్ అసెట్ మేనేజర్‌గా ఈ రిలయన్స్‌మ్యూచువల్‌ఫండ్‌కు వ్యవహరిస్తోంది. 11.42శాతం మార్కెట్ వాటాతో ఉంది. 3.6 లక్షలకోట్ల నిర్వహణ ఆస్తులున్నాయి. రూ.2.23 లక్షలకోట్లవరకూ మూచువల్‌ఫండ్స్‌ను నిర్వహిస్తోంది. కంపెనీ జెఎం ఫైనాన్షియల్, సిఎల్ఎస్ఎ, నోమురా, యాక్సిస్‌కేపిటల్ సంస్థలను గ్లోబల్ సమన్వయకులుగాను, బుక్ రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగాను నియమించుకుంది. జూన్‌నెలలో ఆర్ఎన్ఎఎం బోర్డు స్టాక్‌ఎక్ఛేంజిల్లో జాబితాచేసేందుకుగాను ఆమోదం తెలిపింది. సంస్థ సిఇఒ సందీప్ సిక్కా మాట్లాడుతూ ప్రాథమికంగా కంపెనీ పదిశాతం వాటాలను మార్చినాటికి జారీచేస్తుందని, మరో 15శాతం వచ్చే మూడేళ్లలో ఐపిఒలు జారీచేస్తుందని, సెబి నిబంధనలకు అనుగుణంగా అందుతుందని వెల్లడించింది.

రూ.13వేల కోట్ల షేర్‌బైబాక్‌కు ఇన్ఫోబోర్డు ఆమోదం

బెంగళూరు, ఆగస్టు 19: ఐటిసేవల రెండోఅతిపెద్దకంపెనీ ఇన్ఫోసిస్ రూ.13వేల కోట్ల ఈక్విటీ షేర్ల బైబాక్‌ను డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. ఒక్కొక్క షేరుధర రూ.1150గా నిర్ణయించింది. మొత్తం 11.3కోట్ల షేర్లను రూ.5 ముఖవిలువ కలిగిన వాటిని రూ.1150ధరకు కొనుగోలుచేస్తుంది. వీటి మొత్తం విలువ రూ.13వేల కోట్లుగా ఉంటుంది. డైరెక్టర్ల బోర్డు ఈకొనుగోళ్లకు అనుమతినిచ్చింది. మొత్తం కంపెనీ అధీకృత మూలధనంలో 20.51శాతంగా ఉంది.11.3కోట్ల షేర్లు లేదా మొత్తం ఈక్విటీ షేర్లలో 4.92 శాతంగా ఉంటుందని కంపెనీ చెపుతోంది. కంపెనీ సిఇఒ విశాల్‌సిక్కా రాజీనామా చేసిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడింది. శుక్రవారంనాటి ముగింపుధర రూ.923.10రూపాయలుతో పోలిస్తే ప్రస్తుత బైబాక్ ధర రూ.1150ను పోలిస్తే కనీసం 226.90 రూపాయలు ఎక్కువ ఉంది. శుక్రవారం నాటిముగింపు ధరకు 18శాతం ప్రీమియం ధరగా ఉన్నట్లు అంచనా. షేర్‌బైబాక్ ఈనెల 22వ తేదీ ప్రారంభిస్తామని వెల్లడించింది. సెక్యూరిటీల లావాదేవీల పన్ను, జిఎస్‌టి, స్టాంపుడ్యూటీ, ఫైలింగ్‌ఫీజులు, సలహాదారుల ఫీజులు, బ్రోకరేజి, నోటిఫికేషన్ ఖర్చులు, ముద్రణ, పంపిణీ ఖర్చులు ఇతరత్రా అయిన ఖర్చులను బైబాక్ ఆఫర్‌లో కలపలేదని వెల్లడించింది. ఈబైబాక్‌ను వాటాదారుల సర్వసభ్యసమావేశంలో ఆమోదించాల్సి ఉంటుంది. బైబాక్‌కోసం డైరెక్టర్ల బోర్డులో కోఛైర్మన్‌రవివెంకటేషన్, విశాల్‌సిక్కా తాత్కాలిక సిఇఒ యుబి ప్రవీణ్‌రావు, సిఎఫ్ఒ ఎండి రంగనాథ్, డిప్యూటీ సిఎఫ్ఒజయేష్ సంఘ్‌రాజ్‌కా, జనరల్ కౌన్సెల్ ఇందర్‌ప్రీత్ సాహ్ని కంపెనీ సెక్రటరీ ఎజిఎస్ మనికంఠలు సభ్యులుగా ఉన్నారు. షేర్‌బైబాక్‌కు రికార్డు తేదీని తర్వాత ప్రకటించాలని బోర్డు నిర్ణయించింది.

వూనిక్ నుంచి షాపింగ్‌కు వూనిక్‌టివి

హైదరాబాద్, ఆగస్టు 20: ఫ్యాషన్ మార్కెట్‌ప్లేస్‌గా కొనసాగుతున్న వూనిక్ టివి స్వల్ప వీడియోలను చూస్తూ షాపింగ్ చేసుకునే వ్యవస్థను అమలులోనికి తెచ్చింది. వూనిక్ యాప్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించింది. వీడియోచూస్తూ నచ్చిన ఉత్పత్తులు కొనుగోలు చేయవచ్చన్నారు. వ్లోగర్స్, డిజైనర్స్, సెలబ్రిటీలసాయంతో ప్రతిరోజూ షాపింగ్‌చేసుకోడానికి కొత్త వీడియోలు ఉంటాయని, వూనిక్ టివి వేదిక ద్వారా ఇపుడు వీడియోకంటెంట్‌ను ఫ్యాషన్ వీడియోరూపంలో తీసి వీడియోలో ఉండే ఉత్పత్తులు అమ్ముడుపోయాక కమిషన్ పొందే అవకాశం కల్పిస్తోంది. వూనిక్ సహవ్యవస్థాపకులు సుజయత్ ఆలీ మాట్లాడుతూ ప్రస్తుతం ఆడియో కంటే వీడియోలకు ఎక్కువ ఆదరణ ఉన్నందున వూనిక్ టివిని ప్రారంభించామన్నారు. భారత్‌లో వూనిక్ టివి ద్వారా మొట్టమొదటి వీడియోషాపింగ్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆలీ వెల్లడించారు.

పదివేల మంది స్థిరాస్తులపై ఐటి నజర్!

న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఆదాయపు పన్నుశాఖ తాజాగా పదివేలమంది వ్యక్తులకు చెందిన స్థిరాస్తుల కొనుగోళ్లపై నిఘా పెట్టింది. వీరంతా స్థిరాస్తులు కొనుగోలు చేసారేకానీ పన్నులు చెల్లించడంలేదని గుర్తించింది. ఆపరేషన్ క్లీన్ మనీ కింద పన్నులశాఖ కోటి రూపాయలకు పైబడిన లావాదేవీలపై నిఘా ఉంచింది. నాలుగు గ్లోబల్‌డేటా మైనింగ్‌కంపెనీలను ఐటిశాఖ ఇందుకోసం ప్రత్యేకించి నియమించుకుంది. వారిలావాదేవీలను పరిశీలించడం ఎక్కడెక్కడ ఇలాంటి వ్యక్తులున్నారో ఈ కంపెనీలు గుర్తించి ఐటిశాఖకు నివేదిస్తాయి. స్థిరాస్తి కొనుగోలుచేసి పన్నులు చెల్లించని వ్యక్తులను గుర్తించామని, సుమారు పదివేలమందికిపైగా ఈ తరహా వ్యక్తులున్నారని పన్నులశాఖ అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా ఈవ్యక్తులు బినామీలపేరిట ఆస్తులు కొనుగోలు చేస్తున్నట్లు కూడా ఐటి శాఖ దృష్టికి వచ్చింది. వివిధ వ్యక్తులు దాఖలుచేసిన ఆదాయ రిటర్నుల వివరాలనుబట్టి వీటిని గుర్తించింది. ఇప్పటి వరకూ లభించిన డేటా ఆధారంగా మాత్రమే దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. నోటీసులు ఇప్పటికే జారీచేసామని, అనేక సంస్థలు, కంపెనీలు కూడా వెలుగులోకి వచ్చాయని వీటివల్లనే సంఖ్య పదివేలకుపైబడి పెరగవచ్చని కూడా ఐటిశాఖ చెపుతోంది. కోటిరూపాయలకుపైబడిన లావాదేవీలు జరిగిన కేసుల్లోనే వీటిని పరిశీలిస్తున్నారు. వచ్చేనెలకు పన్నులశాఖ ఎల్అండ్‌టి ఇన్ఫోటెక్‌తో ప్రాజెక్టు ఇన్‌సైట్ పరస్పర సహకారంకు ఒప్పందం చేసుకుంటున్నది. దీనివల్ల పన్నుల ఎగవేత మరింత కఠినం అవుతుంది. వివిధ రంగాలనుంచి సమాచారాన్ని సేకరించి వారిపైచర్యలకు ఉపక్రమిస్తుంది. ఆధార్ పాన్ అనుసంధానంతోనే ఈ డేటా మొత్తం బైటికి



వస్తుంది. ప్రభుత్వం 30వేల కేసులను పరిశీలనకు ఎంపికచేసింది. పెద్దనోట్ల రద్దు తర్వాత ఎక్కువ మంది తమ లెక్కలుతేలని గుప్తధనాన్ని చట్టబద్ధం చేసుకున్నారని, వారురిటర్నులు కూడా దాఖలుచేసి బైటపడినట్లు ఐటిశాఖ చెపుతోంది. తాజాగా మరో 30వేల కేసుల్లో కూడా ఇలాగే క్రమబద్ధీకరించునేందుకు రిటర్నులు దాఖలుచేసారు. ఐటిశాఖ తాజాగా 900 గ్రూప్‌లపై దాడులు తనిఖీలు నిర్వహించింది. నవంబరు నుంచి మార్చినెల మధ్యలో ఈ దాడులు జరిగాయి. దీనివల్ల రూ.900 కోట్ల సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7961 గుప్తధన వివరాలు వెలుగుచూసాయి. వీటితోపాటు 8239 సర్వేలు నిర్వహించింది. 6745 కోట్ల రూపాయల గుప్తధనం బైటికి వచ్చింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో పన్నులశాఖ రూ.103 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. 102గ్రూప్‌లపై దాడులు తనిఖీలు చేసిన తర్వాత వారంతా రూ.2670 కోట్ల నల్లధనం ఉందని అంగీకరించారు. మరో 202 కేసుల్లో సర్వేను పూర్తిచేసిన ఐటిశాఖ రూ.150కోట్ల నల్లధనాన్ని గుర్తించింది. ఆదాయపు పన్నురూపేణా రూ.9.8 లక్షల కోట్లు వసూలు లక్ష్యంగా ఉంది. అంతకు ముందు ఆర్థికసంవత్సరంతో పోలిస్తే 15.7శాతం పెరుగుదల ఉంది. పన్ను రేట్ 2.5 లక్షల నుంచి ఐదులక్షల వరకూ పదిశాతం నుంచి ఐదుశాతానికి తగ్గించడం వల్ల పన్నుల రిటర్నులు సైతం పెరిగాయి. బినామి లావాదేవీల నిషేధచట్టం సవరణ తర్వాత కఠిన శిక్షలకు అవకాశం కలుగుతోంది. ఏడేళ్ల వరకూ జైలు, బినామీ ఆస్తుల మార్కెట్ విలువల్లో 25 శాతం జరిమానాగా చెల్లించుకోవాల్సి ఉంటుంది.

కరూర్‌వైశ్యాబ్యాంకులో ఆధార్ నమోదు


చెన్నై, ఆగస్టు 20: ప్రైవేటురంగంలో మొట్టమొదటిసారిగా కరూర్ వైశ్యాబ్యాంకు అన్ని శాఖల్లోను కస్టమర్లకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సౌకర్యం ప్రారంభించింది. చెన్నైలోని నెల్సన్ మాణిక్కమ్‌రోడ్డు శాఖలో మొట్టమొదటిసారిగా ప్రారంభించింది. యుఐడిఎఐ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డిఎం గజారే ఆధార్ నమోదును ప్రారంభించారు. ఇప్పటికే విశిష్టగుర్తింపుప్రాధికార సంస్థ అన్ని వాణిజ్యబ్యాంకులను ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేషన్ సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. కరూర్ వైశ్యాబ్యాంకు తక్షణమే అన్ని శాఖల్లోను ఈ సౌకర్యం ప్రారంభించింది. నివాసచిరునామా, గుర్తింపు వంటి వాటితో అన్ని బ్యాంకుశాఖలకు వెళితే 15నిమిషాల్లోనే పూర్తిచేస్తారు. కెవిబికి చెందిన మరో 75శాఖల్లో ఈఆధార్ నమోదును ప్రారంభిస్తామని బ్యాంకు వెల్లడించింది.

భారత్‌కు మరో చైనాకంపెనీ స్మార్ట్‌ఫోన్లు

ముంబయి,ఆగస్టు 20: చైనా ఉత్పత్తులు భారత్‌ను మరింతగా ముంచెత్తుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల పరంగా ఇప్పటికే చైనా అగ్రస్థానంలో ఉంటే తాజాగా ఒడిఎం టాప్‌వైజ్ కమ్యూని కేషన్స్ కంపెనీ భారత్‌కు మూడు బడ్జెట్ స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. కామియోసి1, కామియో ఎస్1, కామియోపి1 ఫోన్లను మార్కెట్‌కు తెచ్చింది. కామియో సి1 ధరరూ.8999లు. కామియో పి1 ధరరూ.9999లుగా ప్రకటించింది. ఆఫ్‌లైన్ స్టోర్లన్నింటిలోను ఇవి లభిస్తాయి. లాంచింగ్ ఆఫర్లలో బైబాక్‌ఆఫర్లు, 30రోజుల్లోపు రీప్లేస్‌మెంట్ వారంటీ, స్క్రీన్ డేమేజ్ వారంటీ వంటివి కంపెనీ ప్రకటించింది. ఐదు అంగుళాల డిస్‌ప్లేనుంచి 5.2 అంగుళాలు డిస్‌ప్లేలను ఈఫోన్లకు అమర్చింది. 32 జిబి స్టోరేజినుంచి 128జిబివరకూ విస్తరించుకునే సౌలభ్యం ఉంది. డ్యూయల్‌సిమ్, 13ఎంపి వెనుక కెమేరా, 8ఎంపిముందు కెమేరా 5000 ఎంఎహెచ్ బ్యాటరీలు వివిధ వెర్షన్ల వారీగా ఉన్నాయి.

ట్రంప్ నుంచి కొత్త మోటార్‌బైక్ స్ట్రీట్‌కప్

ముంబయి,ఆగస్టు 20: ట్రంప్ మోటార్‌సైకిల్స్ నుంచి ఈనెల 24వతేదీ కొత్త బైక్ విడుదలవుతోంది. ఈ బైక్‌పేరు స్ట్రీట్ కప్ అని గాని, స్ట్రీట్ స్క్రాంబ్లర్‌గా కానీ ఉంటుందని ఆటోమొబైల్‌రంగ నిపుణులు చెపుతున్నారు. బుల్లెట్ తరహా సీట్ తొలగించే వెసులుబాటు ఉన్న వెనుకసీటు వంటిఫీచర్లు ఉన్నాయి. 900 సిసి బైక్ లిక్విడ్ కూల్డ్ ప్యారెలెల్ ట్విన్ గతంలోని ట్రంప్ స్ట్రీట్ ట్విన్‌నుంచి వచ్చినవే. 55పిఎస్, 80 ఎన్ఎం టార్క్ ఇస్తుంది. మొత్తం బరువు 200 కిలోలుగా ఉంది. ట్రంప్ 1200 సిసి థ్రక్స్‌టాన్ ఆర్ ఇండి



యాలో 11.27 లక్షలరూపాయలు ఎక్స్‌షోరూం ధరగా ఉంది. డుకాటి కూడా స్క్రాంబ్లర్ కేఫ్‌ను రూ.9.32 లక్షల ఎక్స్‌షోరూంధరగా ప్రకటించింది. ట్రంప్ ఈ కొత్త బైక్ ధరలు అదేస్థాయిలో ఉంచుతుందని అంచనా. స్క్రాంబ్లర్, కేఫ్ రేసర్ వంటివి స్ట్రీట్‌కప్‌బైక్‌నురూ.8లక్షలు ఎక్స్‌షోరూం ధరగా ఉంచుతుందన్న ప్రచారం జరుగుతోంది.

మొరాయించిన జిఎస్‌టి వెబ్‌సైట్

వ్యాపారుల్లో రిటర్నుల కలవరం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: దేశవ్యాప్తంగా వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులు జిఎస్‌టి రిటర్నులు దాఖలుచేయాలని చూస్తేసైట్ పనిచేయకపోవడంతో ఆందోళనలో పడ్డారు. కొంతసమయం పాటు జిఎస్‌టి రిటర్నులు దాఖలుచేసే వెబ్‌సైట్ పనిచేయకమొరాయించింది. జిఎస్‌టి రిటర్నులు దాఖలకు ఒక్కరోజు మాత్రమే గడువు ఉన్న తరుణంలో సైట్ మొరాయించడం వర్తకులను తీవ్ర గందరగోళంలోనికి నెట్టివేసింది. జిఎస్‌టి వెబ్‌సైట్ 12 గంటలవరకూ అంతంతమాత్రంగానే



పనిచేస్తోంది. ట్రేడర్లను తీవ్ర గందరగోళానికి గురిచేసింది. కొంతమంది ప్రతినిధులయితే అధికారులకు తాము ఇలా అయితే రిటర్నులు ఫైల్‌చేయలేమని తెగేసి చెప్పేసారు. ఇదే జరిగితే ప్రభుత్వం గడువుతేదీని మరోరెండురోజులపాటు పొడిగించాల్సిన అవసరం ఉందని అసోచామ్ జిఎస్‌టి ఎస్‌టిఎఫ్ ఛైర్మన్ ప్రతీక్‌జైన్ అన్నారు. జులైనెలకు సంబంధించి జిఎస్‌టిఆర్-3బి దాఖలుకు ఆగస్టు 20వ తేదీ చివరితేదీ. బయటిప్రాంత సరఫరా, అంతర్గత సరఫరా, క్రెడిట్, పేమెంట్ వంటి వివరాలు ఈ రిటర్నులో పొందుపరిచి దాఖలుచేస్తారు. జిఎస్‌టి సైట్‌లో ఇందుకు సంబంధించి ఒక నోటీస్ ఉంచుతూ వెబ్‌సైట్ సేవలు ఈనెల 19వ తేదీ రెండు గంటల నుంచి 2.45 గంటలవరకూ పనిచేయదని, తదనంతరం మళ్లీ పనిచేస్తుందని వెల్లడించింది. ఇక మూడుఫారాల్లో అంటే జిఎస్‌టిఆర్ 1,2,3 రిటర్నులు ప్రతినెలా దాఖలుచేయాలి. జులై నెలకు సంబంధించి ఈమూడు ఫారాలు సెప్టెంబరు ఒకటినుంచి ఐదు,ఆరు, పది, 11, 15 తేదీల్లోపు దాఖలుచేయాల్సి ఉంటుంది. జిఎస్‌టిఆర్ వన్ మాత్రం బిజినెస్ విక్రయాలను స్పష్టంచేస్తుంది. జిఎస్‌టిఆర్2 రిటర్నులు కొనుగోళ్లు, జిఎస్‌టిఆర్3 కొనుగోళ్లు, విక్రయాలు రెండింటినీ తేటతెల్లం చేస్తుంది. ఆగస్టు నెలకుగాను ఈమూడు ఫారాలను వచ్చేనెల 16-20తేదీలమధ్య నింపాల్సి ఉంటుంది. 21-25, సెప్టెంబరు 26-30 తేదీలలోపు మూడు రిటర్నులు దాఖలుచేయాలి. అంతకుముందు జూలై నెల రిటర్నులు దాఖలుచేసే తేదీని జిఎస్‌టి మండలి ఒకనెలరోజులపాటు పొడిగించిన సంగతి తెలిసిందే.

రియాల్టీపై నారెడ్కో రెండురోజుల సదస్సు

హైదరాబాద్, ఆగస్టు 19: హైదరాబాద్‌లో ఈనెల 28,29తేదీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రియాల్టీరంగంపై రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు నారెడ్‌కోఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జి.హరిబాబు వెల్లడించారు. నారెడ్కో తెలంగాణ చీఫ్ కన్వీనర్ మాట్లాడుతూ రియాల్టీరంగానికి సంబంధించిన అన్ని రంగాల ప్రతినిధులు ఈసదస్సులో పాల్గొంటారన్నారు. తెలంగాణ రియాల్టీ సంస్థ ట్రెడా అధ్యక్షుడు పి.రవీందర్‌రావు మాట్లాడుతూ నారెడ్కో తెలంగాణపరంగా సదస్సుకు పూర్తి మద్దతునిస్తున్నట్లు వివరించారు. రెరా, జిఎస్‌టి హయాంనుంచి ఇపుడిపుడే ఈ రంగం కోలుకుంటున్నదన్నారు. నారెడ్కో దక్షిణప్రాంత ఉపాధ్యక్షుడు ఆర్.చలపతిరావు మాట్లాడుతూ ప్రతిరాష్ట్రంలోను రియాల్టీరంగం ఎంతో కీలకమైనదని అన్నారు. కేంద్ర,రాష్ట్రాల ఆర్థికవ్యవస్థలకు మరింత పరిపుష్టిని ఇస్తుందన్నారు. రెండురోజుల సదస్సులో రియాల్టీరంగం, నిర్మాణరంగాలకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలు, రెరా చట్టం అమలు ఆవశ్యకత వంటి వాటిపై చర్చలు ఉంటాయన్నారు వీటితోపాటే ఎగ్జిబిషన్, కొత్త స్థిరాస్తుల ప్రదర్శన, టెక్నాలజీ ఉత్పత్తులు, నిర్మాణరంగ సామగ్రి వంటి వాటిప్రదర్శన ఉంటుందని నారెడ్కో ప్రతినిధులు వివరించారు. 2025 నాటికి భారతీయ రియాల్టీ రంగం భారీ మార్పులు చోటుచేసుకుంటుందని నారెడ్కో ప్రతినిధులు వివరించారు. అందుబాటులో పక్కాఇల్లు ప్రతి ఒక్కరికి మిలియన్ డాలర్ల అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. భారత రియాల్టీరంగ ముఖచిత్రాన్ని రెరా చట్టం మార్చివేస్తుందన్నారు.జిఎస్‌టి చట్టంద్వారా వ్యాపార సానుకూలతను పెంచిందన్నారు. రియాల్టీరంగంలో వస్తున్న మార్పుల్లో టెక్నాలజీ, సృజనాత్మకత ఒరవడిల పాత్రపై కూడా చర్చలు ఉంటాయని నారెడ్కో ప్రతినిధులు వివరించారు. నారెడ్కో రియాల్టీ అభివృద్ధి మండలి నారెడ్కోసౌత్ ఈ రెండురోజుల జాతీయసదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు.

యిప్పీ నూడిల్స్‌కోసం మూడ్ మసాలా

హైదరాబాద్, ఆగస్టు 20: ఐటిసి ఫుడ్స్‌నుంచి కొత్తగా యిప్పీ మూడ్ మసాలాను ప్రారంభించింది. నూడిల్స్ నచ్చినరీతిలో తినేందుకు కస్టమర్లకు కొత్త అభిరుచులను చేరువచేస్తోంది. ప్రతి మూడ్‌మసాలా ప్యాకెట్‌లోని రెండు మసాలా మిక్స్ సాచెలు వాడితే నూడిల్స్‌కు కొత్త రుచులు అద్దినట్లవుతుందని ఐటిసి ప్రచారం చేస్తోంది. ప్రతి మూడ్ మసాలా నూడిల్స్‌లో రెండు మసాలా ప్యాకెట్లు ఉంటాయని, మూడ్ మిక్స్ వందుతున్నపుడు మసాలా మిక్స్ పెద్ద ప్యాకెట్‌ని పూర్తిగా వేసి, మూడ్ రుచికి తగినంతగా మిక్స్‌జోడించుకోవచ్చని ఐటిసి ఫుడ్స



చీఫ్ ఎగ్జిక్యూటివ్ హేమంత్ మాలిక్ అన్నారు. అన్ని వాణిజ్యవ్యాపార దుకాణాల్లో ఈ ప్యాక్ రూ.15లను, నాలుగు ప్యాక్‌లు రూ.55ధరకు లభిస్తున్నాయన్నారు. దేశంలో ప్యాకేజ్డ్ ఫుడ్స్‌కు బ్రాండెడ్ కంపెనీల ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ దృష్ట్యా యిప్పీ నూడిల్స్‌పరంగా కొత్త విభిన్న రుచుల మషాలాలను అందించి ఐటిసి తన మార్కెట్ వాటాను మరింత పెంచుకోవాలని చూస్తోంది.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
నెక్ రేట్లు (21 - 8 - 2017)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	393	Kolkata
బెంగళూరు	380	Bangalore
నమక్కల్	387	Namakkal

వెన్‌కాబ్

Mobile No.9849219870

(రూ. కిలోకు)	(RS.PER Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్స్‌డ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	136
స్కిన్‌లెస్	(Skinless)	160

బులియన్ ధరలు

	20 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29680	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27800	27130
వెండి .999 (కేజి)	41933	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	27100
వెండి .999 (కేజి)	41921	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41948	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29720	29030
22 క్యారెట్లు (10గ్రా)	27840	27150
వెండి (కేజి)	41956	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29670	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27790	27120
వెండి .999 (కేజి)	41933	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41933	41072

సిగ్నా టిటికెలో 49శాతానికి సిగ్నా వాటా

ముంబయి, ఆగస్టు 20: సిగ్నాటిటికె జాయింట్ వెంచర్‌లో సిగ్నా కంపెనీ తన వాటాను 26 శాతం నుంచి 49శాతం పెంచుకునేందుకు దరఖాస్తు చేసింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న గ్లోబల్ హెల్త్‌సర్వీస్ లీడర్ సిగ్నా కార్పొరేషన్, భారతీయ టిటికెగ్రూప్ రెండు కలిసి నిర్వహిస్తున్న సిగ్నాటిటికె సంస్థలో సిగ్నావాటాను పెంచుకోవాలని బీమా నియంత్రణ సంస్థకు దరఖాస్తుచేసింది. టిటికె హెల్త్‌బీమా ఎండిసిఇఒ సందీప్ పటేల్‌మాట్లాడుతూ సిగ్నా టిటికెలో సిగ్నావాటా పెంచుకోవడం అత్యంత కీలకమైన ముందడుగు అని అన్నారు. భారత ఆరోగ్యబీమా మార్కెట్‌ను మరింత బలోపేతంచేసేందుకు సిగ్నా నిబద్ధత ఉపకరిస్తుందని అన్నారు. ఉత్పత్తి, సేవల ఆవిష్కరణపై దృష్టిపెడతామని, కస్టమర్ల అనుభవాలను మెరుగుపరిచి డిజిటల్ సాంకేతిక సామర్ధ్యాలు పెంచుకునేందుకు దోహదం చేస్తామని అన్నారు. సిగ్నా టిటికె ముంబై కేంద్ర కార్యాలయంతో దేశవ్యాప్తంగా పనిచేస్తోంది. మొత్తం ఆరువేల కేంద్రాల్లో బీమా పాలసీలు విక్రయిస్తోంది. ఇప్పటివరకూ మూడులక్షలమందికి పైగా కస్టమర్లు, 15 శాఖల నెట్‌వర్క్‌తో ఉంది.

ఐటెల్ నుంచి పవర్‌ప్రొ పి41

న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఐటెల్‌మొబైల్ 4జి అనుభవాలనుమరింత చేరువచేస్తోంది. పవర్‌ప్రొ పి41ను విడుదలచేసింది. వోల్టే, 4జి వోల్టే సౌకర్యాలు రెండూ ఉంటాయని, 5000 ఎంఎహెచ్ బ్యాటరీ, రూ.5999ల ధరలోనే లభిస్తుందని ఐటెల్‌ప్రకటించింది. ఆండ్రాయిడ్ తాజా నౌగట్ వ్యవస్థతో పనిచేస్తుంది. 5 అంగుళాల డిస్‌ప్లే, 1.3 జిహెచ్‌జడ్ క్వాడ్‌కోర్, 8జిబి స్టోరేజి,



వన్‌జిబిరామ్, 5ఎంపి వెనుకకెమేరా ఆటో ఫోకస్‌తో పనిచేస్తుంది. డ్యూయల్ లెడ్‌ఫ్లాష్ అమర్చింది. వైఫై, 3జి,4జి,2జి, జిపిఎస్, బ్లూటూత్ ఫీచర్లున్నాయి. గ్రాఫైట్, వెండి, గ్రే ,షాంపేన్‌రంగుల్లో లభిస్తున్నది. కంపెనీ సిఇఒ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తమ ఐటెల్ స్మార్ట్‌ఫోన్ మొబైళ్లు కస్టమర్లకు మరింత చేరువ అవుతాయని, పవర్‌ప్రొ పి41తో ఎంతో అనుభూతిని ఇస్తుందని అన్నారు. ఈ ఫోన్‌లో గ్జెండర్ యాప్ ఉంది. వీటితో ఫైళ్ల షేరింగ్, ఫోటోలు వంటివాటిని ఇతర ఉత్పత్తులకు పంపించుకోవచ్చు. ట్రాన్సిషన్ హోల్డింగ్స్ కంపెనీగా ఉన్న ఐటెల్ అత్యధిక విలువలున్న ఉత్పత్తులను తక్కువధరల్లోనే అందించేందుకు నిర్ణయించిందని కంపెనీ సిఇఒ వెల్లడించారు.

అతి వేగమే మా కొంపలు కూల్చింది

ఇళ్లలోకి దూసుకెళ్లిన కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ బోగీలు

పరిహారం ఇవ్వకుంటే కోర్టుకెళతామని బాధితుల హెచ్చరిక



ముజఫర్‌నగర్, ఆగస్టు 20: కళింగ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కారణం అతివేగమేనని ఆరోపించారు పింటూ చౌదరి, జగత్‌రామ్‌లు. శనివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో స్థానికులైన పింటూ చౌదరి ఇంటి లోనికి రైలు బోగీ దూసుకువెళ్లడంతో పూర్తిగా దెబ్బతిన్న విషయం విదితమే. తన ఇంటిలోనికి రైలుబోగీ దూసుకురావటంపై పింటూ చౌదరి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తన ఇంటిపక్కనే రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్నాయని, ప్రమాదానికిముందు రెండు రైళ్లు చాలా నెమ్మదిగా వెళ్లడంతో తాను గమనించినట్లు చెప్పారు. అయితే ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ నడుపుతున్న డ్రైవర్లకు తగిన సమాచారం అందించనట్లు కనిపిస్తోందని, అందువల్లే వేగంతో మరమత్తు పట్టాల వద్ద తగిన సిబ్బందిని కాని భద్రత ఏర్పాట్లు కాని లేనందున వేగంగా నడవటంతో ప్రమాదం జరిగినట్లు చెప్పారు తన తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఇంట్లో ఉన్న సమయంలో ఎక్కువగా శబ్దం వచ్చిందని, దీంతో భయంతో పరుగులు తీస్తున్న వుడు 20 అడుగులపైకి ఎగిరిపడుతున్న రైలు బోగిని చూసానని, అది నేరుగా తన ఇంటిపైకి దూసుకు రావటంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైనట్లు చెప్పారు. అప్పటికే ఇంట్లోంచి తామంతా బైటకురావటంతో ప్రాణాలు దక్కించుకున్నట్లు చెప్పారు. తన ఇల్లు కూలిపోవటానికి రైల్వే భద్రతా అధికారులే కారణమని, తనకు నష్టపరిహారం ఇవ్వవలసిందేనని స్పష్టం చేశారాయన. ఈ విషయంలో వెనక్కి తగ్గబోనని, అవసరమైతే కోర్టుని ఆశ్రయించేందుకు సిద్ధమేనని అన్నారు పింటూ చౌదరి. ఇదే విధంగా తన ఇంటిలోనికి కూడా రైలుబోగీ దూసుకు వచ్చిందని జగత్‌రామ్ అనే స్థానికుడు చెప్పారు. బోగీ ఇంటిలోనికి రావటంతో వస్తువులన్నీ తునాతునక లయ్యాయని, కుటుంబమంతా వీధిన పడ్డామని, తమకు నష్టపరిహారం ఇప్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేసాడు రామ్. ప్రమాదం జరిగిన కొద్దిసేపటి వరకు ఎవరికీ ఏం జరిగిందో కూడా అర్థం కాలేదని, ఈ ప్రాంతమంతా దుమ్ము, ధూళితో నిండిపోయినట్లు చెప్పారు. అప్పు స్థానికులే చొరవ తీసుకుని రైల్వే అధికారులకు ప్రమాద వివరాలు చెప్పడంతో పాటు సహాయక చర్యలు ముమ్మరంగా పాల్గొన్నారని, అప్పటికే ఘటనా స్థలానికి అంబులెన్సులు చేరుకుంటే పలువురు ప్రయాణీకులను ఆసుపత్రులకు తరలించగలిగినట్లు వివరించాడు జగత్‌రామ్. తమ ఇళ్లతో పాటు స్థానికు పలువురు ఇళ్ల ధ్వంసమయ్యాయని చెప్పారాయన.

మతప్రాతిపదిక రిజర్వేషన్లను అడ్డుకోవాలి

విహెచ్‌పి కార్యాధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా



హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా మత ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రిజర్వేషన్లను విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు అడ్డుకోవాలని విహెచ్‌పి అంతర్జాతీయ కార్యాధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ తొగాడియా పిలుపు నిచ్చారు. ఆదివారం కాచిగూడలోని పటేల్ ఘన్‌శ్యామ్ భవన్‌లో రెండోరోజు జరిగిన భజరంగ్‌దళ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడమనేది అనైతిక చర్య అన్నారు. ఇది ముస్లింల సంక్షేమంకోసం చేసే చట్టంకాదని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం చేస్తున్న చట్టమని అన్నారు. ఓట్ల కోసం సమాజాన్ని చీల్చడమనేది దేశద్రోహమని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ చట్టాలు అనేవి ప్రజాసంక్షేమంకోసం, ప్రజాహితంకోసం ఉండాలేకాని ప్రజల మధ్య చిచ్చుపెట్టేవిగా ఉండకూడదన్నారు. హిందువులందరూ చైతన్యవంతులై హిందూ వ్యతిరేక ప్రభుత్వాన్ని, హిందూ వ్యతిరేక చర్యలను ఖండించి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. హైందవ జాతీ క్షేమంకోసం అయోధ్యలో రామమందిరం నిర్మించాలని, అప్పుడే ప్రతి హిందువుకు మానసిక ధైర్యం ఏర్పడుతుందన్నారు.

రైతు ఆత్మహత్యలు నివారించాలంటే గోసంతతిని పెంచాలని కోరారు. గోవుల సంతతితోనే గ్రామాల్లో వలసలు నివారించి పల్లె సీమలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న గోహత్యలు ఆపాలంటే కేంద్ర ప్రభుత్వం కఠినంగా గోరక్షణ చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాక్ అక్రమిత కాశ్మీర్‌లో అల్లర్లు చల్లార్చడం, చైనా చొరబాటు దురాక్రమణలను అడ్డు కోవడం, చైనా వస్తువులను నిషేధించడం, గో సంరక్షణ, లవ్ జిహది, మత ప్రాతిపదిక రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ అఖిల భారతీయ సంయోజక్ మనోజ్‌శర్మ, సోలంకి సోనాల్, విహెపి రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, ఉపాధ్యక్షులు సుభాష్ చందర్, శివరాములు, సత్యంజీ, గోపాల్‌జీ, గాల్‌రెడ్డి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

4 కోట్ల విలువ చేసే సిగరెట్ల అపహరణ



దోపిడీకి గురైన సిగరెట్ల రవాణా వాహనం

హైదరాబాద్ (హాయత్‌నగర్), ఆగస్టు 20 ప్రభాతవార్త: ఓ కంటైనర్‌లో తరలిస్తున్న రూ.4కోట్లు విలువ చేసే సిగరెట్లను అపహరించుకుపోయిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన అఖిలేష్‌కుమార్ యాదవ్ గత ఆరుమాసాలుగా నగరంలో ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఈక్రమంలో నగరంలోని ముషిరాబాద్ ఐటిసి నుంచి శనివారం రాత్రి 10.30గంటలకు కంటైనర్ లారీలో(కెఏ2ఏడీ1220) రూ.4కోట్లు విలువ చేసే సిగరెట్లను లోడు చేసుకుని విజయవాడ మీదుగా తిరుపతికి బయలుదేరాడు. గోదాం నుంచి నగరం వెలుపల వరకూ రూట్‌మ్యాప్ చెప్పేందుకు లారీలో వచ్చిన రాము అనేవ్యక్తి ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద అఖిలేష్ కుమార్ సిగరెట్ల లోడుతో ఉన్న లారీని తిరుపతికి తీసుకువెళ్తుండగా పెద్దఅంబర్‌పేట వద్దకు రాగానే రెండు టాటా సుమో వాహనాల్లో సుమారు 30మంది గుర్తు తెలియని వ్యక్తులు లారీ అడ్డుకున్నారు. 30మందిలోంచి 8మంది కంటైనర్‌లోకి ఎక్కి డ్రైవర్ అఖిలేష్‌కుమార్ కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి అరిస్తే చంపివేస్తామంటూ బెదిరింపులకు గురిచేస్తూ అప్పటికే వారితో తీసుకువచ్చిన లారీని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం శివారులోని చెట్ల పొదల్లోకి తీసుకువెళ్లి కంటైనర్‌లోని రూ.4కోట్లు విలువ చేసే సిగరెట్లను వారు తీసుకువచ్చిన మరో లారీలోకి లోడు చేసి కంటైనర్‌ను, డ్రైవర్‌ను అక్కడే వదిలిపెట్టి పరారయ్యారు. ఆదివారం ఉదయం తేరుకున్న డ్రైవర్ అఖిలేష్‌కుమార్ జాతీయరహదారి పక్కనే ఉన్న హోటల్ నిర్వాహకులు ఈ విషయాన్ని చెప్పడంతో వారి సహాయంతో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. సంఘటనా స్థలాన్ని జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్‌జోష్, ఎల్‌బీనగర్ డిసిపి వెంకటేశ్వర్‌రావు, క్రైం అదనపు డిసిపి జానకి, వనస్థలిపురం ఏసీపీ రవిందర్‌రెడ్డి, హాయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్‌లు పరిశీలించారు.

ఫైబర్ ఆప్టికల్ పరికరాలతో

పల్మనరీ వ్యాధి నిర్ధారణ

ఆధునిక యంత్రాలతో మెరుగైన చికిత్స

హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త : పల్మనరీ సమస్యలను గుర్తించడానికి ఆధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయి. బ్రాంకోస్కోపీ చికిత్స విధానంతో ఆస్తమాయేతర శ్వాసకోశ సంబంధ సమస్యలకు చికిత్స చేసేందుకు ఉపకరిస్తుంది. అప్పుడప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిచడంతో ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల చికిత్స, వైద్య పరీక్షల నిర్వహణలో వచ్చే ఎలర్జీకి అవినాభావ సంబంధం ఉంది. అనువైన ఫైబర్ ఆప్టికల్ పరికరాలతో సమయోచితంగా మత్తుమందు వాడటం ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్ష నిర్వహిస్తారు. అందుకోసం రోగికి ఇంట్రీవీనస్ ద్వారా మత్తునిస్తారు. పల్మనరీ సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సలపై సూర్య ఛాతి ఆసుపత్రి చెస్ట్ ఫిజీషియన్ డా.వినయ్‌కుమార్ మాట్లాడుతూ రోగి అదే పనిగా దగ్గుతున్నా, తెమడలో రక్తం వచ్చినా బ్రాంకోస్కోపీ విధానం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. చెస్ట్ ఎక్స్‌రేలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నా ఇన్ఫెక్షన్‌తో ఊపిరితిత్తులలో మంట వచ్చినా ఈ వైద్య విధానమే పరిష్కా రమని చెప్పారు. రక్తస్రావం నియంత్రణ, కండరాల్లో వాపు తదితర సమస్యలు వచ్చినప్పుడు పల్మనరీ ఫిజీషి యన్లు బ్రాంకోస్కోపీ విధానంలో చికిత్సఅమలుచేస్తారని చెప్పారు. బ్రాంకోస్కోపీ విధానంలో చికిత్సా విధానం అమలు చేయడానికిముందు రోగులు అర్ధరాత్రి ఏదైనాతినాల్సి ఉంటుందనీ, రక్తస్రావం నియంత్రిచడానికి ద్రవరూపంలో ఉన్న మాత్రలను వాడాల్సి ఉంటుందన్నారు. ఆస్ప్రిన్, వార్ఫరిన్ (కొడామిన్), స్టెరాయిడేతర టాబ్లెట్ ఐబ్రూఫెన్ తదితర మందులు వాడాల్సి ఉంటుందని చెప్పారు. బ్రాంకోస్కోపీలో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత రోగులను ఒకటి, రెండు గంటలపాటు అబ్జర్వేషన్‌లో పెట్టాల్సి ఉంటుందనీ, మళ్లీ పరిస్థితులు చక్కబడే వరకూ సదరు రోగులు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, అదేపనిగా దగ్గుతున్నా, తెమడలో రక్తం వచ్చినా వారంరోజులలోపే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుందనీ, ఔషధాల వినియోగం, పద్ధతులను బట్టి వాటికి సంబంధించి ప్రత్యేక సమస్యలు తలెత్తుతాయని వివరించారు. బయాప్సీ తరువాత రక్తస్రావంసాధారణంగా జరిగే ప్రక్రియఅనీ, ఊపిరితిత్తుల బయాప్సీవల్ల గాలి లీకయ్యే అవకాశం ఉందన్నారు. ఇలాంటి న్యూమోథోరాక్స్ సమస్యలు ఒక్కశాతం మందిలోపు రోగుల్లో మాత్రమే ఉంటాయని ఆయన వివరించారు.

దేశంలో చాపకింద నీరులా ఐసిస్

ఓ వైపు విధ్వంసాలకు కుట్రలు, మరోవైపు సోషల్ మీడియా ద్వారా యువతకు గాలం

ఇక్కడి యువతనే సాధనాలుగా వాడుకునేందుకు ఎత్తుగడలు

నిఘా వర్గాలు, నిరంతర అప్రమత్తతతో వెలుగు చూస్తున్న కుట్రలు

ఏడాది క్రితం నలుగరి అరెస్టు..మూడు నెలల క్రితం మరో యువకుడి పట్టివేత

తాజాగా హాయత్‌నగర్ పేలుడు ఘటన

హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: మధ్య ప్రాచ్య దేశాలతో పాటు పలు యూరప్ దేశాలను వణికిస్తున్న ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాద సంస్థ భారత్‌లో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. ఓవైపు భారత్‌లో విధ్వంసాలకు కుట్రలు పన్నుతున్న ఐసిస్ మరోవైపు సోషల్ మీడియా ద్వారా యువతకు గాలం వేస్తూ వారినే సాధనాలుగా మార్చుకుంటున్న వైనం నిఘా వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నిఘా వర్గాలతో పాటు ఉగ్రవాద కార్యకలాపాలపై నిఘా వుంచే జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) నిరంతర అప్రమత్తత కారణంగా ఐసిస్ కుట్రలు అనేకం భగ్నం కాగా ఇదే సమయంలో ఆ సంస్థ పట్ల ఆకర్షితులవుతున్న అనేకమంది యువతీ యువకులు పట్టుబడ్డారు. నిఘా వర్గాలు, నియా కృషి వల్ల ఐసిస్‌కు సంబంధించి ఎనిమిది నెలల వ్యవధిలో మూడు కుట్రలు భగ్నం కాగా ఐసిస్‌లో చేరిన పలువురు అరెస్టయ్యారు. హైదరాబాద్ వరకు వస్తే ఐసిస్‌లో సభ్యులుగా వున్న వారు ఏడాది క్రితం నలుగురు యువకులు అరెస్టవగా మూడు నెలల క్రితం మరో యువకుడు పట్టుబడ్డాడు. తాజాగా హాయత్‌నగర్‌లోని తొర్రూర్‌లో జరిగిన రైస్ కుక్కర్ పేలుడుకు కూడా ఐసిస్ కారణంగా నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి.

ఇరాక్, సిరియాతో పాటు వాటి పొరుగున వున్న పలు దేశాలు, యూరప్‌లోని ఇంకొన్ని దేశాలలో మారణహోమం,వరుస విధ్వంసాలు సృష్టిస్తూ ఆయా దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఐసిస్ ఇండియాలో అదే తరహాలో దాడులకు పాల్పడేందుకు ఇక్కడి యువతను పెద్ద ఎత్తున రిక్రూట్ చేసుకునేందుకు పదేళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే వున్నా నిఘా వర్గాల అప్రమత్తత వల్ల ఈ కుట్రలు పెద్దగా సఫలం అవ్వడంలేదు. యూరప్ తరహాలో ఇండియాలో వరుస దాడులకు, భారీ పేలుళ్లకు, అంతకు మించిన మారణ హోమాన్ని సృష్టించేందుకు ఐసిస్ అనేకరకాల కుట్రలు చేస్తూనే వుందని నిఘా వర్గాలవద్ద పక్కా సమాచారం వుంది. ఇందుకోసం ఇక్కడి యువతనే సాధనాలుగా ఐసిస్ ఎంచుకోవడం విశేషం. ఈ క్రమంలోనే మొదట ఇండియాలోని కొన్ని ప్రాంతాలను ఐసిస్ ప్రత్యేకంగా టార్గెట్ చేసుకుని ఒక వర్గం యువతను వలలో వేసుకునేందుకు, ఇతర మతాల వారిని మత మార్పిడికి ప్రేరేపించి వారినికూడా తమ సంస్థలో చేర్చుకునేందుకు అనేక ఎత్తుగడలను వేసింది. ఈ క్రమంలో ఐసిస్ కొంతమేర విజయం సాధించిందనే చెప్పాలి. ఐసిస్ మాయలో పడి దేశ వ్యాప్తంగా పలు నగరాలకు చెందిన వెయ్యిమందివరకు యువతీ యువకులు ఐసిస్‌లో చేరేందుకు సిరియా వెళ్లారని నిఘా వర్గాలకు అందిన సమాచారంలో వుంది. ఇందులో కొందరు సిరియా అంతర్యుద్ధంలో మరణించగా ఇంకొందరు అఫ్ఘనిస్తాన్,పాకిస్తాన్‌లో జరిగిన పోరులో చనిపోయారు. ఇలా చనిపోయిన వారిలో హైదరాబాద్, కేరళ, ముంబాయికి చెందిన వారు వున్నట్లు తేలింది. ఇదే సమయంలో కొందరు యువ కులను ఐసిఎస్‌లో చేరేందుకు వెళుతుండగా దేశం లోని పలు ప్రాంతాల్లో గల విమానాశ్రయాలలో పట్టు కుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇలా తిరిగి వచ్చిన వారిలో కొందరు తల్లిదండ్రులకు



చెప్పకుండా మళ్లీ ఐసిస్‌లో చేరేందుకు వెళ్లిన వారు కూడా వున్నారు.

ఇతర దేశాలతో పోలిస్తే ఇండియాలో ఇతర దేశాలకు చెందిన వారిచేత ఉగ్రవాదదాడులు చేయించడం అంత సులువైనది కాదని ఐసిస్ గతంలోనే గ్రహించింది. గతంలో ఒకసారి సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై పాకిస్తాన్ దేశానికి చెందిన లష్కర్ ఏ తొయిబా అనే ఉగ్రవాద సంస్థ బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఆత్మాహుతి సభ్యుడి చేత జరిపిన దాడి సఫలం కాకపోవడం ఇందుకు ఒక ఉదాహరణగా ఐసిస్ గ్రహించినట్లు నిఘా వర్గాల వద్ద సమాచారం వుంది. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడిలో పెద్ద ఎత్తున పోలీసులను బలిగొనాలని లష్కర్ ఏ తోయిబా దాని అనుబంధ సంస్థ హార్కత్ ఉల్ జిహాద్ భావించగా పోలీసుల అప్రమత్తత వల్ల ఒక హోంగార్డు తన బలిదానంతో ఈ దాడిని నిలువరించాడు. ఇండియాలో ఓ విదేశీ ఉగ్రవాద సంస్థ జరిపిన తొలి ఆత్మాహుతి దాడి ఇదే కావడం గమనార్హం. ఈ దాడిని నిలువరించడంలో పోలీసుశాఖ సఫలంకావడం ఉగ్రవాద సంస్థలకు మింగుడు పడడం లేదు. ఈ దాడిలో పాల్గొన్న బంగ్లాదేశ్‌కు చెందిన ఆత్మాహుతి సభ్యుడు దాలిన్‌కు భాష సమస్య కారణంగా తన లక్ష్యాన్ని పూర్తిచేయలేక పోయాడని ఐఎస్‌ఐ ఉగ్రవాదసంస్థలు చాలా సందర్భాలలో పేర్కొన్నాయి. ఈ ఘటన తరువాతే ఇండియాలో విధ్వంసం సృష్టించాలని ప్రయత్నిస్తున్న ఉగ్రవాదసంస్థలు ఇక్కడి యువతను సాధనాలుగా ఎంచుకోవాలని నిర్ణయించి ఆ మేరకు చాలా వరకు ఫలితాలు సాధించసాగాయి. ఇప్పుడు ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని ఐసిస్ భావిస్తూ ఇక్కడి యువతను ఆకర్షించేందుకు సరికొత్త ఎత్తుగడలను అనుసరించసాగింది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలను తనకు అనుకూలంగా ఐసిస్ మలచుకో సాగింది. ఇంటర్నెట్ ద్వారా కొందరు యువకులు ఐసిస్‌లో చేరేందుకు ప్రయత్నించి పోలీసులకు దొరికిపోగా ఇంకొందరు చివరి నిమిషంలో పారిపోయారు. ఇలా దొరికిపోయిన వారిలో హైదరాబాద్, ముంబాయి, కేరళకు చెందిన వారు వున్నారు. ఇంటర్నెట్‌లో యువకులను ఆకర్షించి వారిని ఉగ్రవాదులుగా మార్చాలని ఐసిస్ లక్ష్యం. ఇక్కడ లభించే పేలుడు పదార్థాలతోనే విధ్వంసాలకు పాల్పడాలని కూడా ఐసిస్ వ్యూహం. అయితే ఈ విషయంలో ఐసిస్ కుట్రలను పోలీసులు తిప్పికొడుతూనే వున్నారు. ఇప్పటివరకు దక్షిణాది రాష్ట్రాల యువకులే ఐసిస్ వైపు ఆకర్షించబడగా తాజాగా ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌కు చెందిన యువత కూడా చేరింది. గత మార్చినెలలో ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటనలో ఐసిస్ హస్తం వెలుగు చూడగా దీనికి కారకుడైన ఆ సంస్థ ఉగ్రవాదిని పోలీసులు కాల్చి చంపారు. దీని తరువాత మధ్యప్రదేశ్‌లో ఓ రైలులో సంభవించిన బాంబు పేలుడుకు కూడా ఐసిస్ ఉగ్రవాదసంస్థ కారణమని తేలింది. ఈ రైలులో బాంబు అమర్చిన విషయాన్ని, ఆ తరువాత పేలుడు జరిగిన తీరును షూటింగ్ చేసిన ఉగ్రవాదులు వీటిని సిరియాలోని ఐసిస్ ప్రధాన కార్యాలయానికి పంపడం సంచలనం రేపింది. ఈ ఘటనల తరువాత ఐసిస్ కార్యకలాపాలపై నిఘావుంచిన కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ఇదే సమయంలో జాతీయ దర్యాప్తు సంస్థ (నియా)ను మరింత పటిష్టం చేసింది. ఇలా అన్నివైపులనుంచి ఉగ్రవాద కార్య కలాపాలపై నిఘావుంచిన నేపథ్యంలో ఐసిస్ హైదరాబాద్‌లో వేళ్లూనుకునేందుకు చేసిన ప్రయత్నం అన్నిసార్లు విఫలమైందని చెప్పాలి. ఏడాది క్రితం ఈ సంస్థకు చెందిన నలుగురు అరెస్టవగా మూడు నెలల క్రితం హైదరాబాద్‌లో మతమార్పిడి ద్వారా ఇస్లాంలోకి మారి ఐసిస్‌లో చేరిన కృష్ణాజిల్లాకు చెందిన సుబ్రమణ్యం అలియాస్ ఉమర్ అనే యువకుడు పోలీసులకు దొరికిపోయాడు. ఈ యువకుడు కాశ్మీర్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లో ఐసిస్‌కు సంబంధించి పలు శిక్షణాశిబిరాల్లో కూడాపాల్గొన్నాడు. కాశ్మీర్‌లో జిహాదీలతో అనేక కార్యకలాపాలలో పాలుపంచుకున్నాడు. ఇతను ప్రస్తుతం చంచల్‌గూడజైల్లో వున్నాడు. తాజాగా శనివారంనాడు హాయత్‌నగర్‌లోని తొర్రూర్‌లో జరిగిన రైస్‌కుక్కర్ పేలుడు ఘటనలో చనిపోయిన పరశురాం అలియాస్ కల్యాణ్ పాషా కూడా ఈ సంస్థ సభ్యుడుగా నిఘావర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఏడాదిగా ఇంట్లో వారికి దూరంగా వుంటున్న ఈ యువకుడు మతమార్పిడి చేసుకుని ఐసిస్‌లో చేరినట్లు పోలీసులు భావిస్తున్నారు. మెహదీపట్నంలోని ఓ ఇంటర్‌నెట్ కేంద్రంలో ఇతను ఎక్కువగా గడిపేవాడని పోలీసులకు సమాచారమందింది. ఇంతకు ముందు ఇదే ప్రాంతంలో పట్టుబడ్డ సుబ్రమణ్యం అలియాస్ ఉమర్ కూడా మెహదీపట్నంలోని ఇంటర్‌నెట్ నుంచే ఐసిస్‌తో సంభాషించే వాడని తేలడంతో వీరిద్దరికి వున్న లింకులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు తొర్రూర్‌లో పేలుడు ఘటనలో చనిపోయిన పరశురాంకు దేశంలోని ఏప్రాంతానికి చెందిన ఉగ్రవాద సంస్థలు లేదా ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. తొర్రూర్ పేలుడు ఘటన స్థానికంగా కలకలం రేపగా ఇదే సమయంలో ఐసిస్ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయని మరోసారి నిర్ధారణ అయ్యింది.

నోట్ల రద్దు జమలతో 'నవభారత నిర్మాణం'

గ్రామీణాభివృద్ధి మౌలిక వసతులకు ఊతం - ఉగ్రవాదులు, తీవ్రవాదుల ఆర్థిక మూలాలపై దెబ్బ

కాశ్మీర్‌లో తగ్గుముఖం పడుతున్న రాళ్ల దాడులు - ఆర్థిక రేటు అభివృద్ధికోసం మరిన్ని కఠిన చర్యలు

ముంబై, ఆగస్టు, 20 : పెద్దనోట్ల రద్దు తదుపరి బ్యాంకులలోకి వచ్చిన నిధులను 'నవభారత నిర్మాణం' కోసం వినియోగిస్తామని చెప్పారు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ. ఆదివారం ఆయన ముంబైలో జరిగిన న్యూ ఇండియా ప్లెడ్జ్ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నోట్లరద్దుతో వచ్చిన డబ్బుల్ని గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను పూర్తిగా మెరుగుపరచటంతో పాటు దేశీయ రక్షణరంగం, గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. దేశాన్ని అతలాకులతం చేయాలని చూసే వేర్పాటువాదులని, దాడులతో ప్రజలను భయపెడుతున్న మావోయిస్టులను పెద్దనోట్ల రద్దుతో తీవ్రంగా దెబ్బకొట్టగలిగామని అన్నారు. దేశాన్ని ముక్కలుచేసి తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలన్న వేర్పాటు వాదుల ఆశల్ని నోట్లరద్దుతో పూర్తిగా అడుగంటాయని అన్నారు. నోట్లరద్దుకన్నా ముందు దేశ, విదేశాల నుంచి సేకరించిన నిధులతో జమ్ము కాశ్మీర్‌లోని యువతని ప్రేరేపించి, కేవలం భద్రతా



దళాలు, పోలీసులపై రాళ్లు రువ్వేందుకు నెలసరి జీతంతో నియామకాలు జరుపుకునే వారని, దీంతో సాయుధ తీవ్రవాదులకు వెసులుబాటు దొరికేదన్నారు. అయితే నోట్లరద్దుతో ఉగ్రవాదులవద్ద ఎత్తున నిధులు ఉన్నా పనికిరాకుండా పోయాయని, ఈ కారణంగా నేడు కాశ్మీర్‌లో రాళ్లురువ్వే ఘటనలు తగ్గుముఖం పట్టాయని వివరించారు జైట్లీ. కాశ్మీర్‌లో తీవ్రవాదులకు మద్దతు ఇచ్చే వారి సంఖ్య క్రమంగా తగ్గటానికి లోపాయికారిగా అందే నిధులు తగ్గిపోవటమేనని అన్నారు.ఈ క్రమంలోనే ఛత్తీస్‌గడ్‌తో సహ పలు ప్రాంతాలలోని మావోయిస్టులకు అందిన నిధులు చెల్లకుండా పోవటంతో జనజీవనంలోకి రావాలని చూస్తున్న వారి సంఖ్యకూడా పెరిగిందని చెప్పారు. ఉగ్రవాదాన్ని పట్టించుకోని గత పాలకులు ఇప్పుడు తమని ప్రశ్నిస్తుండటాన్ని తప్పుపట్టిన జైట్లీ, సరిహద్దులలో పేట్రేగుతున్న ఉగ్రవాదులను అంతమొందించడమే లక్ష్యంగా సైనిక బలగాలు అత్యంత సాహసోపేతంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గత సర్కారు నిర్ణయాలు తీసుకోవటానికే ఏళ్ల తరబడి తాత్సారం చేసిందని దీంతోనే ఉగ్రవాదం హెచ్చుమీరిన విషయం గమనించాలని కాంగ్రెస్‌కు సూచించారు జైట్లీ. నేడు స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు, సైన్యం ఇలా తీవ్రవాదులపై ఆధిపత్యం వహించే సమయం వచ్చిందన్నారు. సాయుధ సైనిక విభాగాన్ని మరింత ఆధునీకరించడం ద్వారా దేశానికి మరింత భద్రత కలిపించనున్నామని అన్నారు. ఇప్పటికే పలు ఒప్పందాల ద్వారా ఆయుధాలు, అత్యాధునిక వాహనాలు, సమాచార వ్యవస్థని అందుబాటులోనికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి సర్కారు అధికారంలోనికి వచ్చిన ఈ మూడేళ్లలో అనేక సంచలన విజయాలు సాధించామని, బినామీ ఆస్తుల స్వాధీనచట్టం రాకతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ప్రస్తుతం చేసిన చట్టాల సవణలన్నీ పేదలను దారిద్ర్యరేఖనుంచి పైకి తీసుకురావటం కోసమేనని, స్పష్టం చేసారు జైట్లీ. పలుదేశాలతో కుదిరిన ఒప్పందాలతో పాటు జాతి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని జిఎస్‌టి అమలు చేస్తున్నామని, దీంతో ప్రజలకు ధరలన్నీ అందుబాటులోకిరావటం ఖాయమన్నారు. ప్రస్తుతం ఆర్థికవృద్ధి రేటు 7% నుంచి 7.5% మాత్రమే వృద్ధిచెందటంపై తమ ప్రభుత్వం సంతృప్తిగా లేదని, అవసరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమేనని చెప్పారు ఆర్థికమంత్రి. గతంలో ఈ దేశాన్ని పాలించిన ఏ ప్రధాని ఎదుర్కొనని సవాళ్లని ప్రస్తుత ప్రధాని మోడీ ఎదుర్కొని పరిష్కారాల కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు జైట్లీ.

కార్బన్ ఉత్పత్తులపై 5 శాతం పన్ను

అమ్మకాలపై ఏర్పడనున్న ప్రభావం

హైదరాబాద్,ఆగస్టు 20 ప్రభాతవార్త: కార్బన్ ఉత్పత్తులపై జిఎస్‌టి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. కార్బన్ ఉత్పత్తులను జిఎస్‌టి ఉత్తేజితం చేస్తుంది.కొబ్బరి షెల్స్ లభ్యత కారణంగా ధర తగ్గిపోగా ఈ ఏడాది జూన్ నుంచి బొగ్గుధరలు మూడుసార్లు పెరిగాయి.కొబ్బరి షెల్స్,మూల వస్తువుపై 5శాతం పన్ను లేవీ,రైతులకు, విక్రేతలపై ప్రభావం చూపుతుంది.ఆహార,సేవల పన్ను అమలయ్యే ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా కొబ్బరి-ఉత్తేజిత కార్బన్ ఉత్పత్తి,నీరు,వంట చమురు, వాయువుశుద్ధికి, ఆరోగ్య,సౌందర్యాల వంటి రంగాలలో ఉత్పత్తి చేయబడుతుంది.మొత్తం కొబ్బరికాయలు,కొబ్బరి కెర్నెల్,ఊకలకు జిఎస్‌టి వర్తించదు.కాగా 5 శాతం కొబ్బరిషెల్స్‌మీద జిఎస్‌టి విధించబడుతుంది.ఈ కొబ్బరిషెల్స్ అసంఘటితరంగంలో రైతులు,వి క్రేతలు బొగ్గు ఉత్పత్తిదారులకు విక్రయించబడతాయి.చార్కోల్ జిఎస్‌టి పరిధిలో లేదు.ఇది ఉత్తేజిత కార్బన్ నిర్మాతలు ఉపయోగించే ముడి పదార్థం.ఉత్తేజిత కార్బన్ 18 శాతం జిఎస్‌టి వర్తిస్తుంది.దేశంలో సుమారు 15 యూనిట్లు కొబ్బరి షెల్స్ నుంచి ఉత్తేజిత కార్బన్లు తయారు చేస్తున్నాయి.కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డుతో లభించే సమాచారం ప్రకారం,ఉత్తేజిత కార్బన్ ప్రధానంగా యుఎస్,యుకె,దక్షిణ కొరియాకు ఎగుమతి చేయబడుతుంది.గత సంవత్సరం ఇదే సమయంలో 40.132 టన్నుల సంఖ్య ధాన్యం 402 కోట్ల రూపాయలకు పెరిగింది.ఒక టన్ను ఉత్తేజిత కార్బన్ తయారు చేయడానికి మూడు టన్నుల బొగ్గు అవసరం. కొబ్బరి షెల్స్ లభ్యత క్రమంగా తగ్గుతుంది.ఈ సంవత్సరం జూన్ నుంచి బొగ్గుధరలు సుమారు మూడు రెట్లు పెరిగాయి.ఎందుకంటే కర్ర బొగ్గు ఉత్పత్తిదారులకు కొబ్బరి షెల్స్ చెల్లించే డ్యూటీ ఇన్‌పుట్ క్రెడిట్ తీసుకోలేవు.దేశీయ మార్కెట్‌కు ఉత్తేజిత కార్బన్ సరఫరావిషయంలో,కొనుగోలుదారు చెల్లించిన జిఎస్‌టి క్రెడిట్‌లు పొందగలుగుతారు.అయితే ఎగుమతిదారులకు ఖర్చులు పెరిగిపోయాయి.ఉత్తేజిత కార్బన్ పరి శ్రమ సంవత్సరానికి 5 శాతం,ఎగుమతులు 10 శాతం నుంచి 15 శాతం వరకు పెరుగుతున్నాయి.ఇటీవల కేంద్ర వ్యవసాయ మంత్రికి ఇచ్చిన నివేదికలో కోకోనట్ ఆక్టివేటెడ్ కార్బన్ మానూఫాక్చరర్స్ అసోసియేషన్ కొబ్బరి షెల్స్ వ్యవసాయ వ్యర్థ పదార్థాల ఉత్పత్తిని సూచిస్తుంది.

బాలల్లో నులి పురుగుల నివారణకు కేంద్రం ప్రణాళిక

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి 26.04 కోట్ల మందికి విముక్తి

డబ్ల్యుహెచ్ఓ, జాతీయ వ్యాధి నివారణ కేంద్రం సంయుక్త కృషి

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : బాలల్లో 1-9 ఏళ్ల మధ్య వయస్కుల్లో పొత్తి కడుపులో నులి పురుగుల నివారణద్వారా ప్రజారోగ్యం సాధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమగ్రంగా నులి పురుగుల నివారణ ప్రక్రియను అమలు చేస్తున్నారు. నులి పురుగుల నివారణ కోసం అదనంగా పిల్లల్లో పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరంఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అందులో భాగంగా దేశాన్ని బహిరంగ మలవిసర్జనరహిత దేశంగా (ఓపెన్ డిఫకేషన్ ఫ్రీ ఇండియా)గా రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఇందులో భాగంగా ప్రతీ ఏడాది ఆగస్టు 17న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని అమలు చేస్తోంది. ఒక్క చిన్నారి పొత్తి కడుపులోనూ నులి పురుగులు లేకుండా చేయాలన్న లక్ష్యంగా కార్యాచరణ రూపొందించింది. దేశంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న నులి పురుగుల సమస్యను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2015 ఫిబ్రవరి 10న తొలిసారిగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పాటించగా, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేం ద్ర పాలితప్రాంతాలు సైతం 2016 నుంచి ఆగస్టులో నులి పురుగుల నివారణ దినోత్సవం పాటించాలని నిర్ణయించాయి. అంతర్జాతీయంగా పోలిస్తే భారతదేశంలోనే అత్యధికంగా చిన్నారులు పొత్తి కడుపులో నులిపురుగుల సమస్యతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్‌వో) తెలిపింది. డబ్ల్యుహెచ్‌వో అంచనా ప్రకారం 2014 నాటికి 1-14 ఏళ్ల లోపు బాలల్లో 22 కోట్ల మందికి పైగా చిన్నారులు నులిపురుగుల సమస్యల్లో చిక్కుకున్నారు. ఈ సమస్య 2017 ప్రారంభం నాటికి నాటికి మరో ఐదుకోట్లు పెరిగి జాతీయస్థాయిలో తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారింది. పెరిగినులి పురుగులవల్ల చిన్నారులలో ఎదుగుదల, ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. పొత్తి కడుపులో నులి పురుగుల నివారణకు అల్బెండోజాల్ 400 మి.గ్రా. టాబ్లెట్‌తో పొత్తి కడుపులో నులి పురుగుల సమస్య పరిష్కారం అవుతుంది. ఇందులో భాగంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులలో నులి పురుగుల నివారణ తేలికగా ఉంటుందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుంచి ప్రైవేటు, ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లు కూడా జాతీయ నులి పురుగుల దినోత్సవంలో పాల్గొంటున్నాయి. పాఠశాలలకు వెళ్లలేని పిల్లలు, వెళ్లడంసాధ్యంకాని ప్రాంతాల్లోని చిన్నారులకు ఆశ కార్యకర్తలు అల్బెండోజాల్ మాత్రలు తీసుకెళుతున్నారు. నులిపురుగుల నివారణ చిన్నారులలో కొంత ప్రతికూల సమస్యలను దారితీస్తుంది. నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న బాలల్లో వికారం,పొత్తి కడుపులో స్వల్పనొప్పి,వాంతులు,డయేరియా, నీరసంవంటి సమస్యలు తలెత్తు తాయి. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలన్నీ పూర్తిగా బాలల్లో నులిపురుగుల సమస్యను తగ్గిస్తాయి.

క్రికెట్ బెట్టింగ్‌లో
ఇద్దరు ఎమ్మెల్యేలు!

వైఎస్సార్సీపీ సభ్యులైన అనిల్‌కుమార్, శ్రీధర్ రెడ్డికి ఎస్పీ నుంచి నోటీసులు జారీ, రేపు విచారణ


అనిల్‌కుమార్ యాదవ్


కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు క్రైం, ఆగస్టు 20 ప్రభాతవార్త: జిల్లాలో రాజకీయ కలకలం ఏర్పడింది. జిల్లాను కుదిపేస్తోన్న క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం మరోమారు తెరమీదకు వచ్చింది. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి అండ దండలు ఇచ్చారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న వైకాపా ఎమ్మెల్యేలు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలకు జిల్లా ఎస్పీ పిహెచ్‌డి రామకృష్ణ ఆదివారం నోటీసులు జారీ చేశారు. ఈనెల 22న విచారణకు రావాలని నోటీసుల్లో ఎస్పీ సూచించారు. ఎమ్మెల్యేలు ఇరువురిని ఎఎస్పీ శరత్‌బాబు విచారిస్తారని కూడా ప్రకటించారు. ఈ విషయం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. జిల్లా ఎస్పీ పిహెచ్‌డి రామకృష్ణ అనుకున్నంత పనీ చేశారు. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి నెల్లూరు నగరం, గ్రామీణ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు డాక్టర్ పిఅనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలకు నోటీసులు జారీచేశారు. ఈవ్యవహారానికి సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీల పాత్ర లేదని ఇప్పటికే పదేపదే తెలియజేసిన ఎస్పీ ప్రస్తుతం ఎమ్మెల్యేలు ఇరువురికి నోటీసులు జారీ చేయడం జిల్లాలో సంచలనానికి కేంద్రబిందువయింది. ప్రధాన క్రికెట్‌బుకీ క్రిష్ణసింగ్‌తతో పాటూ సబ్ బుకీలు, పంటర్ల అరెస్ట్ కార్యక్రమం శనివారం పూర్తయిన సందర్భంలో ఈకేసు పూర్తయిందని భావించారు. ఆదివారం ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీఈ చేయడంతో కేసు మళ్ళీ మొదటికి వచ్చినట్లయింది. కిక్రెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఎమ్మెల్యేల పాత్రపై తమకు సమాచారం ఉందని, ఈమేరకు ఆధారాల కోసమే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశామని ఎస్పీ ప్రకటించారు. ఈనేపధ్యంలో ఎమ్మెల్యేలు క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై ఎలా స్పందిస్తారు..జిల్లా పోలీస్ యంత్రాంగం మరే విధమైన నిర్ణయం తీసుకుంటుందన్న అంశంపై ప్రస్తుతం ఎక్కడబట్టినా చర్చలు జరుగుతున్నాయి.

కడప, కర్నూలులో హజ్ హౌస్‌లు

మైనార్టీలు, కాపుల సంక్షేమానికి పాటుపడతా

ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి పట్టంకట్టండి : ఎపి సిఎం చంద్రబాబు


ఆదివారం నంద్యాలలో జరిగిన మైనారిటీల సమావేశంలో మాట్లాడుతున్న ఎపి సిఎం చంద్రబాబు

కర్నూలు, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అండదండగా ఉన్న మైనార్టీలు, కాపుల సంక్షేమానికి పాటు పడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు ఆదివారం నంద్యాల పట్టణంలో జరిగిన మైనార్టీల సమావేశంలో, టౌన్‌హాల్‌లో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ముస్లిం యువ తుల వివాహానికి దుల్హాన్‌పథకంకింద రూ.50 వేలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20వేలమందికి రూ.కోటి అందించామన్నారు. అలాగే నంద్యాలలో ఉర్దూ మహిళా రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.20కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఏ ప్రభుత్వం చేయనివిధంగా మౌజన్లకు, ఇమామ్‌లకు గౌరవ వేతనం చెల్లించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. రాష్ట్రంలోని ముస్లింల కోసం హజ్ యాత్రకు ప్రభుత్వం తరుపున ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కడప, కర్నూలులో హజ్ హౌస్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్ర మంత్రులు కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎల్‌సి ఎన్ఎండి ఫరూక్, రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, మాజీ ఎంఎల్ఏ మీనాక్షినాయుడు, డోన్ టిడిపి ఇన్‌చార్జి కెఇ ప్రతాప్, నంద్యాల టిడిపి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఉర్దూ అకాడమి చైర్మన్ ఎన్ఎండి నౌమాన్, డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



పోలీసులు దాడులు నిర్వహించిన మసాజ్ సెంటర్లు, స్పాలు దాడుల్లో పట్టుబడ్డ యువతీ, యువకులు

సైబరాబాద్‌లో మసాజ్‌సెంటర్లపై దాడులు

యువతీ, యువకుల అరెస్ట్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 20, ప్రభాతవార్త: ఐటి కారిడార్ పరిధిలోని మసాజ్ సెంటర్లపై పోలీసులు విరుచుకుపడ్డారు. మసాజ్ సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఎక్కువగా విదేశీయులు ఉండడం విశేషం. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నమసాజ్ సెంటర్లపై పలు ఆరోపణలు రావడంతో శనివారం అర్ధరాత్రి ఏకకాలంలో పోలీసులు దాడులు చేశారు. 12 మసాజ్ సెంటర్లు, పలు స్పాలపై దాడి చేసిన అధికారులు 30 మంది యువతులను, 25 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో థాయిలాండ్ దేశానికి చెందిన 20మంది, మేఘాలయ, త్రివేంద్రం, సిక్కిం రాష్ట్రాలకు చెందిన యువతులు ఉన్నారు. టూరిస్టు వీసాపై దేశానికి వచ్చిన యువతులతో క్రాస్‌మసాజ్, వ్యభిచారం చేయిస్తున్నట్లు సమాచారం. దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న, మసాజ్ సెంబర్ల ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న కేంద్రాలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బ్లిజ్ స్పా, అంబర్‌పేట్ రిసెప్షనిస్టులు ఎండి.నయీమ్, రంజిత్‌సింగ్, తంత్ర స్పా మాదాపూర్ మేనేజర్ బొడిగెల రాజ్‌కుమార్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా పలువురు పరారీలో ఉన్నారు. అదుపులోకి తీసుకున్న యువతులను వైద్యపరీక్షల నిమిత్తం కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించిన అనంతరం రెస్క్యూహోంకు పంపించారు. ఈ మేరకు నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

క్రెడిట్ క్లెయిమ్‌దారులకు 28 వరకు రిటర్నులు అప్‌లోడ్‌కు అవకాశం

ఆగస్టు రిటర్నులకు గడువు సెప్టెంబరు 20

హైదరాబాద్,ఆగస్టు 20, ప్రభాతవార్త: గత నెల జిఎస్‌టి పన్ను చెల్లింపులను దాఖలు గడువును ఈనెల 25 వరకు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.గతంలో చెల్లించిన పన్నులకు సంబంధించి ఫారం ట్రాన్స్ 1లో క్రెడిట్ క్లెయిమ్ చేసుకునే పన్ను చెల్లింపుదారులైతే ఈనెల 28 లోగా రిటర్నులు అప్‌లోడ్ చేయాలని కోరింది. కాగా ఆగస్టు నెలకు సంబంధించి రిటర్నులకు గడువు సెప్టెంబరు 20 గా నిర్దేశించింది. జిఎస్‌టిఆర్-1 వచ్చే నెల 1 నుంచి 5 వరకు దాఖలు చేయడానికి వీలును ప్రభుత్వం కల్పించింది.ఇందుకు సంబందించిన ఫార ంను 10 పాయింట్లతో పూరించాల్సి ఉంటుంది.నిబందనల ప్రకారం జులై నెలకు చెందిన వివరాలను సెప్టెంబరు 1 నుంచి 5 వరకు మధ్య ఫారం జిఎస్‌టిఆర్-1లో దాఖలు చేయవలసి ఉంటుంది. జిఎస్‌టి-3బి ద్వారా జిఎస్‌టి లేదా గూడ్స్ అండ్ సర్వీసెస్ పన్ను కింద స్వయం ధృవీకరించడిన పన్ను బాధ్యతలను సమర్పించడానికి వ్యాపారం కోసం కొద్ది గడువు మిగిలి ఉంది.జిఎస్‌టి నెట్‌వర్క్ ద్వారా జిఎస్‌టిఎన్ ప్రక్రియను వివరిస్తూ దశల వారీ మార్గదర్శిగా ముందుకు వచ్చింది. ఆగస్టు 20 వరకు మొదట జిఎస్‌టి గడువు చెల్లింపునకు ఆఖరు తేదీగా నిర్ధారించగా,సైట్ సమస్య ఏర్పడటంతో ప్రభుత్వం 25 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.ఇందుకు గాను ప్రభుత్వం ప్రకటించిన తేదీ ప్రకారం జులై 2017 నెలలో బాహ్య సరఫరాకు చెందిన వివరాలను ఫారం జిఎస్‌టిఆర్-1లో సెప్టెంబరు 1 నుంచి 5 వరకు మధ్య దాఖలు చేయవలసి ఉంటుంది. ఫారమ్ జిఎస్‌టిఆర్-3బి బాహ్య సరఫరా,ఇన్‌పుట్ పన్ను క్రెడిట్ (ఐటిసి) యొక్క ఏకీకృత వివరాలను కలిగి ఉంటుంది.

జిఎస్‌టి రిటర్న్-3 బి లేదా జిఎస్‌టిఆర్-3బి దాఖలు మార్గదర్శకాలు ఇవిగో

లాగిన్ తరువాత రిటర్న్ డాష్ బోర్డు ఎంచుకోండి.ఆ తరువాత నెల,ఆర్థిక సంవత్సరం ఎంచుకోండి.ఈ సందర్భంలో జులై 2017-18 ఉంటుంది. శోధన బటన్ క్లిక్ చేసి, జిఎస్‌టిర్-3బిను ఎంచుకోండి.ఐటిసి (ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) వాదనలు ప్రకటించడండి.ఇది సెక్షన్ 3.1,సెక్షన్ 4లో చేయవచ్చు.జిఎస్‌టిఆర్ 3బిలో పరివర్తన ఐటిసి క్లెయిమ్ చేయ డానికి వీలు లేదని జిఎస్‌టి పోర్టల్ పేర్కొంటుంది.ఇది ట్రాన్స్ 1, ట్రాన్స్ 2 ద్వారా మాత్రమే చేయవచ్చు.ఫారమ్ ట్రాన్స్ 1ను ఇప్పటికే తయారు చేసి,జిఎస్‌టికి గతంలో ఉన్న చట్టాల కింద ఇప్పటికే నమోదు చేసిన సేవలను ఉపయోగించుకోవడం ద్వారా ఆ చట్టాల ప్రకారం ముందుకు సాగని వ్యాపారులు ఫారం ట్రాన్స్ 2ను ఉపయోగించాల్సిన అవరం ఉంది.తరువాత వినియోగదారు చెల్లించదగిన ఆసక్తి ఏమిటనే వివరాలను నమోదు చేయాలి.అది విభాగం 5.1లో కనిపిస్తుంది.ఆలస్యపు రుసుము గురించి సిస్టమ్ లెక్కిస్తుంది.జిఎస్‌టి పోర్టల్ పేర్కొన బడినది. సేవ్ జిఎస్‌టిఆర్-3బి బటన్స్ క్లిక్ చేయాలి.ఎంటర్ చేసిన వివరాలను సేవ్ చేసిన తరువాత సమర్పించు అని వెల్లడి కాగానే బటన్ ఎనేబుల్ చేయబడుతుంది.అప్పుడు ఎంటర్ బటన్‌ను క్లిక్ చేయడానికి ముందుగా వివరాలను సరిగ్గా నింపారని నిర్ధారించుకోండి అని జిఎస్‌టిఎన్ పోర్టల్లో పేర్కొంది.వినియోగదారు జిఎస్‌టి-3బి బటన్‌ను ఎంటర్ చేసిన తరువాత,వ్యవస్థ బాధ్యత నమోదులో చివరి ఫీజును సృష్టించిన సిస్టమ్‌తో సహ స్వీయ -అంచనా బాధ్యతలను, ఐటిసి లెడ్జర్‌లో పేర్కొన్న ఐటిసికి క్రెడిట్స్‌ను పంపుతుంది. దీని తరువాత చెల్లింపు పన్ను ఎంపిక ఎనేబుల్ చేయబడుతుంది. యూజర్ టైల్ పై క్లిక్ చేసి చెల్లింపు వివరాలను ప్రకటించాలి.ఇంటిగ్రేటెడ్ టాక్స్, సెంట్రల్ ట్యాక్స్,స్టేట్ టాక్స్,సెస్ కింద క్రెడిట్ కోసం అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వీక్షించేందుకు వినియోగదారు చెక్ బాలన్స్ బటన్ క్లిక్ చేయాలి.ఈ దశలో వినియోగదారు ఎలా నిలిపివేయాలో తెలుపుతుందో పేర్కొన్న విభాగం నింపాల్సిన అవసరం ఉంది.నగదు,ఇన్‌పుట్స్‌ను పన్ను క్రెడిట్ కలుపడం ద్వారా ఇది సాధ్యమవుతుంది.ఇతర వివరాలతో పాటు తగినంత నగదు ఐటిసి బ్యాలెన్స్ ఉందో లేదో అన్ని రుణాలను అమర్చబడినాయని సిస్టమ్ తనిఖీ చేస్తుంది.జిఎస్‌టిఆర్-3బిలో పార్ట్ చెల్లింపు అనుమతించబడదు.ఈ దశ తరువాత వినియోగదారు బాధ్యతలను చెల్లించడానికి అప్‌సెట్ లాబిలిటీ బటన్ క్లిక్ చేయవచ్చు.ఒక డిక్లరేషన్ ప్రకటన ఫారమ్ జిఎస్‌టిఆర్-3బిని అధికారిక సంతకం దాఖలు చేయడం ద్వారా సమర్పించవలెను.దీనిని పూర్తి చేసిన తరువాత ఫైల్ జిఎస్‌టిఆర్ -3బి బటన్ క్లిక్ చేయాలి.

జిఎస్‌టిఆర్-3 ఫైలింగ్ జిఎస్‌టి నమోదు

సెంట్రల్ ఎక్సైజ్,సేవా పన్ను,రాష్ట్ర అమ్మకపు పన్ను లేదా వ్యాట్,ఎంట్రీ టాక్స్,లగ్జరీ టాక్స్ చెల్లింపుదారులు జిఎస్‌టిఆర్-3బి ఫైలింగ్, జిఎస్‌టి కోసం నమోదు ఏ విధంగా ఉండాలనే విషయాన్ని గమనిస్తే... సిబిఇసి,రెవిన్యూ డిపార్ట్‌మెంట్ యొక్క పరిధిలో జిఎస్‌టి పోర్టల్ ద్వారా నమోదు అప్లికేషన్ నింపేందుకు ఒక దశల వారీగా మార్గదర్శకాలు ఉన్నాయి. జిఎస్‌టి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ సందర్శించండి. వినియోగదారు యూజర్ ఐడి,పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వాలి.మీ వ్యాపార వివరాలు, ప్రమోటర్, పార్టనర్, ప్రైమరీ అండ్ బిజినెస్ ప్లేస్, సంతకం. సేవలు,వంపిణీ,బ్యాంకుఖాతా వివరాలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తి చేయాలి. ధృవీకరణ ట్యాబ్‌లో ఇచ్చిన సమాచారాన్నిర పూర్తి చేసి ధృవీకరించండి. డిజిటల్ సంతకం సర్టిఫికెట్(డిఎస్‌సి) లేదా ఎలక్ట్రానిక్ ధృవీకరణ కోడ్ (ఇవిసి)తో అప్లికేషన్ సమర్పించండి. నమోదు దరఖాస్తు యొక్క విజయవంతమైన సమర్పణపై వినియోగదారు దరఖాస్తు రిఫరెన్స్ నంబర్(ఎఆర్ఎన్) పొందుతారు.జిఎస్‌టిలో రిజిస్టర్ చేసుకోవాలంటే లాగిన్ చేసిన తరువాత మీ రిజిస్ట్రేషన్ రద్దు కోసం దరఖాస్తు చేసుకోవాలి. సిబిఇసి ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుత చట్టాల ప్రకారం నమోదైన అన్ని పన్ను చెల్లింపులు జులై 1 2017 నుంచి జిఎస్‌టి పరిధిలోకి తీసుకున్న గతంలోని వివిధ పన్నులకు సంబంధించిన చట్టాలు-నమోదు రూపం దాఖలు చేయడం ద్వారా జిఎస్‌టికి మారడం అవసరం.

తమ్మిడిహెట్టి - సుందిళ్ల గ్రావిటి సర్వే మరింత జాప్యం

ఇప్పటికే ఆలస్యం - వర్షాలతో మళ్లీ ఆటంకం

హైదరాబాద్ ఆగస్టు 20, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న తమ్మిడిహెట్టి - సుందిళ్ల గ్రావిటి సర్వే పనుల్లో మరింత జాప్యం అనివార్యమైంది. ఇప్పటికే పూర్తి కావాల్సిన సర్వే నీటిపారుదలశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగలేదు. తాజాగా కురుస్తున్న వర్షాలు దీనికి ఆటంకం కలిగించాయి. తమ్మిడిహెట్టి నుంచి సుందిళ్ల బ్యారేజీకి గ్రావిటీ ద్వారా తరలించే పనులపై సర్వే చేయాల్సిందిగా ప్రభుత్వం వ్యాప్కోస్ సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ముందుగా వ్యాప్కోస్ కొంత అలసత్వం ప్రదర్శించింది. దానికి మరికొన్ని ప్రాజెక్టుల సర్వే పనులు ఉండడంతో దీనిని కొంత అలక్ష్యం చేసింది. ఏడాదిగా ఈ సర్వే పనులను వ్యాప్కోస్ పట్టించుకోకున్నా.. నీటి పారుదలశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. దీంతో సర్వే అటకెక్కింది. తాజాగా ఈ సర్వేను మొదలుపెట్టాలని భావించగా కురుస్తున్న వర్షాలు, వాతావరణం అడ్డంకిగా మారింది. గ్రావిటీ ద్వారా నీరందించాలని భావించడానికి కారణాలను పరిశీలిస్తే.. ప్రాణహిత-చేవెల్ల తొలి డిజైన్ ప్రకారం తమ్మిడిహెట్టి నుంచి 160టిఎంసీల నీటిని ఎత్తిపోసి అక్కడి నుంచి 72కిలోమీటర్ల మేర గ్రావిటి ద్వారా, అక్కడి నుంచి చిన్న ఎత్తిపోతల పథకాల ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించాలి. అయితే తమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని కేంద్ర జలసంఘం చేసిన సూచన మేరకు కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందించారు. దీనికి విద్యుత్ అవసరాలు భారీగా ఉండడంతో గ్రావిటి ద్వారా నీటిని తరలించాలన్న అంశం తెరపైకి వచ్చింది. వీలైనంత ఎక్కువ నీటిని గ్రావిటీ ద్వారా 72వ కిలోమీటర్ వరకు తేవాలని నిర్ణయించారు. అక్కడి నుంచి వేరే కాలువల ద్వారా సుందిళ్ల బ్యారేజికి తరలించాలని ప్రతిపాదించారు. దీని సర్వే బాధ్యతలను ఏడాది క్రితం ప్రభుత్వం వ్యాప్కోస్ సంస్థకు అప్పగించింది. 72వ కిలోమీటర్ పాయింట్ నుంచి సుందిళ్లకు నీటిని తరలించే వ్యవస్థపై తొలుత ఈ సంస్థ లైడార్ సర్వే చేయాల్సి ఉంది. సర్వేను మొదలుపెట్టిన అలైన్‌మెంట్ అంత సులువు కాదని అనేక గనులు ఉన్నాయని వ్యాప్కోస్ తెలిపింది. మరింత లోతైన సర్వే చేయాలని సూచించింది. మొదలుపెట్టిన కొద్ది రోజులకే సర్వే చేస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సర్వే ఆగిపోయింది. జూన్ నాటికి హెలిక్యాప్టర్ సిద్ధమైనా వర్షాలు మొదలుకావడంతో సర్వే చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తరుణంలో రాష్ట్రంలోని పలు ఇతర ప్రాజెక్టుల సర్వే పనులు చేయాల్సి రావడంతో దీనికి ప్రాధాన్యం తగ్గి అటకెక్కడంతో మరింత జాప్యం అనివార్యం అయింది.

నిధులున్నా ప్రయాణీకుల భద్రత గాలికి

- ❖ ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న కాంగ్రెస్
- ❖ బిజెపి ప్రభుత్వ హయాంలో 27 రైలు ప్రమాదాలు, 300 మంది మృత్యువాత
- ❖ రైల్వే మంత్రి సురేష్ ప్రభు రాజీనామాకు ఖర్గే డిమాండ్



బెంగళూరు, ఆగస్టు 20: బిజెపి సర్కారు అధికారంలోనికి వచ్చిన నాటికి రైల్వే శాఖలో పుష్కలంగా నిధులు ఉన్నా ప్రయాణీకుల భద్రతని గాలికి వదిలేయటం వల్లే ముజఫర్‌నగర్‌లో ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైందని కాంగ్రెస్ నేత, మాజీ రైల్వే మంత్రి మల్లిఖార్జున ఖార్గే ఆరోపించారు. ఆదివారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ, ఇన్నాళ్లు రైల్వేశాఖకు ప్రత్యేక బడ్జట్ ఉండేది, కానీ మోడీ ప్రభుత్వం ఆర్థిక శాఖలో కలిపివేతతో మరింత నిధులు వచ్చి చేరుతాయని భావించినా, ఉన్న నిధులు కూడా వినియోగించుకోలేని పరిస్థితికి రైల్వేలని చేర్చిందని ఆరోపించాయన. మోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వరుసగా రైల్వేలలో ధరలు పెంచినా, ప్రస్తుత బడ్జెట్‌లో ప్రయాణీలకు భద్రత కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని ఈ కారణంగానే అనేక ప్రమాదాలు జరుగుతున్నా సర్కారు పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేసారు ఖార్గే. ఈ ఘటనలో 14 భోగీలు పట్టాలు తప్పగా ప్రభుత్వ దానిని తక్కువగా చూపిస్తోందని, ఆరోపించారు. సర్కారు ఏర్పాటయిన 2014 మే నుంచి ఇప్పటి వరకు 27 ప్రధాన రైల్వే ప్రమాదాలు జరిగాయని 259 మంది ప్రయాణీకులు మృత్యువాత పడగా 899 మంది వరకు క్షతగాత్రులైనట్లు ఏఐసిసి ఉత్తర ప్రదేశ్ ఇన్‌చార్జి రాందీప్ సింగ్ సుర్జేవాలా చెప్పారు. కేవలం ఉత్తర ప్రదేశ్‌లోనే ఆరు దుర్ఘటనలు జరగటం మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రతీక అని వ్యాఖ్యానించారు.తన శాఖకు కేటాయించుకున్న నిధులు ఖర్చు చేయించలేని మంత్రి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసారాయన. రైల్వేలలో వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నా సర్కారు దృష్టి సారించడంలేదని, రైల్వ వ్యవస్థలో భద్రతా విభాగం తగు తీరుగా వ్యవహరించనందునే ఈ ప్రమాదం జరిగిందన్నది వాస్తవమనిసుర్జేవాలా అన్నారు. రైల్వేల ప్రయివేటీ కరణ దిశగా నిత్యం యోచన చేస్తున్న మంత్రి ప్రజలకు రైల్వేలలో ఉంచాల్సిన అత్యవసరాలను గురించి ఆలోచించే సమయం లేదని, ప్రజా రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్న రైలు బోగీల పెయింటింగ్ క్లీనింగ్, పాలిషింగ్‌లకు కూడా బిజెపి సర్కారు నిధులు నిలిపివేసిందని ఎద్దేవా చేసారాయన.

పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు మంగళం..?

- ● ప్రైవేటు స్కూళ్లపై పట్టు కోల్పోతున్న ప్రభుత్వం, యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గుతున్న సర్కార్
- ● ఎప్పటికప్పుడు కమిటీకి గడువు పెంపునకు చర్యలు, ఉద్దేశ్య పూర్వకంగానే కాలయాపన
- ● నియంత్రణ పేరుతో మరింతగా ఫీజుల భారం

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం మంగళం పాడనుంది. ఫీజుల నియం త్రణ అంశంపై ప్రభుత్వ చర్యలు ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్న ఫీజులను ఆరికట్టాలని సర్కార్ అభిప్రాయపడింది. ఇందుకు అవసరమైన చర్యలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు విద్యాశాఖను ఆదేశించారు. అయితే రెండేళ్ల తర్వాత ఫీజుల నియంత్రణకు సంబంధించి సర్కార్ తొలి అడుగు వేసింది. ఇందులో భాగంగానే ఆచార్య తిరుమలరావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. దాని నివేదికను తెప్పించుకొని వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు పూర్తిగా తిలోదకాలిచ్చింది. కమిటీ ఏర్పాటుకే పరిమితమైన సర్కార్ ఫీజుల నియంత్రణలో ఎలాంటి పురోగతిని సాధించలేదు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గిన సర్కార్ ఫీజుల ని యంత్రణ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ఈ ఏడాది కూడా ఒక స్పష్టతకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటికే పాఠశాలలు పున: ప్రారంభమై మూడు నెలలైంది. మరి కొన్ని రోజుల్లో క్వాటర్లీ పరీక్షలను సైతం కొనసాగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఫీజులపై నియంత్రణ జరిగే అవకాశం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి, ఒకవేళ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందించినా ఈ ఏడాది దాన్ని అమలు చేయడం సాధ్యం కాదనే నిపుణుల అభిప్రాయం. ఇప్పటికే దాదాపు ఒక విడతగా ఫీజులను చెల్లించిన తల్లిదండ్రులు మరో విడత చెల్లింపులకు సన్నద్ధమవుతున్నారు. దీంతో ఫీజుల నియంత్రణ అంశం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపించడం లేదు. నిన్నటి వరకు ఫీజుల నియంత్రణకు విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి.

నేపథ్యమిది: రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బడిముబ్బడిగా ఫీజులను పెంచి వసూళ్ళు చేస్తున్నాయి. దీంతో సామాన్య, మధ్య తరగతి విద్యార్థుల పిల్లలు ఫీజుల భారాన్ని భరించలేక నానా అవస్థలకు గురవుతున్నారు. పిల్ల ల చదువులపై తల్లిదండ్రుల ఆశ పెరుగుతుంది. తమలా తమ పిల్లలు కాకూడదనే ఉద్దేశ్యంతో ఎంత కష్టమైనా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు చక్కగా లేకపోవడంతో పాటు ఇంగ్లీష్ మీడియంపై మక్కువతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి వసూలు చేస్తున్నాయి. ఫీజుల భారాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు శ్రీకారం చుట్టింది, కానీ ఫీజుల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం వేసిన తొలి అడుగే చివరి అడుగుగా మారే అవకాశం కానుంది. ఫీజుల అంశంపై అధ్యయనం జరిపి నియంత్రణకు కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదికను అందజేసేందుకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఆచార్య తిరుమలరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ పలు పాఠశాలలు, ప్రైవేటు యాజ మాన్యాలు, ఉపాధ్యాయ సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపింది. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వానికి నివేదికను అందించలేదు. కమిటీ గడువు ఈ ఏడాది ఏప్రిల్‌తోనే ముగిసింది. అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం కమిటీకి మూడు సార్లు గడువు కాలపరిమితి పొడిగించింది. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 2015 -16 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆదాయ, ఖర్చుల వివరాలతో పాటు 2017లో నిర్ణయించిన ఫీజులను పరిశీలించాల్సి ఉందని, ఇందుకు మరింత సమయం కావాలని కోరింది. దీంతో ఫీజుల నియంత్రణ విషయంలో ప్రభుత్వమే కావాలని కాలయాపన చేస్తుందని విద్యావేత్తలతో పాటు తల్లిదండ్రుల సంఘా లు ఆరోపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తలొగ్గిన పాలకులు ఫీజుల నియంత్రణ కోసం మార్గదర్శకాల విషయంలో కమిటీకి కావాలనే గడువును పొడిగిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ విషయంలో ప్రభుత్వం సరౌన వ్యవహార దోరణిని అవలంభించక పోవడంతో విద్యాశాఖ సైతం ఇందుకు అనుగుణంగా వ్యవహరిస్తుంది. దీంతో ఫీజుల నియంత్రణ వ్యవహారంలో రోజురోజుకు మరింత జాప్యం జరుగుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటి కూడా సత్వర చర్యలు తీసుకోలేని దుస్థితి నెలకొందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వాలు అత్యంత సులభంగా ఫీజుల నియంత్రణ కోసం జీవోలు వెలువరిస్తూ చట్టాలను రూపొందిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఇందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల ఆదాయం, ఖర్చులకు సంబంధించిన వివరాలను విద్యాశాఖకు అడగడంతో అధికారులు దీనికి సంబంధించిన వివరా లను పంపించాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులను ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఏడాది పాఠశాలల ఆదాయ, ఖర్చుల వివరాలను ఆయా పాఠశాలలు సెప్టెంబర్‌లోపు డీఈఓలకు అందజేస్తారు. మరీ ఈ ఏడాది కూడా సెప్టె ంబర్‌లో అందజేస్తే ఆ తర్వాత కమిటీ మార్గదర్శకాలను రూపొందించేందుకు మరింత సమయం పడుతుంది. ఇలా ఈ ఏడాది కాలం గడుస్తుందే తప్ప కమిటీ వల్ల జరిగే ప్రయోజనమేమి లేదనే అభిప్రాయాలను పలువురు విశ్లేష కులు వ్యక్తం చేస్తుండడం విశేషం.

నియంత్రణ పేరుతో భారీగా పెంపు: పాఠశాలలు పున: ప్రారంభమై నెల రోజులు కావస్తుంది. ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల వ్యవహారంపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులను పెంచేశాయి. ఫీజులపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడంతో యాజమాన్యాలు దోపీడీకి తెర లేపాయి. కనీసం ఆ దిశగా పాఠశాల విద్యాశాఖ చర్యలు సాహసించ పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రభుత్వంతో ప్రముఖ విద్యావేత్తల నుంచి అనేక అడ్డం కులు ఎదురవుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేసి ముందుకు సాగేందుకు విద్యాశాఖ సాహసిస్తే తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే అనుమానాలతో అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే పాఠశాల యాజమాన్యాల నిలువు దోపీడీకి కారణమవుతున్నాయనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ చర్యలు ఇందుకు అనుగుణంగా ఉండడంతో తల్లిదండ్రుల కమిటీలకు మరింత బలం చేకూరుతుందతి. ప్రైవేటు పాఠశాలల ఒత్తిడికి తలొగ్గుతున్న ప్రభుత్వ పెద్దలు ఫీజుల నియంత్రణ విషయంలో నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఏడాదికేడాది పెంచుతున్న ఫీజులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. దీంతో పిల్లలను ప్రైవే టు స్కూళ్లో వేయాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే స్కూళ్ళల్లో ఆకాడమిక్ కాలెండర్‌ను సిద్ధం చేసుకున్న యాజమాన్యాలు మొదటి యూనిట్ టెస్టులకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. దీంతో అడ్మిషనక్ల తర్వాత రెం డవ దఫా ఫీజుల వసూళ్లకు కూడా యాజమాన్యాలు సన్నద్ధమయ్యాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఫీజులను భారీగా పెంచారు. సుమారు 25 నుంచి 35 శాతం వరకు పెంచేశారు. దీంతో ప్రైవేటు చదువు సామాన్యుల కు తీవ్రంగా భారంగా మారుతోంది. ఫీజులే కాదు పుస్తకాలు, బట్టలను ధరలను ఈ ఏడాది భారీగానే పెంచేశారు. దీంతో సామాన్య ప్రజలు సాదారణ స్థాయిలోనే పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకోవాలంటేనే తడిసి మోపెడవుతు ందనే అభిప్రాయాలున్నాయి. ఒక కార్పొరేట్ పాఠశాలల దరిదాపుల్లోకి వెళ్లే పరిస్థితి ఏ మా త్రం లేకుండా పోతుంది. మధ్య తరగతితో పాటు ఆ పైస్థాయి వర్గాలకు కూడా ఇదే దుస్థితి నెలకొంది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే రానున్న కాలంలో ప్రైవేటు పాఠశాలలను విద్యను అందించే పరిస్థితి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఏ మాత్రం ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇవి చాలవన్నట్లుగా స్పోకెన్ ఇంగ్లీష్, డిజిటల్ క్లాస్‌లు, కరాటే, డ్యా న్స్, డ్రాయింగ్ కోచింగ్‌లు నిర్వహిస్తామంటూ అదనంగా మరింత వసూలు చేస్తున్నారు. అయినా సర్కార్ మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం.

సమస్యల పరిష్కారం..సంస్థ బలోపేతం

కార్పొరేషన్ ఉద్యోగులకు చైర్మన్ హామీ

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: దీర్ఘకాలంగా పరిష్కారానికి కోచుకోని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ డా.కె.వాసుదేవ రెడ్డి హామినిచ్చారు. సంస్థను బలోపేతం చేసేందకు కృషిచేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న పే రివిజన్ కమిషన్‌ల అమలుతో పాటు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళడమే గాకుండా వాటిని పరిష్కరించి సంస్థను బలోపేతం చేయాలని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ఉద్యోగ సంఘాల జెఎసి చైరమ్‌న్‌కు విజ్ఞప్తి చేసింది. జెఎసి చైర్మన్ ఎస్. అర్లయ్య, కన్వీనర్ ఎస్.రాములు, నాయకులు జి.వెంకటేశ్వరరావు, ఎస్ఎన్ చారిల నేతృత్వంలో షుమారు 60 మంది ఉద్యోగులు చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్ పిఆర్‌సీలను అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగులు చాలీ చాలని జీతంతో కాలం వెళ్లిబుచ్చుతున్నారని, సమస్యల పరిష్కారంలో యాజమాన్యం ఆలసత్వం కారణంగా ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ స్థానిక కలిగిన 18 మంది ఉద్యోగులకు వారి రాష్ట్రానికి పంపించడం, తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సీలు 2010, 2015 అమలు చేయడం, రావాల్సిన రెగ్యులర్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెట్స్, చెల్లించకుండా గత 15నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఇపిఎఫ్ జమచేయుట, మూసివేసిన శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలు తిరిగి తెరిపించడం, కోఠిలోని ఇఎన్‌టి ఆసుపత్రిలోని వినికిడి యంత్ర యూనిట్‌ను పునరుద్దరించడం, ట్రై సైకిల్స్, వీల్‌చైర్ ఆర్డర్స్‌ను అలిమ్కో సంస్థకు ఇవ్వకుండా సంస్థ యూనిట్ నుందు తయారు చేయడం, ఆర్జిత సెలవుల మంజూరు లాంటి ప్రధాన మైన సమైస్యలను పరిష్కరించాలని వారు చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. సమస్యలను సావధానంగా విన్న చైర్మన్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఇందుకు సంబంధించి జెఎండికి నోట్ పెట్టడంతో పాటు వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామినిచ్చినట్లు జెఎసి నాయకుల తెలిపారు.

తొలి వన్డేలో టీమిండియా ఘనవిజయం

శిఖర్ శతకం... కోహ్లీ అర్ధశతకం...



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: శ్రీలంకతో మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసిన కోహ్లీసేన రెట్టించిన ఉత్సాహంతో ఆది వారం శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డేకి బరిలోకి దిగింది. తొలి వన్డేలో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు అక్షర్ పటేట్ (3/34), జస్ ప్రీత్ బుమ్రా (2/22) ధాటికి వరుసగావికెట్లు చేజార్చు కున్న లంక జట్టు 43.2ఓవర్లకే 216పరుగులకు ఆలౌటయ్యింది. ఓపెనర్ డిక్వెల్లా (64) ఒక్కడే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాడు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 10ఓవర్ల వరకు ఒక్క వికెట్ పోకుండా నిలకడగా ఆడింది. తొలి పవర్‌ప్లేలో శ్రీలంక ఓపెనర్లు టీమిండియా బౌలర్లపై ఎదురు దాటికి దిగి ఎడాపెడా బౌండరీలు బాదేశారు. దీంతో 10 ఓవర్ల ముగిసే సమయానికి శ్రీలంక వికెట్ నష్టపోకుండా 55 పరుగులు చేసింది. ఓపెనర్లు గుణ తిలక, డిక్‌వెల్లా నిలకడగా ఆడి ఎడా పెడా బౌండరీలు బాది స్కోరు బోర్డును పరుగులెత్తించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం అందించారు. ఈ ప్రమాదకర జోడీని చాహల్ విడదీశాడు. ఈ క్రమంలో 13.6ఓవర్‌లో జట్టు స్కోరు 74 పరుగుల వద్ద గుణతిలక 44బంతుల్లో 4ఫోర్లతో 35 పరుగులుచేసి యుజ్వేంద్రచావల్ బౌలింగ్‌లో లోకేశ్ రాహుల్‌కి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అయినా డిక్వెలా ఆగలేదు. ఆ తర్వాత మెండిస్‌తో జతకలిసిన డిక్‌వెల్లా 65బంతుల్లో 5ఫోర్లతో అర్థసెంచరీ పూర్తి చేశాడు. మరోవైపు మెండిస్ కూడా ప్రమాదకరంగా మారాడు. అప్పటికి శ్రీలంక జట్టు 22 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 122 పరుగులతో పటిష్ట స్థితిలో ఉంది. ఈ దశలో డిక్వెలాను అద్భుత బంతికి కేదార్ జాదవ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకు న్నాడు. 74బంతుల్లో 8ఫోర్లతో 64 పరుగులు చేసిన డిక్‌వెల్లా 24.3ఓవర్ వద్ద జట్టు స్కోరు 139 పరుగులున్నప్పుడు జాదవ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత జట్టు స్కోరు 150 పరుగుల వద్ద క్రీజులో పాతుకుపోతున్నట్లు కనిపించిన కుశాల్ మెండిస్ (36)ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేయడంతో మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. మెండిస్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మెండిస్ పెవిలియన్‌కు చేరినతర్వాత లంక వికెట్ల పతనం మరింత వేగం అందుకొంది. మెండిస్ అవుటైన తర్వాత మూథ్యూస్ క్రీజులోకి వచ్చాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే 32.3ఓవర్ వద్ద జట్టు స్కోరు 166 పరుగులున్నప్పుడు కేదార్ జాదవ్ బౌలింగ్‌లో కెప్టెన్ ఉపుల్ తరంగ (13) ధావన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆవెంటనే 33.2 ఓవర్ వద్ద జట్టు స్కోరు కపుగెదరా (1)ని విరాట్ కోహ్లీ రనౌట్ చేశాడు. అప్పటికి జట్టు స్కోరు 169 పరుగులు. ఆవెంటనే జట్టు స్కోరు 176 పరుగుల వద్ద 34.2ఓవర్ బంతికి హసరంగా (2) అక్షర్ పటేల్ బౌలింగ్‌లో కేదార్ జాదవ్‌కి క్యాచ్ ఇచ్చి ఆరో వికెట్‌గా వెనుదిరిగాడు. కేవలం పది పరుగుల తేడాతో శ్రీలంక మూడు వికెట్లు కోల్పోయింది. అప్పటికి 35ఓవర్లు ముగిసే సరికి లంక జట్టు 6వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేసింది. 176పరుగుల వద్ద 6వ వికెట్ కోల్పోయిన లంక దానికి మరో రెండు పరుగులు జోడించిన తర్వాత పెరేరా రూపంలో లంక 7వ వికెట్ కోల్పోయింది. పెరీరాను బూమ్రా డకౌట్ చేశాడు. ఆతర్వాత సండకన్ (5), లసిత్ మలింగ(8), ఫెర్నాండ్ డకౌట్ వెంటవెంటనే వికెట్లు కోల్పోవడంతో శ్రీలంక 43.2 ఓవర్లలో 216పరుగులకు ఆలౌటయ్యింది. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన మాథ్యూస్ (36 నాటౌట్) చివరి వరకే క్రీజులో నిలిచి లంక పరువు నిలిపేం దుకు విఫలయత్నం చేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 3వికెట్లతో అదరగొట్టగా, కేదార్ జాదవ్, యజువేంద్ర జాహల్, జస్ప్రీత్ బుమ్రా తలో రెండు వికెట్లు తీశారు.

లంక బౌలర్లను ఆటాడుకున్న ధావన్

217 పరుగులవిజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మలింగ వేసిన 5వ ఓవర్ చివరి బంతికి రోహిత్ శర్మ(4) రనౌట్ అయ్యాడు. బంతిని ఎదుర్కొన్న రోహిత్ శర్మ సింగిల్ తీసేందుకు నాన్‌స్ట్రైకర్ వైపు వెళ్లాడు. పరుగు తీసే క్రమంలో క్రీజు ముందు బ్యాట్ వదిలేశాడు. క్రీజుదాటినా కాలు గాల్లో ఉండగానే కపుగెదెర విసిరిన బంతి అనూ హ్యంగా వికెట్లకు తగిలింది. దీంతో రోహిత్ శర్మ రూపంలో తొలి వికెట్ కోల్పోయింది. అప్పటికి జట్టు స్కోరు 5ఓవర్లకు ఒక వికెట్ నష్టానికి 23పరుగులు. ఓపెనర్ రోహిత్ శర్మ అవుటైన తర్వాత బరిలోకి దిగిన కెప్టెన్ కోహ్లీతో కలిసి మరో ఓపెనర్ శిఖర్ ధావన్ పరుగుల వరద పారించాడు. 36బంతుల్లో 8ఫోర్లు ఒక సిక్సర్ సాయంతో హాఫ్ సెంచరీ చేసిన శిఖర్ ధావన్...71 బంతుల్లో 16ఫోర్లు, 2 సిక్సల సాయంతో సెంచరీ పూర్తి చేశాడు. తద్వార శ్రీలంకలో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత క్రికెటర్‌గా ధావన్ చరిత్ర సృష్టించాడు. వ్యక్తిగత స్కోరు 88 పరుగుల వద్ద వరుసగా మూడు బౌండరీలు బాది సెంచరీ సాధించాడు. ఇక, కోహ్లీ కూడా50బంతుల్లో 6ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ చేశాడు. ధావన్ సెంచరీ తర్వాత భారీ సిక్సర్లతో విరుచుకపడ్డాడు. అతడిని కట్టడి చేయడం ఎలాగో లంకేయులకు తోచలేదు. అరుదుగా వచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేయ డంతో ధవన్‌కు తిరుగులేకుండా పోయింది. ఇక మరోవైపు కోహ్లీ నిలకడగా ఆడుతూ బంతికో పరుగు చొప్పునచేశాడు. ధావన్, కోహ్లీలు దాటిగా ఆడటంతో టీమిండియా 28.5ఓవర్లలో 217పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. శిఖర్ ధావన్ 9బంతుల్లో 20ఫోర్లు, 3సిక్సర్లతో 132 పరుగులతో, కెప్టెన్‌కోహ్లీ 70బంతుల్లో 10ఫోర్లు, ఒక సిక్సర్‌ల సాయంతో 82 పరుగులతో అజే యంగా నిలిచారు.

వైట్‌వాష్ కష్టమే.. సునీల్ గవాస్కర్



న్యూఢిల్లీ: ఆతిథ్య శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసిన కోహ్లీసేనకు మరో వైట్ వాష్ లభించడం కష్టమేనని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య తొలి వన్డే ఆదివారం జరుగుతుండటంతో ఈసందర్భంగా గవాస్కర్ మీడియాతో మాట్లాడాడు. ఐదు వన్డేల సిరీస్‌ను కోహ్లీసేన 4-1తో కైవసం చేసుకుంటుందని గవాస్కర్ అన్నాడు. టీమిండియాతో జరిగే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో శ్రీలంక మెరుగ్గా రాణిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశాడు. అయితే, భారత్‌కు మరో క్లీన్ స్వీప్ రావడం అంత సులువు కాదని అన్నాడు. భారత్ 4-1 తేడాతో వన్డే సిరీస్‌ను సాధిస్తుందని అనుకుంటున్నా. వన్డే క్రికెట్‌లో లంకేయులు ఆశించిన స్థాయిలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. లంక ఆటగాడు ఉపుల్ తరంగ వన్డేల్లో ప్రమాదకరమైన ఆటగాడు. అతనికి వన్డేల్లో మంచి రికార్డే ఉంది. భారత్ జట్టుకు అతను సవాల్‌గా నిలిచే అవకాశాలు లేకపోలేదు అని గవాస్కర్ అన్నాడు. మరోవైపు కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఇంటా, బయటా అద్భుతంగా ఆడుతోందని అన్నాడు. తెలుపు కన్నా ఎరుపు రంగు బంతి మరింత స్వింగ్ అవుతుందని అన్నారు. ఇక లంక ఓపెనర్లు బాగా ఆడితే వారికి శుభారంభాలు లభిస్తాయి. శ్రీలంక తరంగా, దినేశ్ ఛండీమాల్, కుశాల్ మెండిస్‌తో బ్యాటింగ్ పరంగా బాగుందన్నారు. శ్రీలంక బౌలింగ్ మాత్రం ఇంకా బలహీనంగానే ఉందని గవాస్కర్ చెప్పాడు. దక్షిణాఫ్రికాలో ముక్కోణపు సిరీస్‌లో భారత్-ఏ కెప్టెన్‌గా రాణించిన మనీశ్ పాండే టీమిండియా తరుపున ఆడేందుకు అర్హుడని గవాస్కర్ పేర్కొన్నాడు.

నా పేరు తొలగించడం అన్యాయం: సత్యనారాయణ

న్యూఢిల్లీ: ద్రోణాచార్య అవార్డుల జాబితానుంచి పారాఅథ్లెట్ కోచ్ సత్యనారాయణ పేరును క్రీడా మంత్రిత్వ శాఖ తొలగించింది. గతేడాది రియా ఒలింపిక్స్‌లో బంగారు పతకం గెలిచిన పారా అథ్లెట్ మరియప్ప తంగవేలుకి శిక్షణ ఇచ్చిన కోచ్ సత్యనారాయణ ఈ ఏడాది ప్రతిష్టాత్మక ద్రోణాచార్య అవార్డుకి నామినేట్ అయ్యారు. అయితే అతనిపై ఒక క్రిమినెల్ కేసు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుతం సత్యతనారాయణ పేరుని ఆ జాబితా నుంచి తొలగిస్తున్నామని కేంద్ర క్రీడల మంత్రి విజయ్ గోయల్ అన్నారు. ద్రోణాచార్య అవార్డు కోసం సత్యనారాయణ పేరు నామినేట్ చేసినప్పటి నుంచి చాలా మంది అతడి నామినేషన్‌పై బహిరంగంగా పెదవి విరిచారు. అవును. సత్యనారాయణ పేరుని జాబితా నుంచి తొలగించాం. అతనిపై క్రిమినల్ కేసు ఉంది. మిగిలిన వారందరి పేర్లు అలానే ఉన్నాయి. అవార్డులు గెలుచుకున్న వాళ్లకు మెయిల్‌ద్వారా సమాచారం అందించాంఅని మంత్రి విజయ్ గోయల్ వెల్లడించారు. ద్రోణాచార్య అవార్డుల జాబితా నుంచి తనపేరును తొలగించడం అన్యాయమని కోచ్ సత్యనారాయణ ఆవేదన చెందాడు. ద్రోణాచార్య జాబితా నుంచి నా పేరు తొలగించడం అన్యాయం. గిట్టని వాళ్లు ఇలా తప్పుడు ఆరోపణలు చేశారు. నా పేరు తీసేయడం బాధ కలిగిస్తోంది అని అన్నాడు.

ప్రాచీన క్రీడలకు అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం

లగోరి ఆటల పోటీల్లో రాణించిన తెలంగాణ

బిజెపి రాష్ట్ర కార్యదర్శి సేరి నర్సింగ్‌రావు



విజహోత్సాహంతో బాలికల జట్టు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, ప్రభాతవార్త: భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాల్లో ప్రాచీన క్రీడల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన లగోరి ఆటను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి ఒలంఫిక్ క్రీడల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీజేపీ కార్యదర్శి సేరి నర్సింగ్‌రావు, తెలంగాణ రాష్ట్ర లగోరి క్రీడల ప్రధాన కార్యదర్శి నవీన్లు పేర్కొన్నారు. ఆదివారం 5వ అంతర్జాతీయ లగోరి క్రీడల ముగింపు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లగోరి క్రీడలను ప్రతి వ్యక్తికి తెలిసే విధంగా అందరిలో ఈ ఆటపై అవగాహన, స్పూర్తిని నింపేందుకు కృషి చేస్తామన్నారు. అందరి సహకారం అందిస్తేనే బాగుంటుందని వారు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా తొలిసారిగా జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు నిర్వహించి లగోరి ఆటలో జాతీయ స్థాయి క్రీడల్లో 14 రాష్ట్రాలకు చెందిన 262 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో తెలంగాణ రాష్ట్రం గెలుపొందగా ద్వితీయ స్థానంలో మహారాష్ట్ర జట్టు, తృతియ స్థానంలో తమిళనాడు జట్టు స్థానాల్లో పోందాయి. బాలిక విభాగంలో తతమిళనాడు గెలుపోంది మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానంలో హార్యానా, తృతియ స్థానంలో పాండిచ్చేరీలు దక్కించుకున్నాయి. ఈ క్రీడలను ఎమ్మెల్యే సంజీవ్‌రావు ప్రారంభించగా రెండవ రోజు క్రీడలను ఎ చంద్రశేఖర్ ప్రారంభించారు. లగోరి ఆటకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సారి ఒలింపిక్‌లో కొత్తగా 16 క్రీడలను చేర్చభోతున్నారని అందులో మొదటిది లగోరి క్రీడనే అని అన్నారు. ముగింపు కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు రోహిత్‌రెడ్డితో పాటు బిజెపీ నాయకులు కరణం ప్రహ్లాదారావు, శివరాజ్, సాయిక్రిష్ణ, విజయబాస్కర్‌రెడ్డి, జగదీశ్వర్, వెంకటయ్యగౌడ్, కేపి రాజు, భూమోళ్ళ క్రిష్ణయ్య, నిరంజన్‌రెడ్డి, అమరెందర్‌రెడ్డిలు పాల్గోని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. లగోరి ఆటలో గెలుపోందిన, పాల్గోన్న క్రీడాకారులకు ప్రోత్సహాకాలను అందిచారు.

సెమీస్‌లో సాత్విక్, మీనల్



హైదరాబాద్: జీహెచ్‌ఎంసి ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కె.సాత్విక్ రెడ్డి, మీనల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అమీర్‌పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన అండర్-15 బాలుర సింగిల్స్ క్వార్టర్స్‌లో పుల్లెల గోపీచంద్ అకాడమీకి చెందిన సాత్విక్ 15-9, 15-10తో అక్షిత్ రెడ్డి (జెఎస్‌ఖె)పై గెలుపొందాడు. బాలికల విభాగంలో మీనల్ (అపెక్స) 15-13, 15-14తో పల్లవి జోషిని ఓడించింది. ఇతర మ్యాచ్‌ల్లో హృతిక పెనాయ్ (విబిఎ) 15-10, 15-12తో టి.అనూష రెడ్డిపై, అను సోఫియా 15-13, 15-11తో శాన్వి (సిఎబిఎ)పై, శ్రేయాన్షి 15-12, 15-14తో శ్రీ అదితిపై విజయం సాధించారు. బాలుర మ్యాచ్‌ల్లో సుహాస్ 15-11, 15-9తో జనిత్‌పై, విష్ణేశ్ 15-11, 15-9తో పునీత్ శర్మపై, ధరన్ (సిఎబిఎ) 15-12, 15-13తో ఎన్.రాహుల్‌పై నెగ్గారు. అండర్ -13 బాలుర క్వార్టర్స్‌లో జి.అక్షిత్ రెడ్డి (జెఎస్‌కె) 15-12, 15-13తో సిహెచ్ భవ్యాంక్‌పై, బి.అంకిత్ 15-11, 15-14తో జ్ఞాన దత్తు (సుచిత్ర)పై, సాత్విక్ రెడ్డి 15-9, 15-13తో వర్షిత్ (పిజిబిఎ)పై, ఆర్నవ్ (బిజిఎస్) 15-11, 15-9తో ప్రణవ్‌పై గెలిచారు.

బ్రాడ్ అరుదైన ఘనత

టెస్టులో ఇంగ్లాండ్ తరుపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా రికార్డు...



లండన్: ఇంగ్లాండ్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో ఇంగ్లాండ్ తరుపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఎడ్జిబాస్టన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన డే-నైట్ టెస్టులో బ్రాడ్ ఈ ఘనత సాధించాడు. వెస్టిండీస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో బ్రాడ్ మూడు వికెట్లు తీయడం ద్వారా 384వ టెస్టు వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఇంగ్లాండ్ మాజీ ఆల్‌రౌండర్ సర్ ఇయాన్ బోథమ్ (383) రికార్డును బ్రాడ్ అధిగమించాడు. ఇక ఇంగ్లాండ్ తరుపున జేమ్స్ అండర్సన్ 492 వికెట్లతో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. మూడు రోజుల్లో ముగిసిన ఈ డే-నైట్ టెస్టులో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 209 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 8వికెట్లు కోల్పోయి 514 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్డ్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకే ఆలౌటయ్యింది. పాలో ఆన్ ఆడిన విండీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో 137 పరుగుల వద్ద అలౌటయ్యింది. ఇంగ్లాండ్ బౌలర్లలో స్టువర్ట్ బ్రాడ్ 3 వికెట్లు తీయగా అండర్సన్, రోలాండ్ జోన్‌స, మొయిన్ అలీలు తలో రెండు వికెట్లు తీశారు. బెన్ స్టోక్‌కు ఒక వికెట్ లభించింది.

శ్రీలంకలో అత్యంత వేగంగా సెంచరీ చేసిన క్రికెటర్‌గా ధావన్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా ఆదివారం జరిగిన తొలి వన్డేలో లంక దుమ్ముదులిపేసింది. ధవన్ ధనాధన్ ఇన్నింగ్ ఆడేశాడు. కోహ్లీ కిరాక్ షాట్లు బాదేశాడు. ఇంకేముంది దంబుల్లాలో పరుగుల వరద పారింది. టీమిండియా తొలి విజయం సాధించింది.

ధవన్-కోహ్లీల ధాటికి లంకేయులకు ఏంచేయాలో పాలుపోలేదు. శిఖర్ పదునైన సిక్సర్లు...దూకుడైన బౌండరీలకు వారివద్ద జవాబే లేదు. అతడి విధ్వంసానికి తోడు కోహ్లీ అండగా నిలవడంతో ఐదువన్డేల సిరీస్ తొలి మ్యాచ్‌లో శ్రీలంకు 9వికెట్ల తేడాతో పరాజయం తప్పలేదు. దంబుల్లాలో శ్రీలంక నిర్దేశించిన 217 పరుగుల లక్ష్యాన్ని కోహ్లీసేన వూది పారేసింది.

ఓపెనర్ శిఖర్ ధావన్ (90బంతుల్లో 20ఫోర్లు, మూడు సిక్సర్లతో 132నాటౌట్) అద్భుత శతకంతో చెలరేగాడు. సారథి విరాట్ కోహ్లీ (70బంతుల్లో 10ఫోర్లు, ఒక సిక్సర్‌తో 82 నాటౌట్) మరో వికెట్ పడకుండా నిలకడగా ఆడాడు. వీరిద్దరూ అద్భుతంగా ఆడి రెండో వికెట్‌కు 197పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌కు విజయాన్ని అందించారు. శ్రీలంక బౌలర్లను ధవన్ ఓ ఆట ఆడుకోవడంతో 28.5ఓవర్లకే గెలుపు టీమిండియా వశమైంది. ఆరో ఓవర్‌లో రనౌట్ రూపంలో తొలి వికెట్ తీసి..విర్రవీగిన శ్రీలంక మ్యాచ్ చివరి వరకూ వికెట్ పడగొట్టలేకపోయింది. శిఖర్ ధావన్ ఒంటి చేత్తో టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు.

ఐపిఎల్ ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు హెడ్ కోచ్‌గా గిలెస్పీ?



న్యూఢిల్లీ: రాబోయే ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్ హెడ్ కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జాసన్ గిలెస్పీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ యాజమాన్యం అతడితో చర్యలు జరుపుతోంది. అండర్-19, భారత్-ఏ కోచ్‌గా రాహుల్ ద్రావిడ్‌తో బిసిసిఐ రెండేళ్ల పాటు ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో ఢిల్లీ కోచ్ పదవికి ద్రవిడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ద్రవిడ్ రాజీనామా నేపథ్యంలో హెడ్ కోచ్ పదవికి గిలెస్పీని తీసుకోవాలని ఢిల్లీ ఫ్రాంచైజీ యాజమాన్యం భావిస్తోంది.

ఆస్ట్రేలియా చెందిన జాసన్ గిలెస్పీ ప్రస్తుతం బిగ్‌బాస్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రైకర్‌స ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. ఇంగ్లీష్ కౌంటీ యార్క్‌షైర్ కూడా గిలెస్పీని మరోసారి కోచ్‌గా తీసుకోవాలని యోచిస్తోంది. అతడి ట్రయినింగ్‌లోనే ఆ జట్టు వరుసగా రెండుసార్లు కౌంటీ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు సాధించింది. 42ఏళ్ల జాసన్ గిలెస్పీ ఆస్ట్రేలియా తరుపున 71 టెస్టులు, 97 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 259 వికెట్లు తీసుకోగా, వన్డేల్లో 142 వికెట్లు తీశాడు. ఈ నేపథ్యంలో గిలెస్పీ అనుభవం తమ జట్టుకు లాభిస్తుందని ఢిల్లీ యోచిస్తోంది. అతనితో చర్చలు జరుపుతన్నట్లు ఢిల్లీ యాజమన్యాం సూచనప్రాయంగా వెల్లడించింది.

మలింగ అరుదైన ఘనత



కొలంబో: శ్రీలంక పేసర్ లసిత్ మలింగ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. తన పదునైన యార్కర్లతో ప్రత్యర్థి జట్లను హడలెత్తించిన మలింగా తన కెరీర్‌లో 200వ వన్డే ఆడుతున్నాడు. భారత్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా దంబుల్లా వేదికగా జరుగుతున్న తొలి వన్డే మలింగాకు 200వ వన్డే కావడం విశేషం. తద్వారా శ్రీలంక తరుపున 200వ వన్డే ఆడుతున్న 13వ క్రికెటర్‌గా గుర్తింపు సాధించాడు. శ్రీలంక తరుపున బౌలర్లలో మురళీధరన్, చమిందావాస్‌ల తర్వాత ఆ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా మలింగా అరుదైన ఘనత సాధించాడు. దీంతో పాటు మలింగా మరో రికార్డుకు చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం వన్డేల్లో 298 వికెట్లు తీసిన మలింగా శ్రీలంక తరుపున 300 వన్డే వికెట్లను సాధించడానికి ఇంకా రెండు వికెట్ల దూరంలో నిలిచాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.